
# మాతృవందనం

## షష్టిపూర్తి రచయిత్రుల జీవన చిత్రం



అక్షరయాన్ తెలుగు విమెన్ రైటర్స్ ఫౌండేషన్,
అభిజ్ఞ భారత్ ఆర్గనైజేషన్ సంయుక్త నిర్వహణలో

# మాతృవందనం

(షష్టిపూర్తి రచయిత్రుల జీవన చిత్రం)

సంపాదకులు

**అయినంపూడి శ్రీలక్ష్మి**

**డా॥ దుంపా శ్రీదేవి**

సహ సంపాదకులు

**విశ్వైక • డా॥ సమ్మెట విజయ • ఘాలి లలితా ప్రవల్లిక**

**అక్షరయాన్ తెలుగు ఉమెన్ రైటర్స్ ఫౌండేషన్**

**అభిజ్ఞ భారత్ ఆర్గనైజేషన్**

# మాతృవందనం

**(షష్టిపూర్తి రచయిత్రుల జీవన చిత్రం)**

సంపాదకులు:

**డా॥ దుంపా శ్రీదేవి**
**అయినంపూడి శ్రీలక్ష్మి**

సహ సంపాదకులు:

**విశ్వైక**
**డా॥ సమ్మెట విజయ**
**ఘాలి లలితా ప్రవల్లిక**

ప్రథమ ముద్రణ:
మే, 2026

© అక్షరయాన్ తెలుగు ఉమెన్ రైటర్స్ ఫౌండేషన్

వెల: రూ. 200/-

ప్రతులకు:
ప్లాట్ నెం. 1002, రాయల్ పెవిలియన్,
ఆర్.బి.ఐ. క్వార్టర్స్ ప్రక్కన, అమీర్‌పేట్,
హైదరాబాద్ – 500016, తెలంగాణ
సెల్ : 9989928562, 9550183143

ముద్రణ :
**సాయిలిఖిత ప్రింటర్స్**
ఖైరతాబాద్, హైదరాబాద్ – 500 004
ఫోన్ : 7207045979

# అభినందన



'ఒక సిరాచుక్క లక్ష మెదడ్లకు కదలిక' అని చిన్నప్పటినుంచి వింటూనే పెరిగాను. పుస్తకాలు చదవడం మా నాన్న జీవన్‌రాజు గారు చిన్నప్పుడే అలవాటు చేశారు. నా భార్య శోభ కూడా మంచి పాఠకురాలు కావడం వల్ల మా ఇంట్లో చక్కటి పుస్తకాలయం ఉండేది. నేను I & PR లో కమీషనర్‌గా వుండగా సాహితీవేత్తలతో పరిచయాలు ఉండేవి. హెచ్.ఐ.వి. / ఎయిడ్స్ ప్రాజెక్టు డైరెక్టర్‌గా వున్నప్పుడు జూబ్లీ హాలులో ఎయిడ్స్‌మీద అవగాహన కలిగించేందుకు ఏర్పాటు చేసిన సెమినార్ కోసం 320 మంది రచయిత్రులు తరలిరావడం ఆశాదీపం, చిగురంత ఆశ పుస్తకాలు వేయడం నాకు గుర్తు. అనంతరం సివిల్ సప్లై కమీషనర్‌గా వినియోగ చైతన్యం నింపేందుకు వినియోగం – వికాసం కోసం పుస్తకాన్ని ప్రచురించాం. విత్తనం సాగుమీద అవగాహన కలిగించాలని నేను అగ్రికల్చర్ ప్రిన్సిపాల్ సెక్రటరీగా వున్నప్పుడు మళ్లీ రచయిత్రులతోనే సదస్సులు నిర్వహించి విత్తనం చెప్పిన కథలు, బీజస్వరాలు పుస్తకాలు వేశాం. ఇవి అన్ని ప్రభుత్వపరంగా నేను ఆయా శాఖాల్లో వున్నప్పుడు చేసిన కార్యక్రమాలు, ప్రచురించిన పుస్తకాలు. వాటికి వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్, తెలుగు బుక్ రికార్డ్స్ రావడం ఆనందదాయకం.

ఆ విధంగా తెలుగు భాషకు సంబంధించినంతవరకు మహిళా సాహిత్యమూర్తులతో సదస్సులు చేయడం వెనుక వున్న కారణాలు రెండు. 1. వారు నిబద్ధంగా పనిచేస్తారు. 2. నిజయితీతో సకాలంలో రచనలు అందిస్తారు. అక్షరయాన్ తెలుగు వుమెన్ రైటర్స్ ఫౌండేషన్, అభిజ్ఞ భారత్ సంస్థలు అంటే నా అక్కచెల్లెల సంస్థలుగా అనిపిస్తాయి. సాహిత్య సీమలో మహిళల భాగస్వామ్యం పెంచడానికి, మాతృభాషను పరిపుష్టం, చేయడానికి కొత్త తరాలను సాహిత్య రంగంవైపు ఆకర్షింపచేయడానికి ఇలాంటి సంస్థలు ఎన్నో కావాలి... రావాలి... అభిజ్ఞ భారత్, అక్షరయాన్, సీతాస్ సంస్థలన్ని మహిళల సారథ్యంలోనే మహిళా సాధికారత కోసం తపిస్తూ ఒక సిద్ధాంతం కోసం పనిచేస్తున్న సంస్థలే కావడం శుభదాయకం.

ఈ మాతృవందన కార్యక్రమం నన్ను ఎంతో ఆకర్షించింది. 7 పదుల వయస్సులో మళ్ళీ ఒకసారి పునశ్చరణగా వారి పుస్తకాలను సమీక్షించుకోవడం ఏ రచయితకైనా సంతోషదాయకం. తెలుగులో 'పైకొచ్చిన వాళ్ళంతా పైకిపోయినవాళ్ళే' అని కొందరనగా విన్నాను. అలా కాకుండా మన రచనలకు పబ్లిసిటి అవసరం. అనువాద రచనలు మన సాహిత్యమూర్తుల విలువను ప్రపంచానికి చాటుతాయని నేను అనుకుంటున్నాను. ఇప్పుడున్న యువతరం అంతా సోషల్ మీడియాను వాడుకుంటూ లక్ష కాపీలను అమ్ముతున్నారు. ఈ పుస్తకంలో తెలుగు సాహితీ మాగణాన్ని సారవంతం చేసిన రచయిత్రుల జీవన ప్రస్థానలు వుండడం సంతోషదాయకం. మీరందరూ ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు చేసి తెలుగు భాషాభివృద్ధికి పాటుపడాలని కోరుకుంటూ...

అభినందనలతో...

**– సి. పార్థసారథి,** IAS రిటైర్డ్

పూర్వ రాష్ట్ర ఎన్నికల కమీషనర్, తెలంగాణ

# A perfect honour to veteran writers!

Literature is a repository of the collective experiences, experiments and expressions of human kind since the time immemorial. Literature is, no doubt, an intellectual and creative factor to influence the minds of the millions of masses through its various forms of poetry, novel, short story, drama, criticism etc. For that matter, the ideology that is imbibed in these literary works have given rise to many revolutions in the world for awakening and liberating the people from ignorance, oppression, exploitation and from superstition. As such, the literary personalities have become the torch bearers to the society and become the influencers in shaping the views, perceptions, opinions, ideas and attitudes of the people. Hence, it is very much right to recognize, honour and felicitate the literary persons as a token of respect for their contributions in shaping the society for better living.

And here, 'Aksharyan' Telugu Women Writes Foundation took that unique initiative to honour the literary personalities with various awards and honours from time to time since its establishment. "Matru Vandanam" (Salute to Mother) is such unique and special initiative of 'Aksharyan' where the veteran Women Literary Personalities who have crossed 60 years of age and have a jubilant track record of publishing books of different literary forms will be felicitated as an annual event connected with "International Mother's Day". It is a humble act of honouring the senior most and elderly literary personalities for their selfless creative service for the well being of the society, which paved path and pioneered in Telugu Literary World.

'Aksharyan' had started this appreciative effort in 2022 and felicitated more than 170 women literateures so far, which got great applause from all sections of people. The 'Aksharyan', this time took an another step forward and publishing this book, where a short biography and contributions of the awardee authors have been complied and put on record. So, this work become a perfect referential documentation of the women authors for the benefit of future generations to carry an indepth study, research and analysis of these writers.

**- Dr. Mamidi Harikrishna**
Director
Telangana BC Study Circle
Govt. of Telangana

# మాతృవందన ప్రస్థానం

మాతృమూర్తిని పూజించాలి, మాతృభాషని ప్రేమించాలి, మాతృదేశాన్ని గౌరవించాలి – ఇది చిన్ననాటి నుండి ఇంట్లో వినిపించే మాట. అలాగే అమ్మా నాన్నల ఋణం, గురు ఋణం, దైవరుణం, ప్రకృతి ఋణం, సమాజ రుణం ఎప్పటికప్పుడు తీర్చుకోవాలి అని చెప్పేది మా నానమ్మ. అందుకేనేమో మాతృ వందనం లాంటి గొప్ప కార్యక్రమం చెయ్యాలన్న ఆలోచన వచ్చింది. 2021లో నేను ఆకాశవాణి నుంచి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయానికి డిప్యూటేషన్ మీద వెళ్లాను. అందుకు కారణం విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు ఆచార్య తంగెడకిషన్ రావు గారు. ఎక్కడ కాస్త విభిన్నమైన ఆలోచనలు ఉంటాయో వాటిని ఎప్పుడూ స్వాగతించేవారు కిషన్ రావు గారు. కళాకారులు అంటే వారికి అమిత గౌరవం. అణిచి వేయబడుతున్న వ్యక్తులు, కులాలు, వర్గాల పట్ల సహానుభూతి ఎక్కువగా ఉండేది. అక్కడ చిత్రవాణి స్టూడియో ఉంటుంది. ఆ శాఖకు డిప్యూటీ డైరెక్టర్‌గా ఆడియో వీడియో రికార్డింగ్‌లు చేసి ఉంచటం నా విధి. నేను మాతృవందనం ప్రపోజల్ పెట్టిన వెంటనే ఆమోదించారు. 70 ఏళ్ల పై పడ్డ రచయిత్రులు, ఒకటి రెండు పుస్తకాలు రాసి ఉన్నవారు, ఇప్పటికీ రాస్తూ ఉండాలి అన్న నిబంధనలతో మొదలెట్టాం. 50 మంది లేదా 100 ఉండొచ్చు అని అనుకున్నాం. మాకే నమ్మశక్యం కానంతగా సేకరించారు అక్షరయాన్ సభ్యులు. మేము సేకరించిన రచయిత్రుల పట్టిక పరిశీలించి దాంట్లో నుండి 30 మందికి పైగా ఎంపిక చేశారు కమిటీ. రచయిత్రులకు 'సాహిత్య సారే' పెట్టాలన్నది మా ఆలోచన. 70 ఏళ్ల తర్వాత ఎక్కువ మందికి అమ్మలు ఉండరు. కాబట్టి మనమే పుట్టిల్లుగా అనుకొని ఒక చీర, కొన్ని ఎంపిక చేయబడ్డ గ్రంథాలు, ఒక మొక్క, చిన్న పండ్ల బుట్ట, పూలదండ, సర్టిఫికెట్ ఇద్దామన్నది మా ఆలోచన. ఆర్థిక భారం కనిపించింది. అప్పుడు గుర్తొచ్చారు డాక్టర్ మామిడి హరికృష్ణ గారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులుగా ఎక్కడ ఏ మంచి కార్యక్రమం జరిగినా ప్రోత్సహించటం, ఆర్థిక సహకారాన్ని హార్దికంగా చేయడం తన ప్రత్యేకత అన్నది మనందరికీ తెలిసిందే.

వారు ఇచ్చిన భరోసాతో మా విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య భట్టు రమేష్ గారి నిర్వహణలో మేమందరం కూడా ఉద్యమించాం. 2022లో తొలిసారి చాలా ఘనంగా మాతృ వందనం–షష్టిపూర్తి కలాలకు సత్కారమంటూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించాం. షష్టిపూర్తి మనుషులకి మాత్రమే చేస్తారు కానీ కలాలకి కూడా షష్టిపూర్తి చేశాం. అంటే 60 ఏళ్లుగా నిరంతరం రాస్తున్న వాళ్లు అన్న అర్థంలో ఈ కార్యక్రమాన్ని చేసాం. 30కి పైగా విలక్షణ రచయిత్రులు హాజరయ్యారు. వారి మీద నేను చేసిన ఆడియో వీడియో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అందరి అండ దండలతో సభలు కూడా చాలా జనరంజకంగా సాగాయి. కళాకారులతో భారీ స్వాగతం ఏర్పాటు చేశాం. కలర్ ఫుల్‌గా స్వాగత తోరణాలు కట్టాం. ఇదంతా మా తెలుగు విశ్వవిద్యాలయంలోని ఎన్టీఆర్ ఆడిటోరియంలో నిర్వహింపచేసాం. ఎక్కడికి వెళ్ళినా మాతృ వందన కార్యక్రమాన్ని గుర్తుచేస్తూనే

ఉంటారమ్మా అనేవారు కిషన్ రావు గారు, హరికృష్ణ గారు. అలా మరో ఏడాది 2023లో కూడా అదే ఎత్తున నిర్వహించాము. ఈ రెండు సంవత్సరాలు కూడా తెలుగు విశ్వవిద్యాలయం భాషా సాంస్కృతిక శాఖల సంయుక్త నిర్వహణలో ఈ కార్యక్రమాలు అంగ రంగ వైభవంగా జరిగాయి. అందుకు కారకులు మాత్రం తంగెడకిషన్ రావు గారు, మామిడి హరికృష్ణ గారు, భట్టు రమేష్ గారు. మూడో ఏడాది ఈ కార్యక్రమానికి కాస్త మా మీద ఆర్థిక భారం పడింది.

మరో ఏడాది ఆలోచిస్తుంటే – రాణి నల్లమోతు "నేను చేస్తానక్కా. మా అమ్మ పేరు మీద సీత చారిటబుల్ ట్రస్ట్ పెట్టుకుంటున్నాను. అమ్మలందరికీ సేవచేసుకునే భాగ్యం మొదటి సంవత్సరమే మాకు కలగటం మా అదృష్టం".. అంటూ వచ్చి తెలుగు విశ్వవిద్యాలయం, సీతాస్ చారిటబుల్ ట్రస్ట్‌తో కలిసి, (2024లో) మూడవ సంవత్సర కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేశారు. ఎన్నో సామాజిక కార్యక్రమాలకి అంటే అటు మెంటల్ హెల్త్, ఇటు ఫిజికల్ హెల్త్ రెండింటిలోనూ సమాజం కోసం పాటుపడే డా దుంపా శ్రీదేవి మరో ఏడాది తానూ ముందుకొచ్చింది. మంచి రచయిత్రి కూడా తాను కావటం వల్ల మాకు మరింత బలం చేకూరింది. ఇలా 2025–26లలో కలిపి 4,5 ఏళ్లుగా మాతృవందనం చేస్తున్నాం.

ఒక కార్యక్రమం చేయాలంటే అందులో మాతృ వందనం లాంటి కార్యక్రమం చేయాలంటే కనీసం రెండు మూడు నెలల ముందు నుంచి ప్రణాళిక వేసుకోవాలి. మావిశ్వైక, డా॥ సమ్మెట విజయ, ఘాలిలలితా, ప్రవల్లిక, చివుకుల శ్రీలక్ష్మి, తమరిశ జానకి, తాళ్ళపల్లి యాకమ్మ, గోవిందరాజుల సుభద్రదేవి, శోభపేరిందేవి, శారద హనుమండ్లు, హరిప్రియ. అయిత అనిత, కాట్రగడ్డ భారతి, పద్మజా, ములుగు లక్ష్మీ మైథిలి, సుజన, రవీనా చవాన్, పులి జమున, డా॥ అడువాల సుజాత, డా॥ సుమన, నామని సుజానాదేవి, సుజాతా శేఖర్, వురిమళ్ళ సునంద, లేళ్ళపల్లి శ్రీదేవి రమేష్, డా॥ వాణి దేవులపల్లి, సీత, డా॥ నళిని, మోహిత, జయశ్రీ, సత్యనీలిమ, శైలజ వేలేటి, టి. కిరణ్మయి, రజిత లాంటి వాళ్లు దాదాపుగా సంవత్సరం మొత్తం ఈ కార్యక్రమంలో లీనమై ఉంటారు. గత 3 ఏళ్ళుగా ఈ కార్యక్రమాలను చేసుకుంటూ వెళ్తున్నాం. ఉన్న సమైక్య స్ఫూర్తిని అర్థం చేసుకోవాలి. రచయిత్రులు సాహిత్య సీమను ఏలిన రోజులు జ్ఞాపకం చేస్తూ మళ్ళీ రాయాలి అనే తపనని రెకెత్తిస్తూ మేము పనిచేసాము. అయితే ప్రతి కార్యక్రమానికి 300కి తగ్గకుండా వివిధ ప్రాంతాల నుండి రచయిత్రులు పెద్ద ఎత్తున వచ్చేవారు. అందరూ కలుసుకున్నందుకు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ భావోద్వేగాలకు లోనయ్యేవారు. ఆ ఆత్మీయ ఆనందం చూసి మనకు కూడా కళ్ళు చెమ్మగిల్లుతాయి. నిజానికి ఎప్పుడో చదివిన పేర్లు.. ఎప్పుడో విన్న పేర్లు.. అలాంటి గొప్ప గొప్ప రచయిత్రులు ఒకేసారిగా ఒకే వేదిక మీద కనిపించటం అనేది చాలా అరుదైన విషయం కదా! అందుకే చాలా సభలకి జనాల కొరత ఉన్నట్టు మాకు ఎప్పుడూ జరగలేదు. ఎప్పుడూ ఊహించిన దానికన్నా ఎక్కువ మంది వచ్చేవారు.

"బామ్మ నీకు ఇంత మంది ఫాన్స్ ఉన్నారా? నువ్వు ఇంత గొప్ప రైటర్ వా?" అని వృద్ధులైపోయిన ఆ రచయిత్రుల ముందు నిలబడి వాళ్ళమనవరాళ్ళు అడుగుతుంటే వారి మొహం ఎలా ఉంటుందో చెప్పండి? వారి పిల్లలు వారి చేతులు పట్టుకొని జాగ్రత్తగా సభా వేదిక మీదకి తీసుకొస్తుండటం.. ఆహుతులు చప్పట్లతో లేచి స్టాండింగ్ ఒవేషన్ చేయటం చూసిన వారికి రెండు కళ్ళు చాలవు అనిపించేది. ఈ వయసులో మమ్మల్ని ఇలా మీరంతా గుర్తుపెట్టుకున్నారా? మా రచనలు ఇంకా చదువుతున్నారా? అని ఆశ్చర్య పడటం వారి వంతు అయ్యేది.

ఒక్కోసారి వారి గురించి మేము చెపుతుంటే వారి కుటుంబాలే అవాక్కయ్యేవారు. ఇంత వర్క్ చేసారని మాకు తెలియదు అనేవారు. అందరూ వాళ్లతో సెల్ఫీలు తీసుకోవడానికి పోటీపడుతూ ఉండటం చూసి మాకే గర్వంగా అనిపించేది. వారి కుటుంబ సభ్యులు ఇదంతా చూసి ఆనందంతో మనసు నింపుకుంటారు.

ఇదంతా చూసినప్పుడల్లా ఈ జన్మకి ఇది చాలు అనిపిస్తుంది మాకు. కొంతమంది అనారోగ్య కారణాల వల్ల సభకు రాలేని వాళ్ళు ఉంటారు. అప్పుడు వారి ఊర్లకి వెళ్ళి మా అక్షరయాన్ రచయిత్రులు సత్కార కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఒక పది మంది రచయిత్రులు ముందే అనుకొని వాళ్ళ పిల్లలకి మాత్రమే చెప్పి వెళ్లి ఆ రచయిత్రులను ఆశ్చర్యపరుస్తారు. వారి రచనల్లో వారికి నచ్చిన పాత్రల గురించి మాట్లాడతారు. సత్కారాలకు వారి కుటుంబాలు కొన్ని తమ కుటుంబాల్ని, బంధువుల్ని పిలుచుకున్న సందర్భాలు ఉన్నాయి. కొందరైతే దగ్గరలోని హాల్ మాట్లాడుకుని బంధువుల్ని కుటుంబ సభ్యులతో సహా పిలుచుకొని ఒక గొప్ప వేడుకలాగా ఈ సత్కార సభ నిర్వహించుకునేవారు

ఈ అయిదు సంవత్సరాల్లో 90 ఏళ్లకు తగ్గకుండా రచయిత్రులు ప్రతిసారి దొరికారు. అది చాలా విశిష్టమైన అంశం. 2022లో 31 మందికి, 2023లో 30 మందికి, 2024లో 44 మందికి, 2025లో 30 మందికి, 2026లో 36 మందికి కలిపి 68 మంది రచయిత్రులకు మాతృవందనం కార్యక్రమం ద్వారా 'సాహిత్య సారె' పెట్టగలిగామన్న సంతృప్తి మా ముగ్గురిలో వుంది.

ఇక్కడ మీ అందరితో పంచుకోవాల్సిన సందర్భాలు రెండు ఉన్నాయి. హైదరాబాద్ ఈసియల్ వైపు 100 ఏళ్ళ రచయిత్రి తెన్నేటి మాణిక్యాంబ గారి ఇంటికి వెళ్లి సత్కరించి రావాల్సి వచ్చింది. ఆవిడ జీవితకాలమంతా సంగీతంతో మమేకమై బ్రతికింది. స్వరపరిచిన పాటల వివరాలతో ఒక పుస్తకం ప్రచురించి అందరికీ అందించారు. అప్పుడు వారి అమ్మాయి గొప్ప రచయిత్రి అయిన శోభరావు గారు కూడా కమిటీ ఎంపిక చేసిన సత్కార గ్రహీత కాబట్టి తల్లి కూతుర్లని ఒకేసారి సత్కరించుకునే అవకాశం మాకు కలిగింది. ఆలా ఆ వేడుక నిర్వహించుకున్నాం.

ఆ తర్వాత రెండేళ్లకి నాకు వసంత గారు ఫోన్ చేసి ఒక షాకింగ్ న్యూస్ చెప్పారు. ఆవిడ చనిపోయారు అని. ఎందుకో మనసు అలజడి చెందింది. ఆ తర్వాత వసంత గారు

ఒక మెసేజ్ పెట్టారు. చనిపోయిన రచయిత్రి మాణిక్యాంబ గారు చెప్పిందంట–నన్ను గుర్తించి నా ఇంటికి వచ్చి మరీ నన్ను సత్కరించారు కాబట్టి నాకు ఈ సత్కార చీర చాలా విశిష్టమైనది, విలువైంది. నేను చనిపోయాక నా పార్థివ దేహం మీద దీన్ని కప్పండి. అది నా చివరి యాత్రకు ఘనమైన నివాళి అవుతుంది అని. దాన్ని చాలా భద్రంగా దాచి పెట్టి మర్చిపోవద్దని పదే పదే కూతుళ్ళకి చెప్పారంట. ఆ చివరి యాత్రలో మా అక్షరయాన్ ఉన్నందుకు మా అందరి కళ్ళు చెమర్చాయి.

ఇంకొక మరపురాని విషయం జరిగింది. భారతదేశంలోనే కాదు బ్రిటన్ రాయల్ సొసైటీ వారిచే డాక్టర్ ఆఫ్ సైన్స్ డిగ్రీ అందుకున్న మొట్టమొదటి మహిళ చిలుకూరి శాంతమ్మ గారు. ప్రపంచంలోనే అత్యంత వృద్ధ ఫిజిక్స్ ప్రొఫసర్ తాను. 93 సంవత్సరాల చిలుకూరి శాంతమ్మ గారిని చూస్తే మన పక్క ఇంట్లో ఏమీ తెలియని చదువు రాని ఒక బామ్మ ఉంటారు కదా భుజం మీదగా కొంగు వేసుకొని చాలా సాదాసీదా చెప్పులు వేసుకొని నడిచి వెళ్ళిపోతున్నట్టు ఆవిడలా వుంటారు. చివుకుల శ్రీలక్ష్మి అక్క చెప్పారు వారి గురించి.

విశాఖ నుంచి బస్సు ఎక్కి వెళ్లి సెంచూరియన్ యూనివర్సిటీలో శిష్యులందరికీ కూడా క్లాసులు చెప్పి మరి వస్తూ ఉంటారట. అలాంటి గొప్ప వారిని సత్కరించుకునే అవకాశం కూడా మాకు కలిగింది. మరొక విశేషం ఏమిటంటే – ఎంతో గొప్ప పేరున్న ఓల్గా, సుజాతాదేవి, కామేశ్వరి, లాంటివారు సైతం ఎంతో వినయంగా మా ఆహ్వానాన్ని మన్నించి సభకు విచ్చేసి అన్ని గంటలు గడిపి సత్కారాన్ని స్వీకరించటం. ఒక రచయిత్రి ఆపరేషన్ చేయించుకుని డైరెక్ట్‌గా సభకు విచ్చేసింది ఇంటికి కూడా వెళ్ళకుండా ఇది మా గొప్పగా కన్నా వారందరి విన్నమ్రతను చిహ్నంగా మేము భావిస్తున్నాము. అలాంటి గొప్పవారినెందరినో మా అక్షరయాన్ రచయిత్రులు సంవత్సరం పొడుగునా సేకరించి ఇస్తూ వుంటారు. అవార్డులన్ని మాకు రావాలి అనుకునే ఆధునిక సమాజంలో 'మాతృవందనం' పురస్కారాలు అందరికీ దక్కాలి అంటూ తమ తోటి రచయిత్రుల వివరాలను పారదర్శకంగా సేకరిస్తున్న మా అక్షరయాన్ సభ్యుల గొప్పతనం అంతా యింతా అని చెప్పలేము. వారికి అభినందనలు.

మీ మాతృ సత్కారం తర్వాత మా అమ్మగారు ఎంతో సంతోషంగా ఉన్నారండి అని కొందరు, మా అమ్మగారు మళ్ళీ రాస్తున్నారండి అని ఇంకొందరు, మా ఇంట్లో మా అమ్మగారి గౌరవం పెరిగిందని మరికొందరు, మా బామ్మ చాలా ఉత్సాహంగా ఉంటుందని.. ఇలా కబుర్లు చెబుతూ ఉంటారు ఇప్పటికీ. మేము అందుకనే మాతృ వందనం గ్రూపులని ఏ ఒక్కటి కూడా డిలీట్ చేయలేదు. ఎందుకంటే వారి వయసుకు తగ్గ మిత్రులు, తెలిసిన వారంతా ఒక్కదగ్గర ఉంటారు కదా కష్టం సుఖం కలబోసుకుంటారు అని ఉంచేశాం. అది మా అందరికీ కూడా చాలా ఆనందదాయకంగా ఉంది. మా ప్రయత్నాలలో ఇది ఐదవ సంవత్సరం. ఈసారి బహుభాషా వేత్తల్ని కూడా మేము సత్కరించుకుంటున్నాం.

అక్షరయాన్ హార్షిక సౌజన్యంతో వివిధ సంస్థల చేయూత ఆర్థిక సహకారంతో ఇంత గొప్ప మాతృవందనం 5 ఏళ్లుగా నిర్వహిస్తుంది. ఈ విలువైన కార్యక్రమాలు చేసే అవకాశము తొలిసారిగా ఇచ్చిన పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, భాషా సాంస్కృతిక శాఖ వారికి ధన్యవాదాలు. మామిడి హరికృష్ణ గారికి, తంగెడ కిషన్ రావు గారికి, భట్టు రమేష్ గారికి, జగదీష్ గారికి, రామ్మూర్తి గారికి అక్షరయాన్, సీతాన్, అభిజ్ఞ భారత్‌ల సభ్యులకు చిత్రవాణి విభాగానికి మేము కృతజ్ఞతలు చెప్పాల్సిన అవసరం ఉంది. అడుగడుగునా మా కార్యక్రమాలు కవర్ చేసిన ఎలక్ట్రానిక్ మీడియా, ప్రింట్ మీడియాకి ధన్యవాదాలు.

రచయిత్రులను ప్రేమిద్దాం షష్టిపూర్తి కలాలని పూజిద్దాం. వారి అనుభవాన్ని గుర్తిద్దాం. వారి రచనలను గౌరవిద్దాం అంటూ విన్నవిస్తూ...

సెలవు ఇప్పటికేనని మనందరి స్నేహం ఎప్పటికీ ఉంటుందని తెలియచేస్తూ...

నమస్కారాలతో...

**– అయినంపూడి శ్రీలక్ష్మి**

*ఫౌండర్ : అక్షరయాన్ తెలుగు ఉమెన్ రైటర్స్ ఫౌండేషన్*

**– డా॥ దుంపా శ్రీదేవి**

*ఫౌండర్ : అభిజ్ఞ భారత్ ఆర్గనైజేషన్*

# విషయ సూచిక


| | | |
|---|---|---|
| 1. | 2022 మాతృవందన పురస్కారాలు | 1 |
| 2. | 2023 మాతృవందన పురస్కారాలు | 17 |
| 3. | 2024 మాతృవందన పురస్కారాలు | 36 |
| 4. | 2025 మాతృవందన పురస్కారాలు | 55 |
| 5. | 2026 మాతృవందన పురస్కారాలు | 68 |
| 6. | మాతృవందన మూలకర్తలు | 94 |
| 7. | అక్షరయాన్ ప్రస్థానం | 98 |

## షష్టిపూర్తి రచయిత్రుల జీవన చిత్రం @ 2022



## మాతృవందనం - 2022
## పురస్కార గ్రహీతలు @ 31

| | | |
|---|---|---|
| 1. | మహిళా జయకేతనం | - డా. వాసిరెడ్డి కాశీరత్నం |
| 2. | ఆకాశవాణి సుస్వరవాణి | - శారదా శ్రీనివాసన్ |
| 3. | నవనవలేశ్వరి | - డి. కామేశ్వరి |
| 4. | లలిత సంగీతమతి | - హైమావతి భీమన్నగారు |
| 5. | విలక్షణ సాహిత్యవర్ధన్ | - శారదా అశోకవర్ధన్ |
| 6. | ప్రబంధాల హారతి | - డా. ముక్తేవి భారతి |
| 7. | తెలంగాణ పట్టుకొమ్మ | - డా. చక్రవర్తుల లక్ష్మి నరసమ్మ |
| 8. | జానపదాల పసిడి గిడ్డీ | - డా. చింతపల్లి వసుంధరారెడ్డి |
| 9. | తెలుగు వాంగ్మయ స్తుతి | - డా. సరస్వతి పునుగోటి |
| 10. | పరిశోధన వేల్పు కడ్డీ | - డా. ముదిగంటి సుజాత రెడ్డి |
| 11. | నవలా సాహిత్యపు నిగారింపు | - డా. పరిమళ సోమేశ్వర్ |
| 12. | తెలుగు సాహిత్యపు వల్లి | - డా. పోల్కంపల్లి శాంత దేవి |
| 13. | కథా సాహితీ మాల | - ఇంద్రగంటి జానకి బాల |
| 14. | రచనలు కొత్త పంథా | - డా. మంథా భానుమతి |
| 15. | తెలుగు నవలా నవ్య నాయకి | - తమరిశ జానకి |
| 16. | అక్షరం ఆరోగ్యం వెరసి | - డా. ఆలూరి విజయలక్ష్మి |
| 17. | నృత్య పరిశోధనామాలి | - ఆచార్య కొండూరి కుసుమారెడ్డి |
| 18. | సంస్కరణం సహృదయతల కలబోత | - జ్యోత్స్నా గుత్తా |
| 19. | నిత్యసౌజన్య స్ఫూర్తి | - డా. శీల సుభద్రాదేవి |
| 20. | ఆధ్యాత్మిక ప్రవచన వర్షిణి | - యన్ అనంతలక్ష్మి |
| 21. | వికసించిన కథల చెరువు | - వావిలి కొలను రాజ్యలక్ష్మి |
| 21. | ఆధ్యాత్మిక ప్రవచన వర్షిణి | - డా. అనంతలక్ష్మి |
| 22. | సాహితీ పర్ణిక | - డా. సుమతి నరేంద్ర |
| 23. | వైవిధ్య కథా స్మృతి | - గంటి భానుమతి |
| 24. | కథా సాహిత్య విలక్షణగతి | - కె.ఏ. యల్ సత్యవతి |
| 25. | తెలంగాణ ఉద్యమ మాగాణం | - డా. తిరునగదరి దేవకీదేవి |
| 26. | మానవ జీవిత అక్షరల మేథోమథనం | - డా. వనం సావిత్రినాథ్ |
| 27. | నవలా అక్షరాల ధుని | - సుజల గంటి |
| 28. | సాహితీ సంస్కృతుల ఊలు | - తెన్నేటి సుధాదేవి |
| 29. | పండిత భాషకు ఖ్యాత్యం | - డా. రంగరాజు పద్మజ |
| 30. | ఎగిరే కవితా కేతనపు విద్వన్మణి | - డా. కేతవరపు రాజ్యశ్రీ |
| 31. | పీడిత జన బాంధవి | - రాజీవ |

## 1. మహిళా జయకేతనం - వాసిరెడ్డి కాశీరత్నం

వీరి వయస్సు ఇప్పుడు 91 సం. - స్వాతంత్ర పోరాటంలో రెండవ ప్రపంచ యుద్ధ సమయాన జైలుకు వెళ్లి వచ్చిన వీరవనిత. స్వతంత్ర సమరయోధురాలు. మహిళా సమానత్వ సాధన కోసం 'మహిళా విజయం' అనే పత్రికను 2005లో స్థాపించి అప్పటి నుండి ఇప్పటికీ తానే సంపాదకీయం చేస్తున్నారు. కథలు, నవలలు, మనిషి-మనుగడ, దూరతీరాలు, చీకటికోణాలు, నాఅమెరికా యాత్ర, కాశ్మీరు యాత్ర ఇలా ఎన్నో రచనలు చేశారు. 1922లో తానా వారు నిర్వహించిన రచయిత్రుల సభకు వెళ్ళారు. 2005లో చికాగోలో తానా సభలో కవితాగోష్ఠిలో పాల్గొన్నారు.

★★★

## 2. ఆకాశవాణి సుస్వరవాణి - శారదా శ్రీనివాసన్

1935లో జన్మించారు. భక్తి రంజనిలో గాయనిగా, కార్మికుల కార్యక్రమంలో సీతక్కగా, అనగనగా శీర్షికతో పిల్లలకు కథలు చెప్పిన అక్కయ్యగా జగద్విఖ్యాతి పొందిన గళాకారిణి వీరు. కలదు ఆ శారదకు వీణ కరములందు:కలదు ఈ శారదకు వీణ గళమలందు అని మనసు కవి ఆచార్య ఆత్రేయ గారి నుండి ప్రశంసలు పొందారు. 1985 హైదరాబాద్ బిర్లా ప్లానిటోరియం ప్రారంభించిన నాటి నుండి నేటి వరకు కూడా తెలుగు కార్యక్రమాలకు ఏకైక వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్నారు. వీరి ముద్రిత రచనలు నా రేడియో అనుభవాలు-జ్ఞాపకాలు, మనసున్న మనుషులు నవల, చిరంజీవి సాహిత్య సమాలోచన, పిల్లల కోసం దేశదేశాల పిల్లల కథలు, వీరు రేడియో అక్కయ్య వంశీ బర్కిలీ పురస్కారం, మహా నిష్క్రమణం నాటకానికి గాను జాతీయ స్థాయిలో ద్వితీయ బహుమతి, ఆరాధన సంస్థ వారి ఆకాశవాణి పురస్కారం, దుర్గాబాయి దేశముఖ్ పురస్కారం, ఢిల్లీ తెలుగు అకాడమీ తొలితరం రచయిత్రి కొమ్మూరి పద్మావతీ దేవి స్మారక పురస్కారం, చలం ఫౌండేషన్ వారి చలం పురస్కారం, ఉత్తమ గ్రంథ విభాగంలో తెలుగు విశ్వవిద్యాలయం నుండి సాహిత్య పురస్కారం, రేడియో నాటక ప్రయోక్తగా అపురూప పురస్కారం, రామభద్రరావు గారి జయంతి సందర్భంగా ఇచ్చిన సాహితీ పురస్కారం ఇలా ఎన్నో పురస్కారాలను అందుకున్నారు.

★★★

## 3. నవనవలేశ్వరి - డి.కామేశ్వరి

ప్రముఖ కథ నవల రచయిత్రి డి. కామేశ్వరి గారు తెలుగు సాహిత్యంలో చిరపరిచితులు ఈమె 11 కథా సంపుటాలు 21 నవలలు సుమారు 300 కథలు 30 కవితలు రచించారు. న్యాయం కావాలి, కోరికలే గుర్రాలైతే సినిమాలుగా వచ్చాయి ఇంకా కొన్ని టీవీ సీరియల్స్ కూడా రచించారు. వీరు కాకినాడలో తూర్పుగోదావరి జిల్లా రామచంద్రపురంలో జన్మించారు. 1952లో వివాహం చేసుకున్నారు తర్వాత భర్త ఉద్యోగరీత్యా ఒరిస్సాలో కొంతకాలం ఉన్నారు. 1984 నుంచి హైదరాబాదులో స్థిరపడ్డారు 1962లో ఆంధ్ర పత్రికలో రచనలు ప్రారంభించిన డి. కామేశ్వరి గారు అనేకమైన నవలలు రచించారు ఆ తర్వాత కొన్ని కథా సంపుటాలు వెలువరించారు. రచయిత్రిగా నవలా రచయిత్రిగా శిల్ప సౌందర్యాన్ని వస్తు వైవిధ్యమైన అంశాలతో కథలు రచించారు.రచనలో స్పష్టతను ప్రదర్శించడంలో తన నైపుణ్యాన్ని కథలలో చూపించారు. ఈ కథలలో కొన్ని కన్నడ తమిళ భాషలలో అనువదించబడ్డాయి. గృహలక్ష్మి స్వర్ణ కంకణం 1971లో మద్రాస్ తెలుగు అకాడమీ అవార్డు, 1991 మాదిరెడ్డి సులోచన అభినందన అవార్డు 1994 తెలుగు విశ్వవిద్యాలయం ఉత్తమ రచయిత్రి అవార్డు, 1990, 1994, 1999 నంది పురస్కారం, టీవీ చిత్రాల విభాగంలో ఉత్తమ కథా రచయిత అవార్డు, 2009 ఉత్తమ సిని కథా రచయిత్రి న్యాయం కావాలి సినిమాకు సితార ఆంధ్రభూమి వంశీ బర్కిలి సినీ హెరాల్డ్ కళాశాల సంస్థల నుండి 5 అవార్డులు 1981లో ఎండమావులు నవలకు గోపీచంద్ అవార్డు 2006లో సుశీల నారాయణరెడ్డి అవార్డు అందుకున్నారు.

## 4. బహుముఖీన ప్రజ్ఞాశాలి - శారదా అశోకవర్ధన్

1938లో పుట్టిన వీరు 88 పుస్తకాలు రాశారు అంటే తన వయసు కంటే తాను రాసిన పుస్తకాల సంఖ్య ఎక్కువ. ఆకాశవాణిలో బాలభవన్ డైరెక్టర్‌గా, సమాచార శాఖలో జాయింట్ డైరెక్టర్‌గా, సెంట్రల్ సెన్సార్ బోర్డు మెంబర్‌గా, రీజినల్ బోర్డు చైర్పర్సన్‌గా గౌరవం పొందారు. గృహిణిగా, ప్రభుత్వ అధికారిగా, రచయితగా ఎన్నో బహుమతులను పురస్కారాలను అందుకున్నారు. 3 నంది అవార్డులు, 35 పురస్కారాలు కైవసం చేసుకున్నారు. 8 కథా సంపుటాలు, 28 నవలలు, 3 వ్యాస సంపుటాలు, 10 కవితా సంపుటాలు, 5 నృత్య నాటికలు, 7 నాటకాలు, 17 బాల సాహిత్య పుస్తకాలు, 4 హాస్యగీతిగలు, 2 బుర్రకథలతోపాటుగా, వందకి పైగా వివిధ పత్రికలలో కొన్ని సంవత్సరాలపాటు కాలమ్స్ నిర్వహించారు. వీరు రాసిన వందకు పైగా పాటలను సుప్రసిద్ధ గాయని గాయకులు పాడగా రేడియోలో, టీవీలో ప్రసారమయ్యాయి.

★★★

## 5. లలిత సంగీతమతి - హైమవతి భీమన్న

వీరి వయస్సు 84 సంవత్సరాలు. తూర్పుగోదావరి జిల్లా అమలాపురం జిల్లాలో జన్మించారు. ఉన్నం మహారాణితో సత్కరిం పడ్డ వీరి తండ్రిగారు ఎన్నో గ్రంథాలను రచించారు. ఏడుగురు మగ సంతానం మధ్య ఒకే ఒక ఆడపిల్ల హైమావతి గారు. విద్యాభ్యాసమంతా మద్రాసులోనే జరిగింది. 1948-52 వరకూ మద్రాసు ఆకాశవాణిలో లలిత సంగీత కార్యక్రమాలలో పాల్గొన్నారు. చిన్నప్పటినుంచి గాయనిగా మంచి గుర్తింపు పొందారు. ఉపాధ్యాయురాలిగా మూడు దశాబ్దాలకు పైగా సేవలందించి రాష్ట్ర ప్రభుత్వం చేత ఉత్తమ ఉపాధ్యాయునిగా పురస్కారాన్ని అందుకున్నారు. ఎన్నో సాహితీ ప్రక్రియలలో వీరికి ప్రవేశం ఉన్నది.

★★★

## 6. ప్రబంధాల హారతి - డాక్టర్ ముక్తేవి భారతి

ముక్తేవి భారతి గారు ప్రముఖ తెలుగు కథ నవల రచయిత్రి. భాషా శాస్త్రంలో చిలకమర్తి సాహిత్య సేవపై పరిశోధన చేసి పిహెచ్.డి. పట్టా పొందారు. సరోజినీ నాయుడు మహిళా కళాశాల ప్రిన్సిపల్‌గా పదవీ బాధ్యతలు నిర్వహించారు పరిశోధన ప్రచురణలతో పాటు తొమ్మిది గత సంపుటాలు 8 నవలలు 8 సాంఘిక నవలలు 5 మోనోగ్రాఫ్లు ఒక కవిత సంకలనం నాలుగు వ్యాస సంకలనాలు ప్రకటించారు. వీరి రచనలు భారతంలో ప్రేమ కథలు ఆ పాత్ర మధురం బసవేశ్వరుడు నవల భారతంలో నీతి కథలు చిలకమర్తి సాహిత్య సేవ చిలకమర్తి జీవితం సాహిత్యం దక్షిణ కాశీ నవల ధర్మ గంట మోగదు కథలు గాంధర్వం నవల ఇల్లిందల సరస్వతి దేవి మోనోగ్రాఫ్ కేంద్ర సాహిత్య అకాడమీ ముఖ్య విభారతి కథలు రెండు సంపుటాలు కళాపూర్ణ ఊటుకూరు లక్ష్మీకాంతమ్మ సాంఘిక సేవరంగంలో స్త్రీలు కంచి చేను మేస్తే బాలసహిత్యం రచనలు చేశారు ఇక కథానిలయంలో ముక్తేవి భారతి గారి కథలు అంతస్తుకి అటు ఇటు అబద్ధం అమ్మకం అయ్యగారికి వంటి మొదలైన సుమారు76 కథలు ఉన్నాయి. జాషువా విశిష్ట మహిళ పురస్కారం గురజాడ పురస్కారం సనాతన చారిటబుల్ ట్రస్ట్ వారి శ్రీరామనవమి ప్రతిభ పురస్కారం 2012కుగాను వంటి అనేక పురస్కారాలు అందుకున్నారు. చిరునవ్వుతో ఆప్యాయత కలగలిపి పలకరించడం ఆమె విలక్షణత.

## 7. తెలంగాణ సాహిత్య పట్టుకొమ్మ - డాక్టర్ చక్రవర్తుల లక్ష్మీ నరసమ్మ

1939లో భద్రాచలంలో జన్మించారు. ఎం.ఏ తెలుగు పూర్తి చేసి తెలుగు పండిట్‌గా పనిచేశారు. వీరి తండ్రిగారు భద్రాద్రి సీతారామస్వామి దేవాలయంలో ప్రధాన అర్చకులుగా పనిచేశారు. బాల్య వివాహం. అత్తింట్లో కష్టాలననుభవించి ప్రాణాపాయ స్థితిలో ఇల్లు చేరి, ప్రైవేటుగా ఎంఏ పూర్తి చేసి ఉపాధ్యాయురాలిగా పని చేస్తూ, వృత్తినే ప్రాణంగా, విద్యార్థులనే తన బిడ్డలు చూసుకున్నారు. పుట్టింటి వారికి అండగా నిలబడ్డారు. ఏడు సంవత్సరాల వయసులో గాంధీజీ మరణవార్త విని స్పందించి 'భారతజనకుడు ఇక లేదు-గాంధీతాత ఇక లేదు' అంటూ కవిత్వం రాశారు అలా తన సాహితీ ప్రస్థానం మొదలైంది. జీవితాన్ని చీకటిమయం చేసుకోకుండా ఆత్మను అక్షరబద్ధం చేసుకొని సమాజ శ్రేయస్సు కోసం కవితా యాత్ర సాగించారు. పద్యానికి పట్టాభిషేకం చేస్తూనే తెలుగు సాహిత్యంలోని అన్ని ప్రక్రియల్లో తన రచనలు సాగించారు.

★★★

## 8. జానపదాల పసిడి గిద్ది - డా. చింతపల్లి వసుంధర రెడ్డి

వీరు 1941లో జన్మించారు. సరోజినీ నాయుడు వనితా మహా విశ్వవిద్యాలయంలో శాఖ అధ్యక్షురాలిగా పని చేసి 1999లో పదవీ విరమణ చేశారు. జానపద సాహిత్య రంగ వికాసానికి వసుంధర రెడ్డి గారు అందించిన సేవలు అభినందనీయం. నాయని కృష్ణకుమారి వంటి వారి మార్గంలో వెళ్తూనే సొంత వ్యక్తిత్వంతో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్నారు. జానపద సాహిత్య అధ్యక్షురాలిగా స్ఫూర్తిదాయకంగా పనిచేశారు. వనితా మహా విశ్వవిద్యాలయ తెలుగు శాఖ అధ్యక్షురాలిగా, లాంగ్వేజెస్ సౌత్ ఇండియా శాఖ అధ్యక్షురాలిగా, తెలుగు జానపద సాహిత్యం, స్త్రీల సాహిత్యం మీద పీహెచ్డీ చేసి సిద్ధాంతాలను రూపొందించారు. భాషా సాహిత్యరంగానికి సంబంధించిన వ్యాసాలను, శ్రీనాథుని చాటువులు, ముత్యాల ముక్కెర, నేను కలలుగన్న హంపి పట్టణం వంటి పేరెన్నికగన్న పరిశోధన వ్యాసాలు రాశారు.

★★★

## 9. తెలుగు వాఙ్మయ స్తుతి - డా.పులుగోటి సరస్వతి

కరీంనగర్ జిల్లాలోని నాచుపల్లి గ్రామంలో 1941లో జన్మించారు. పెళ్లయ్యాక PUC చదివి, డిగ్రీ పూర్తిచేసి, పీహెచ్.డి. సాధించిన గొప్ప మహిళా మణి. తెలుగు జానపద సాహిత్యంలో పిల్లల పాటలు అనే సిద్ధాంత గ్రంథాన్ని డా. నాయని కృష్ణకుమారి గారి పర్యవేక్షణలో కొనసాగించారు. బిరుదురాజు రామరాజు గారి బహుమతి లభించిన గ్రంథం 'తెలంగాణ జానపద వంటలు ఆరోగ్య అంశాలు' దీనికి ఎన్నో అవార్డులు వచ్చాయి. ముఖ్యంగా సి.నారాయణ రెడ్డి గారు ఎంతగానో మెచ్చుకున్న పుస్తకం ఇది.

★★★

## 10. పరిశోధన వేలుపు గడ్డి – డా. ముదిగంటి సుజాత రెడ్డి

చైతన్యానికి, సాధికారతకు, సామాజిక చింతనకు నిలువెత్తు సాక్ష్యం వీరు. 1942 లో నల్గొండ జిల్లాలో వీరు జన్మించారు. గ్రంథ పఠనం పట్ల విశేషమైన అభిరుచిగల వీరు లైబ్రేరియన్గా, అధ్యాపకురాలిగా ఆర్ వి ఆర్ ఆర్ కళాశాలలో తెలుగు శాఖ ఉపాధ్యక్షురాలిగా, అసోసియేట్ ప్రొఫెసర్గా ఎదిగి తన బోధనా ప్రస్థానంలో ఎన్నో ఉన్నత పదవులను సమర్థవంతంగా నిర్వహించారు. విభిన్న ప్రక్రియలలో రచనలు చేసిన బహుముఖప్రజ్ఞాశాలి వీరు.

★★★

## 11. నవలా సాహిత్యపు నిగారింపు

### – డా. పరిమళా సోమేశ్వర్

1942 కృష్ణాజిల్లా తేలప్రోలులో పుట్టారు. వీరు కెమిస్ట్రీలో పీహెచ్.డి. చేసి తెలంగాణ కళాశాలలో లెక్చరర్గా చేరి, ప్రిన్సిపాల్గా పదవీ విరమణ పొందారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి బెస్ట్ టీచర్ అవార్డును అందుకున్నారు. తొమ్మిదవ ఏట నుండే చిన్న, చిన్న రచనలు, కవితలు రాయటం అలవాటు అయింది. స్కూల్ మ్యాగజైన్లో ప్రచురితమై అందరి ప్రశంసలు పొందిన కవితలు వారివి. ఆ ప్రోత్సాహంతోనే కాలేజీ మేగజైన్లో కూడా రాసి అక్కడ కూడా ఎంతో మంది అభిమానులను సంపాదించుకున్నారు. అచ్చులో వచ్చిన మొదటి కథ 'ఖరీ.సుధారాణి' అది 1965 మార్చి సంచిక 'యువ' మాస పత్రికలో ప్రచురితమయింది. అప్పటి నుండి అన్ని వార, మాస, పక్ష, త్రైమాసిక పత్రికల లో దాదాపుగా అన్ని సాహిత్య ప్రక్రియల్లో వీరి రచనలు ప్రచురించబడ్డాయి.

★★★

## 12. తెలుగు సాహిత్య వల్లి – పోల్కంపల్లి శాంతాదేవి

16వ సంతానంగా 1942లో వనపర్తిలో వీరు జన్మించారు. సంతానం లేని రెండవ అక్క దగ్గర పెరిగారు. 9వ తరగతిలో ఉన్నప్పుడే అనివార్య కారణాలవల్ల స్కూల్ మానేసి ప్రైవేటుగా రాసి మెట్రిక్యులేషన్ పాసయ్యారు. ఆ చిన్న వయసులోనే కాలక్షేపంగా ఎన్నో పుస్తకాలు చదివారు.అవే తన పుస్తక రచనకు ప్రేరణ అంటారు. 16వ యేట 'కుసుమ హరనాథ్' అనే పత్రికలో వీరి మొదటి రచన అచ్చయింది. తర్వాతి నవల 'పాణిగ్రహణం' సీరియల్గా వచ్చింది. మొదటి కథ 'విశ్వేశ్వరి' ఆంధ్ర పత్రికలో వచ్చింది. 100 కథలు, 64 నవలలు రాసారు. వీరు రాసిన రచనలు ప్రచురించని పత్రిక లేదంటే అతిశయోక్తి కాదు. 'నివురు తొలగిన నిప్పు' ఈ కథ డిగ్రీ సెకండ్ ఇయర్ విద్యార్థులకు పాఠ్యాంశంగా ఉంది. బకాసురుని విందు కథ పదవ తరగతి సెకండ్ లాంగ్వేజ్లో పెట్టడం జరిగింది. వీరి నవలలపై పి హెచ్ డి లు, ఎంఫిల్లు జరిగాయి. 'చండీప్రియ' నవల సినిమాగా వచ్చింది. పుష్యమి టెలీఫిల్మ్గా వచ్చింది. రచనా వ్యాసంగంలో ఇప్పటికీ కొనసాగుతూ 'స్త్రీ చైతన్య స్రవంతి' అనే పేరుతో మహిళా అభ్యుదయ సంస్థ స్థాపించి ప్రముఖులను ఆహ్వానించి ఎన్నో కార్యక్రమాలు చేస్తూ ఉంటారు.

★★★

## 13. కథాసాహితి మాల - ఇంద్రగంటి జానకీబాల

1945లో జన్మించిన వీరు సంగీత సాహిత్యాలలో దిట్ట. ఎస్.ఎస్.ఎల్.సి తరువాత అంచెలంచెలుగా ప్రైవేటుగా చదివి 1965లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ సంస్థలో క్లర్క్‌గా చేరారు. 1966లో 'మనిషిలో మరో మలుపు' కథ ప్రచురించబడ్డ వీరికి ఎన్నో అభినందనలు దక్కాయి. ఇంద్రగంటి శ్రీకాంత్ శర్మ గారితో ఇష్టపడి వివాహం చేసుకున్నాక కథలు, కవితలు, వ్యాసాలు, సమీక్షలు, నవలలు ఎన్నో రాశారు. వీరి మొదటి పుస్తకం 'ప్రేమలేఖ' నవల 'విశాల ప్రపంచం' కవిత 'మనశ్శల్యాలు'. ఒక కవితా సంపుటి, ఆరు కథల సంపుటాలు, మూడు నవలలు రచించారు. సినీ నేపథ్య గాయకుల గురించి జీవన చిత్రాలు రాయటంలో వీరిది అందెవేసిన చెయ్యి. కొమ్మ కొమ్మ కోకిలమ్మ వీరికి మంచి పేరు తెచ్చిపెట్టింది.

★★★

## 14. రచనలకు కొత్త పంథా - మంథా భానుమతి

పుట్టింది కోనసీమ, పెరిగింది గుంటూరు, నివసించింది హైదరాబాదులో. వీరి భర్త మంథా రామారావు గారు విద్యుత్ శాఖలో సూపరింటిండెంట్ ఇంజనీర్‌గా పదవీ విరమణ పొందారు. భానుమతిగారు ఎంఎస్సీ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో రసాయన శాస్త్రంలో పీహెచ్డీ చేశారు. విశ్రాంత ప్రభుత్వం రసాయన శాస్త్ర అధ్యాపకురాలిగా పనిచేశారు. సంగీతం, సాహిత్యం, యోగ వీరికి ఇష్టం. 23 నవలలు రాశారు. అందులో రెండు ప్రబంధాలు. 80కి పైగా కథలు రాశారు. అవి వివిధ పత్రికలలో అవి ప్రచురించబడ్డాయి. 3 మూడు కథా సంకలనాలు, ఐదు నవలలు రాశారు. అనంత వాహిని కథాసంపుటి, జీవనవాహిని, గ్లేషియర్, జీవనవాహిని, అగ్గిపెట్టెలో ఆరు గజాలు, మందార మాల ఇలా ఇంకా ఎన్నో రచనలు చేశారు.

★★★

## 15. తెలుగు నవలా నాయకి - తమిరిశ జానకి

1946లో వీరు జన్మించారు. 1959లో ఎస్ఎస్ఎల్సీ రాసారు. చిన్నతనంలో వీరు రాసిన చిన్న చిన్న కథలు విని మురిసిపోయే ఏకైక శ్రోత వీరి నాన్నగారు. మంజువాణి పత్రిక వారు కాలేజీలో పెట్టిన కథల పోటీలో బహుమతి సాధించారు. ఇక అప్పటినుండి వెనుదిరగక రచనలు చేస్తూ ఉన్నారు.మొదట వై.జానకి పేరుతో రాస్తూ 1965లో వివాహం అయ్యాక తమిరిశ జానకి పేరుతో నవలలు రాశారు. విశాలి నవలను ప్రభ పత్రికలో సీరియల్‌గా ప్రచురించటం జరిగింది. సినిమా వాళ్లు దాన్ని కొన్ని సినిమాగా తీశారు. యునెస్కో వాళ్ళు దాన్ని పుస్తకంగా ప్రచురించారు. 50 ఏళ్ల తర్వాత ఆ నవల రెండవ ముద్రణ చేసుకుంటుంది అంటే ఆ నవల యొక్క విశిష్టత ఏమిటి అనేది మనం అర్థం చేసుకోవచ్చు. వీరు అనేక కథలు, కవితలు రాసారు.

★★★

## 16. అక్షరం ఆరోగ్యం వెరసి - డా. ఆలూరి విజయలక్ష్మి

కృష్ణా జిల్లా ఆత్మకూరులో పుట్టిన విజయలక్ష్మి ఉంగుటూరు పాఠశాలలో విద్యాభ్యాసం చేసి, ఎంబిబిఎస్ చదివారు. ఎమ్మెస్ పాట్నాలో చేశారు. మొదటి కథానిక 1962లో ఆంధ్రప్రభ దీపావళి కథల పోటీలో ప్రత్యేక బహుమతి సాధించింది. ఇప్పటివరకు దాదాపుగా 150 కథానికలు, 7 కథా సంపుటాలు వెలువరించారు. ఐదు తెలుగులో, రెండు ఇంగ్లీషులో రాశారు. వీటిలో రెండు రచనలు అమెజాన్ బెస్ట్ సెల్లర్గా నిలబడటం విశేషంగా చెప్పుకోవాలి. నాలుగు నవలలు రాశారు. హెల్త్ ఎడ్యుకేషన్ పుస్తకాలను తెలుగులో నాలుగు, ఇంగ్లీష్‌లో ఒకటి రాశారు. ఏడు అనువాదాలు చేశారు. వీరు రాసిన కథానికలు ఆల్ ఇండియా రేడియోలో ప్రసారం అయ్యాయి. నాగార్జున యూనివర్సిటీలో వీరి రచనల మీద ఒక విద్యార్థి యంఫిల్ చేశారు.

★★★

## 17. నృత్య పరిశోధన మావి - ఆచార్య కొండూరి కుసుమా రెడ్డి

1948లో కావలిలో జన్మించారు. వీరు ఆంధ్రా యూనివర్సిటీలో ఎం.ఏ చేసి, తెలుగులో ఏన్షియంట్ ఇండియన్ హిస్టరీ మీద పీహెచ్.డి. చేశారు. సాహితీ కుసుమానికి వాచస్పతి పరిమళాన్ని అద్దినట్టుగా ఉంటుంది వీరి జీవితం. రెండు ఆనీఖిలు చేశారు వీరు. రంగాజమ్మ గ్రంథాలు-భాషా పరిశీలనలో యంఫిల్ చేసి, నాయక రాజుల కాలం నాటి సంగీత నృత్య రీతులను రెండవ ఆనీఖిగా అందించారు. వారణాసిలోని సంపూర్ణానంద యూనివర్సిటీ నుండి డి.లిట్ చేశారు. 32 సంవత్సరాల బోధనా అనుభవంతో ఎన్నో గ్రంథాలను రచించారు. హిందీలో రాష్ట్ర భాష, విశారద కూడా 1962లో పూర్తిచేసిన బహుభాషావేత్త వీరు. అంటే తెలుగు, సంస్కృతం, ఇంగ్లీష్ హిందీలలో వీరికి ప్రావీణ్యం కలదు.

★★★

## 18. సంస్కరణం సహృదయతల కలబోత - జోత్స్న గుప్తా

కులాంతర వివాహం చేసుకుని 1976లో నిజామాబాద్‌కి అడుగుపెట్టారు. అక్షరాస్యత కార్యక్రమంలో తన సేవలను అందించారు. డి.ఆర్.డి.ఎ.లో FBOగా పని చేశారు. ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూనే అభ్యుదయ మహిళా సంఘం స్థాపించారు. 1979 నుంచి అనేక పత్రికలలో వ్యాసాలు, కవితలు, కథలు, ప్రశ్నలకు జవాబులు అందిస్తూనే వచ్చారు. 17 సంవత్సరాలుగా నిజామాబాద్‌లో 78 కులాంతర వివాహాలు చేశారు. బైంసా రామదాసు, రమ, బొజ్జా తారకం, గిరి నాగభూషణం, సిహెచ్ మధులతో కలసి నెలలో ఒక ఆదివారం జన సంస్కృతి సాహితీ సమావేశ వేదికను నిర్వహిస్తున్నారు. వీరు బాల్యవివాహాల నిర్మూలన కోసం ఎన్నో ఉద్యమాలు చేశారు.

★★★

## 19. నిత్య సౌజన్య స్ఫూర్తి - శీలా సుభద్రాదేవి

నిబద్ధత కలిగిన సాహిత్యానికి అసలు సిసలైన చిరునామా 1949 డిసెంబర్ 19న విజయనగరంలో వీరు జన్మించారు. తోబుట్టువు సరళాదేవి, కొడవంటి సీతాపతిరావు కథకులు కావటంతో 1970లో కథారచనతో సాహిత్యరంగంలోనికి అడుగు పెట్టారు. శీలా వీర్రాజు గారి సాహచర్యంలో కవిత్వ రచన సాగించారు. రెండు ఖజులు చేసిన వీరు ఆర్టీసీ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయురాలిగా చేరి, ప్రధానోపాధ్యాయురాలుగా పదవీ విరమణ చేశారు. తొమ్మిది కవితా సంపుటాలు, మూడు కథా సంపుటాలు, ఒక వ్యాస సంపుటి. డాక్టర్ పి. శ్రీదేవి గురించి మోనోగ్రాఫ్ రచించారు. వీరి రచనల మీద ఒక సమీక్షా సంకలనం కూడా వచ్చింది. యుద్ధం ఒక గుండెకోత దీర్ఘకావ్యం ఆంగ్లం, హిందీ, తమిళ భాషలలోకి అనువదింపబడింది. వీరి కవిత్వాలు కొన్ని ఆంగ్లంలోకి కూడా అనువదింపబడ్డాయి. లేఖిని నుండి కుసుమ రామారావుగారి పురస్కారం, దీర్ఘ కావ్యానికి సోమసుందర్ గారి రాజహంస, కృష్ణశాస్త్రి అవార్డు, తెలుగు విశ్వవిద్యాలయం నుండి కీర్తి పురస్కారం, 1979లో తెలుగులో ఉత్తమ రచయిత్రి పురస్కారం అందుకున్నారు.

★★★

## 20. వికసించిన కథల చెరువు - వావిలకొలను రాజ్యలక్ష్మి

1950లో 11వ సంతానంగా పాలమూరులో పుట్టిన వీరు చిన్నప్పటినుండి సాహిత్యం అంటే ఇష్టంతో ఎన్నో పుస్తకాలు చదివారు. అప్పట్లో పేపర్‌లు కట్టి దుకాణాల్లో ఇచ్చిన పొట్లాలను కూడా భద్రంగా దాచుకుని చదివిన జ్ఞాపకాలు ఇప్పటికీ పంచుకుంటారు. ప్రముఖ రచయిత్రి పోల్కంపల్లి శాంతాదేవి గారు వీరికి వదిన గారు కావటంతో ఆ స్నేహం తన సాహితీ వ్యాసంగానికి బాగా ఉపకరించింది అంటారు. స్కూల్ నుండి వచ్చాక హోం వర్క్ చేసుకుని వారు రాసిన నవలలు అన్నీ చదివి తాను కూడా రచయిత కావాలని కలలు కనే వారు. మొట్టమొదటి కథ 'మధుశ్రీ' ఆ రోజుల్లో బెంగళూరు నుండి వచ్చే పత్రికలో వచ్చింది. బాలమిత్రలో ప్రచురింపబడ్డ రెండవ కథ మంచి పేరు తీసుకొచ్చింది. 1968లో ఆకాశవాణిలో ప్రసారం అయింది అందుకుగాను ఆకాశవాణి నుండి పది రూపాయల చెక్కు రావడం ఇప్పటికీ మర్చిపోలేదు.

★★★

## 21. ఆధ్యాత్మిక ప్రవచన వర్షిణి - డా. అనంతలక్ష్మి గారు

ఎం.ఎ. ఎం.ఫిల్, పి.హెచ్.డీతోపాటుగా డిప్లమో ఇన్ థియేటర్ ఆర్ట్స్ చేశారు పీజీ డిప్లమా కూడా పూర్తి చేశారు. 45 సంవత్సరాలుగా పరిశోధక విద్యార్థులకు మార్గదర్శనం చేస్తున్నారు. రాధా తత్త్వ సిద్ధాంత వ్యాసం, శ్రీనాధుని కావ్యాలలో భోజ వర్ణన, తెలుగువారి వ్రతాలు నోములు, విష్ణువిలాసిని చారిత్రక నవల రాశారు. సాంఘీక నవలగా స్వర్గాదపి గరీయసి అందించారు. మధుర వీధి మరో నవల. ఒక పౌరాణిక నవల, స్వర్ణ భారతి గేయ సంపుటి కూడా వీరు తీసుకువచ్చారు. సఫల కథాసంపుటి, శ్రీపతి శతకానికి వ్యాఖ్యానం రాశారు. సౌందర్య లహరి, ఆంధ్రప్రభ కోసం కాళహస్తీశ్వర శతకానికి వ్యాఖ్యానం రాశారు. భర్త పెద్దాడ ఉదయ్ కుమార్ గారు కోరినట్లుగా తాను సృష్టించే సాహిత్యాన్ని భారతీయ సంస్కృతి మూలాలు తెలిపే విధంగా ఉపయోగించడాన్ని ఇష్టపడే ఈ కళాకారిణి, రచయిత్రి, ఆధ్యాత్మిక ప్రవచనకర్త ఎప్పుడూ సామాజిక సేవకిగా ఉండటానికే ఇష్టపడతారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో ప్రవచనాలు, ప్రత్యక్ష వ్యాఖ్యానాలు, సాహిత్య రూపకాలు చేశారు. ధార్మిక ప్రచార శిరోమణి, భారతీయ ప్రజ్ఞా నారీమణి, ప్రవచన కోకిల, ఆర్ష ధర్మ విదుషీమణి అనేవి వీరి కొచ్చిన బిరుదులు.

## 22. సాహితీ సౌపర్ణిక - ఆచార్య సుమతీ నరేంద్ర

ఎం.ఏ తెలుగు ఎం.ఏ సంస్కృతం చేసిన వీరు లింగ్విస్టిక్స్‌లో డిప్లమో పూర్తి చేశారు. 1950లో పుట్టారు. 9వ తరగతిలోనే నేషనల్ మెరిట్ స్కాలర్ షిప్ పొందారు. తెలుగులో అత్యున్నత ప్రతిభ కనపరిచినందుకు గాను శ్రీపతి రాజ్యలక్ష్మి మెడల్‌ని అందుకున్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో డిగ్రీ పూర్తి చేశారు. M.A.లో మరో రెండు గోల్డ్ మెడల్స్ సాధించారు. ఐదు సంవత్సరాలు డిగ్రీ విద్యార్థులకు, 22 సంవత్సరాలు పీజీ విద్యార్థులకు మార్గదర్శనం చేశారు. 25 పి.హెచ్.డి.లు, 10 ఎం.ఫిల్.లు వీరి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఇవ్వడం జరిగింది.

★★★

## 23. వైవిధ్య కథావస్తువు స్మృతి - గంటి భానుమతి

1950లో హైదరాబాద్‌లోని ఇసామియ బజార్‌లో జన్మించారు. 12వ తరగతి వరకు మాడపాటి హనుమంతరావు పాఠశాలలో చదివారు. కమలా నెహ్రూ పాలిటెక్నిక్ కళాశాలలో ఫార్మసీ, ఉస్మానియాలో బి.ఏ. అన్నామలై యూనివర్సిటీలో ప్రైవేట్‌గా పూర్తి చేశారు. సాహితీ ప్రయాణం 14వ ఏటనే మొదలైంది. ఖలిస్తాన్‌లో సిక్కుల మతకల్లోలాలు మీద రాసిన కథ 'దేశమంటే మతాలలోయ్' కి మంచి పేరు వచ్చింది. ఎంతో సుదీర్ఘ మీ జీవితం అనే నవల ఉగాది పోటీలలో బహుమతులను సంపాదించింది. మొత్తం 60 కథలలో ఒకే సంవత్సరంలో ఐదు కథలకు బహుమతి రావటంతో 'బహుమతుల భానుమతి' అని అందరూ పొగిడేవారు. పడిలేచిన కెరటం, హిమోఫీలియా, తప్పటడుగు వంటి నవలలు రాశారు.

★★★

## 24. కథాసాహిత్య విలక్షణ గతి - కే. ఎల్. సత్యవతి

1950లో వీరు జన్మించారు. భర్త ఖాజా మొహియుద్దీన్ అందించిన ప్రోత్సాహంతో విరివిగా రచనలు చేశారు. వ్యవసాయ శాఖలో విధులు నిర్వహించి 2008లో పదవీ విరమణ పొందారు. పొలాల్లో ప్రయోగాలే కాదు, అక్షర సేద్యంలో కూడా వీరిది అందెవేసిన చెయ్యి. 1965 నుంచి వీరు రాయడం మొదలుపెట్టారు. బుజ్జాయి, బాలమిత్రలో వీరి రచనలు ప్రచురించబడ్డాయి. బాలల రచయిత్రిగా తన ప్రయాణాన్ని సాగించారు. లలిత జ్యోతి పత్రిక, జయశ్రీ లాంటి వాటిలో వీరి రచనలు విరివిగా వచ్చాయి. వీరు వ్యాస రచనలు, సమీక్షలు, విశ్లేషణలు చేసేవారు. ముందుగా కథకురాలిగా, రచయిత్రిగా మొదలుపెట్టి వృత్తిలో ఉన్న సమయాభావం వల్ల ఎక్కువగా కవితలలోకి వచ్చారు. దాదాపు మహబూబాబాద్ నుంచి వచ్చిన రచనల్లో వీరి రచనలు లేకుండా ఒక్క సంపుటి లేదంటే అతిశయోక్తి కాదు.

★★★

## 25. తెలంగాణ ఉద్యమ మాగాణం – డా. తిరునగరి దేవకీదేవి

1951లో జన్మించిన వీరు పేదరికంలో మగ్గుతూ విద్యను కొనసాగించాలనే ధ్యేయంతో, తన చదువు తల్లిదండ్రులకు భారం కాకుండా కళాశాల సమయం మినహా మిగిలిన సమయంలో హోమ్ ట్యూషన్‌లు చెబుతూ కుటుంబానికి వెన్నుదన్నుగా నిలిచారు. వీరు తెలంగాణ సాధనకై తొలి,మలి ఉద్యమ దశలో పాల్గొన్న ఉద్యమకారిణిగా, పరిశోధకురాలిగా రాణించటం మరొక ప్రత్యేకత. ఏడవ తరగతిలోనే హాస్య నాటిక రాయటమే కాకుండా, స్నేహితులను కూడగట్టుకుని గణేష్ ఉత్సవాల్లో ప్రదర్శించిన ఆ నాటకాన్ని ప్రదర్శించిన బాల రచయిత ఆమె. కథ, కవిత, వ్యాసం, పరిశోధనా గ్రంథం రాయగల నిపుణురాలు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో శక్తివంతమైన కవిత్వం రాశారు. ప్రగతిశీల, స్త్రీవాద, దళిత, సాహిత్య ఉద్యమాలతో కరచాలనం చేస్తూనే తెలంగాణ అస్తిత్వ సాహిత్యాన్ని తమ సొంతం చేసుకున్నారు. తన కథల్లో స్త్రీ పాత్రలు సాధికారికంగా కనపడతాయి. కొన్ని కథల్లో స్త్రీ పాత్రలను వీరి వ్యక్తిత్వం, ఆలోచనా సరళి నడిపిస్తుందా అని అనిపించక మానదు వీరి రచనలు చదువుతుంటే.

★★★

## 26. మానవ జీవిత అక్షర మేధోమథనం వనం – సావిత్రి నాథ్ గారు

ఖమ్మం జిల్లా ముదిగొండ మండలంలో జన్మించారు. వీరు నారపరాజు శేషగిరి రావు గారిని వివాహమాడారు. సూర్యాపేట జిల్లాలో ఉపాధ్యాయురాలిగా మొదలై గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలిగా పదవీ విరమణ పొందారు. వంశపారంపర్యంగా లేని కవిత వ్యాసంగాన్ని 1972 నుండి మొదలు పెట్టి, పిల్లల కోసం నాటికలు, నాటకాలు, పాటలు నృత్యప్రదర్శనలు రాశారు. సాహితీ మిత్రమండలి అనే సాహితీ సంస్థను ఏర్పాటు చేసి ఎంతోమంది రచయితలకు సన్మానం చేశారు. సాహితీ సభలు నిర్వహించారు. వీరి కలం నుండి జాలువారిన కవితా సంపుటాలు 5. సుమహారం, కవితా వనం, మల్లెలు–మందారాలు, నాద శతకం, చైతన్య కిరణాలు. 'ధర్మ' అనే నవలను నిజ జీవిత కథ ఆధారంగా వెలువరించారు. ఉత్తరదేశ యాత్రలు అనుభవాలు అనే వ్యాససంపుటి వెలువరించారు. 'దాశరథి రంగాచార్య రచనల్లో జీవిత దృక్పథం' అనే సిద్ధాంత గ్రంథాన్ని వెలువరించారు. ప్రముఖ దిన, వార, పక్ష, మాస పత్రికలలో యాభైకి పైగా కథలు, 400 కి పైగా కవితలు ప్రచురించబడ్డాయి. వీరి కవితలు ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం నుండి ప్రసారమయ్యాయి.

★★★

## 27. నవల అక్షరాల ధుని – సుజల గంటి

1952లో వీరు జన్మించారు. అనురాధ అనే కలం పేరుతో విరివిగా రచనలు చేసిన వీరు రాజమండ్రిలో పుట్టారు. వీరి నాన్నగారు రిటైర్ అయ్యాక మెదక్ వచ్చి విద్యాభ్యాసం కొనసాగించారు. ఎం.ఏ ఎకనామిక్స్, ఎం.ఏ ఇంగ్లీష్ చదివి హిందుస్తానీ గాత్రంలో పట్టభద్ర సాధించారు. అలాగే కర్ణాటక సంగీతం వారసత్వంగా వారికి అబ్బింది. 1920లో పెళ్లి జరిగి అహ్మదాబాద్ వెళ్లిపోయాక, అక్కడి నుండి విదేశాలకు కూడా వెళ్ళి వచ్చారు. తన 60వ ఏట అన్ని బాధ్యతలు తీరిపోయాక అచ్చులో తన రచనలు చూసుకోవాలని ఆలోచన వచ్చింది. అప్పుడు తన రచనా వ్యాసంగాన్ని మొదలు పెట్టారు. ఒక కథ పడ్డాక, నవల రాయటాన్ని వీరు సాహసంగా తీసుకున్నారు. మొదటి నవలకే 'అనిల్ అవార్డు'ను సాధించారు. 'అమ్మ బంగారుకల' సెరిబ్రల్ పాలసీ మీద, 'మనసా ఎట్లోర్తునే', మ్యూజిక్ థెరపీ మీద, ఒక డిటెక్టివ్ నవల, 3 పిల్లల నవలలు రాశారు. ఇప్పటి వరకు 14 నవలలు, 70 కథలు వరకు రాశారు. 20 నవలల్ని 10 సంవత్సరాలులో రాయాలి అన్న కోరిక తీరలేదు రెండు ఏళ్ళ నుండి స్పైయిన్ ఆపరేషన్‌తో కాళ్ళు పనిచేయక మంచంలో ఉండటం వల్ల ఉండటంతో తీర లేదు. కానీ అవయవ లోపం మనకి అవరోధం కాకూడదంటూ శారీరక బాధల్ని పక్కన పెట్టి ఇంకా రచనా వ్యాసంగాన్ని కొనసాగిస్తూ మూడు నవలలు రాశారు. ఈ స్థితిలో రాసిన కథలకు కూడా ఎన్నో బహుమతులు వచ్చాయి. తన విజయం వెనుక తన భర్త కారణం అంటారు వీరు.

★★★

## 28. సాహితీ సంస్కృతుల ఊట – డా. తెన్నేటి సుధాదేవి.

1952 హనుమకొండలో జన్మించి, 32 సంవత్సరాలు తెలుగు విశ్వవిద్యాలయంలో విద్యావిషయకంగా ఉద్యోగం చేసి ఉపసంచాలకులుగా పదవీ విరమణ పొందారు. 'బలిజేపల్లి లక్ష్మీకాంతం గారి నాటక కళా వైదుష్యం' మీద పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో డాక్టరేట్ అందుకున్నారు. తెలుగు అకాడమీలో పని చేసినప్పుడు 16 సంవత్సరాలు ఆమె వైజ్ఞానిక పరిశోధన పత్రికకు సహ సంపాదకులుగా పనిచేశారు. 'కొత్త కథలు' అని వంశీ ప్రచురించిన మూడు సంకలనాలకు సంధానకర్తగా ఉన్నారు. వంశీ సంస్థకు అధ్యక్షురాలిగా పనిచేశారు. ప్రచురించిన పుస్తకాలు 8. అందులో రెండు కవితా సంకలనాలు. ఒక కథా సంకలనం ,నాలుగు వ్యాస సంకలనాలు ఎం ఎం నరసింహారావు గారి మోనోగ్రాఫ్, ఒక లిటిల్ డిటెక్టివ్ నవల, తెలుగు సామెతలపై నాటికలు కూడా ఉన్నాయి. వంగూరి వారి ప్రపంచ సభల్లో అమెరికాలో పాల్గొన్నారు. ఫిలిం సెన్సార్ బోర్డు మెంబర్‌గా కూడా ఉన్నారు. రసమయి శ్రీమతి సుశీల నారాయణ రెడ్డి సంయుక్త ఆధ్వర్యంలో సుశీల నారాయణ రెడ్డి గారి సాహితీ పురస్కారాన్ని అందుకున్నారు. 500 తెలుగు సామెతలను ఆధారంగా చేసుకొని 500 రేడియో నాటికలు రాశారు. అవి వేరాస్ ఫిలిప్పైన్స్ ద్వారా ప్రసారం కావడం ఆమె సృజనాత్మకతకు ఒక మచ్చుతునక.

★★★

## 29. పండిత భాషకు భాష్యం – డా. రంగరాజు పద్మజ

1952లో వీరు జన్మించారు. మనసే కోవెలగా కథాసంపుటి, చిత్ర కవితలు, రవీంద్రుని నవలలను ఒద్దిరాజు సోదరులు నౌకా భంగం పేరుతో వ్యవహారిక భాషలో అనువాదం చేస్తే, 'హరిదాసి' అనే పేరుతో వీరు అనుసృజన చేశారు. మరో నవల 'రుద్రమదేవి'ని కూడా అనుసృజన చేశారు. గుండె లోతుల్లోంచి.. పద్మజ కథలు అనే పేరుతో 25 కథలు రాసారు. నాటి నుంచి నేటి వరకు ఒక అక్షర స్పర్శ, గ్రామ చరిత్ర, భారత పాత్రలు– వ్యాసాలు, పుస్తక సమీక్షా వ్యాసాలు, పారిజాత పారిజాతాపహరణము ఒద్దిరాజు సోదరులు అనే పేరుతో బుర్రకథలు, ఒద్దిరాజు సోదరుల ఖడ్గతిక్కన పద్యకావ్యం వైభవ స్తవ, కృష్ణ స్తవ పుస్తకాలను పరిష్కృతం చేశారు. లాక్ డౌన్‌లో పుస్తకాలలో కథలు, వ్యాసాలు, కవితలు రాయటంతోపాటు భారత, భాగవతాలను పఠనం చేసి యూట్యూబ్‌లో అందుబాటులో ఉంచారు.

★★★

## 30. ఎగరే కవితా కేతనపు విద్వన్మణి – డా. కేతవరపు రాజ్యశ్రీ

డిప్యూటీ సెక్రటరీగా పదవీ విరమణ చేశారు. కవయిత్రిగా, రచయిత్రిగా, సామాజిక సేవకిగా, ఆధ్యాత్మిక ప్రవచనకర్తగా ఎన్నో రంగాలలో విశేష కృషి చేస్తున్నారు. కవయిత్రిగా నేటి ఆధునిక కవితా ప్రక్రియలలో ప్రచురించిన పుస్తకాలు 40కు పైనే. యాత్ర విశేషాల పుస్తకాలు లండన్ యాత్ర, మలేషియా, శ్రీలంక యాత్ర, 'నీలో నువ్వు' 'ఆధ్యాత్మికత వృద్ధులకేనా', 'గీతామృతం' ఇది నాలుగు భాషల్లోకి అనువదింపబడింది. ఊహల వసంతం, గీతామృతం వెన్నెల పక్షులు ఉత్తమ గ్రంథ పురస్కారాలు పొందాయి. 'మార్నింగ్ కాఫీ' కథా సంకలనం, 'కరోనా టూరిస్టు కాదు' కవితా సంకలనం. వీరు "మెరుపులు" అనే నూతన కవితా ప్రక్రియను రూపొందించారు. తాను రాసిన లలిత గీతాలను సీడీల రూపంలో విడుదల కావించారు. జీవన సాఫల్య పురస్కారాలు రెండు అందుకున్నారు. భారత భాషా భూషణం బిరుదు అందుకున్నారు. అక్కినేని స్వర్ణ పతాకం పురస్కారాన్ని కూడా పొందారు. శ్రీ శ్రీ ఎక్సలెన్స్ అవార్డు, ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ పురస్కారం, మదర్ తెరిసా అవార్డు, టంగుటూరి ప్రకాశం పంతులు గారి అవార్డు, వంగూరి ఫౌండేషన్ వారి వంశీ ఇంటర్నేషనల్ సాహిత్య పురస్కారం, హ్యాపీ మదర్, ఉత్తమ మాతృమూర్తి పురస్కారం, ఉత్తమ మహిళ పురస్కారం, సృజన జీవన సాఫల్య పురస్కారం, లైన్స్ క్లబ్ వారి పురస్కారం, తంగిరాల ప్రతిభా పురస్కారం పొందారు.

★★★

## 31. పీడిత జనబాంధవి – రాజీవ (లక్ష్మీ వాసన్)

రాజీవ లక్ష్మీ వాసన్ గారు ప్రముఖ తెలంగాణ రచయిత్రి, వ్యవస్థాపకురాలు మరియు సంపాదకురాలు. ఆమె చంటి ప్రసన్న కేంద్రం (మేడ్చల్) వ్యవస్థాపకురాలిగా, ప్రధాన సంపాదకురాలిగా మహిళాభ్యుదయానికి, స్వయం ఉపాధికి ఎంతో కృషి చేశారు. ఆమె సంపాదకత్వంలో వచ్చిన "తెలంగాణ వైభవం" పుస్తకం పేరు పొందిన రచన. తెలంగాణ సాయుధ పోరాటంలో మరియు సాహిత్య వికాసంలో మహిళలు పోషించిన వీరోచిత పాత్రను ఈ వ్యాస సంకలనం ప్రముఖంగా వెలుగులోకి తెచ్చింది. 1993 నుంచి చంటి ప్రసన్న కేంద్రం ద్వారా మహిళల రక్షణకు, స్వయం ఉపాధి శిక్షణకు మరియు బాలికల విద్యకు అపారమైన సేవలందించారు. సన్మానాలు: అక్షరసేవ ద్వారా మహిళలను చైతన్యపరుస్తున్న ఆమెను సాహితీ, సాంస్కృతిక వేదికలు ప్రత్యేకంగా గుర్తించి సన్మానించాయి.

2022 - చిత్రమాలిక




స్వాగతం


స్వాగతం







గురువారం 19-5-2022 నేటినిజం హైదరాబాద్ 3

'మాతృదినోత్సవం' సందర్భంగా షష్టిపూర్తి కలాలకు మాతృ వందనం

## అరు దశాబ్దాలుగా అక్షర సేద్యం చేస్తున్న షష్టి పూర్తి కలాలు



సత్కార గ్రహీతలతో అతిథులు ఆచార్య కిషన్‌రావు, ఆచార్య భట్టు రమేశ్, మామిడి హరికృష్ణ

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, భాషా సాంస్కృతిక శాఖ తెలంగాణ ప్రభుత్వం, సంయుక్త సమర్పణలో 'మాతృ దినోత్సవం' సందర్భంగా ""షష్టిపూర్తి కలాలకు మాతృ వందనం" కార్యక్రమం డా. ఎన్టీఆర్ కళామందిరం, పొట్టి శ్రీరాములు విశ్వ విద్యాలయంనందు ఎంతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ఆచార్య కిషన్ రావు గారు, గౌరవ అతిథిగా భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ గారు, ఆత్మీయ అతిథిగా పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య భట్టు రమేష్ గారు పాల్గొన్నారు.

ప్రతి ఒక్క మనిషిని కదిలించేది కలం. సామాజిక చైతన్యం కలిగించేది కలం. అలాంటి అద్భుతమైన మాతృ కలాలకు, అక్షర శిల్పులకు, ఆరోగ్య సమాజ నిర్దేశకులకు ఘన సన్మానం చేసే అపురూప ఘట్టం 11 మే 2022 నాడు తెలుగు విశ్వవిద్యాలయం నందు చోటు చేసుకుంది. ఈ కార్యక్రమంలో సన్మానం పొందిన రచయిత్రులు 70 నుండి 90 వయసున్న వారు.

విలక్షణమైన, విశిష్టమైన ఈ కార్యక్రమంలో మొదటగా పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం లలిత సంగీత విభాగంలోని విద్యార్థులు లక్ష్మి శేషాచార్యులు ఆధ్వర్యంలో అమ్మ గురించి పలు గీతాలను అద్భుతంగా ఆలపించారు. తదుపరి జ్యోతి ప్రజ్వలనంతో కార్యక్రమం మొదలైంది.

తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ఆచార్య కిషన్ రావు గారు మాట్లాడుతూ.. అమ్మలందరినీ ఒకే వేదిక మీద చూడటం ఆనందంగా ఉందన్నారు. ఒక తరాన్ని ఏలిన సాహితీ బతుకమ్మలుగా వారిని అభివర్ణించారు.

ఒక్కో రచయిత్రిది ఒక్కొక్క విభిన్న శైలి అని కొనియాడారు. ఇలాంటి విలక్షణమైన కార్యక్రమం తమ చిత్ర వాణి స్టూడియో ద్వారా అయినంపూడి శ్రీలక్ష్మి ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.

భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ గారు తమ సందేశంలో.. ఇలాంటి కార్యక్రమం 'నభూతో న భవిష్యత్' అని కొనియాడారు. ఈ 32 మంది సాహితీవేత్తల జీవన ప్రస్థానాన్ని 30 నిమిషాల చొప్పున ఒక్కొక్కటిగా తీసుకుంటూ భవిష్యత్ తరాలకు అందించే కార్యక్రమానికి భాషా సాంస్కృతిక శాఖ చేయూతని అందిస్తుందని తెలియజేశారు.

తెలుగు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య భట్టు రమేష్ గారు స్పందిస్తూ.. ఏ పత్రిక తిరగేసినా వేదిక మీదున్న రచయిత్రుల రచనలు కనిపించేవని, వీరి ధాటికి తట్టుకోలేక మగవారు సైతం ఆడపేర్లతో రాసే వారని గుర్తు చేశారు. ఒక్కొక్కరు వేల మంది అభిమానుల్ని పెంచుకున్నారని, వీరందరినీ ఒకే వేదికపై చూడడం, ఈ కార్యక్రమానికి మూలం మా తెలుగు విశ్వవిద్యాలయం కావడం ఆనందదాయకంగా ఉందన్నారు.

ఈ కార్యక్రమ నిర్వహణ అధికారిణి, సంధాన కర్త, అయినం పూడి శ్రీలక్ష్మి తమ ప్రసంగంలో.. ఇది తన చిరకాల కల అని, సాహిత్యంలో స్పర్థలు పెరిగిపోతున్న వేళ, సాహితి అక్కచెల్లెళ్ళు అందరూ ఒకే వేదిక మీద కలవడం ఎంతో సంబురంగా, కన్నుల పండుగగా ఉన్నదని తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ప్రతి రచయిత్రికి సన్మానం జరిగే సమయంలో వారి విశిష్టతను వివరిస్తూ ఒకటిన్నర ని.ల నిడివిగల వీడియోను ప్రదర్శించారు.

# షష్టిపూర్తి రచయిత్రుల జీవన చిత్రం @ 2023



# మాతృవందనం - 2023
# పురస్కార గ్రహీతలు @ 31

| | | |
|---|---|---|
| 1. | బహుముఖీన ప్రజ్ఞాశాలి | - చిలుకూరి శాంతమ్మ |
| 2. | అరుణారుణ సాహిత్య తెమ్మెర | - కృష్ణ భాయి తుమ్మల |
| 3. | మహిళా సాహిత్య సుగతి | - చలసాని వసుమతి |
| 4. | పొందికైన అక్షరలక్ష్మి | - పోలాప్రగడ రాజ్యాలక్ష్మి |
| 5. | ఆధ్యాత్మిక విజ్ఞానలక్ష్మి | - అన్నంగి వెంకట శేషలక్ష్మి |
| 6. | విద్యా వికాసాలపట్టు | - డా. సుశీలభట్టు |
| 7. | విజ్ఞాన సాహితీ హారతి | - డా. విజయభారతి |
| 8. | సైరస్‌తో సైరన్ మోగించిన జ్ఞాత | - యల్ సీత |
| 9. | వివిధ వైవిధ్య రచనా శిల్ప కుమారి | - డా. కె వి కృష్ణకుమారి |
| 10. | అనేక నవలల జయప్రభ | - డా. పెళ్ళకూరి జయప్రద |
| 11. | రసాయన శాస్త్రాల పొదరింటి | - కృష్ణ కుమారి చాగంటి |
| 12. | శిలా పుష్పాల కథల దీవి | - సి. ఉమాదేవి |
| 13. | బాలల మెలి బాటమ్మ | - డా. కొల్లూరు వెంకట రమణమ్మ |
| 14. | విశిష్ట కథల హస్త లాఘవ | - డా. లక్ష్మి రాఘవ |
| 15. | నడిచే యాత్రా దర్శన మార్గదర్శి | - పియస్ ఎం లక్ష్మి |
| 16. | పలు పట్టాల పంట | - డా. హేమలత దేవి ఆచంట |
| 17. | హిందీ తెలుగు ఉభయ భాషా ప్రతి బింబ | - డా. మాణిక్యాంబ |
| 18. | శతాధిక కథా లక్ష్మి | - జియస్ లక్ష్మి |
| 19. | విద్యా సాహిత్య అద్భుత సేవా లతా | - డా. అమృతలత |
| 20. | అనువాదాల వికాసాల వసంతం | - డా. టిసి వసంత |
| 21. | ఆపన్నుల పాలిట ఆత్మీయ పరిమళ | - డా. లక్కరాజు నిర్మల |
| 22. | బోధనా సిద్ధాంత గ్రంధాల ఉద్గతి | - డా. విద్యావతి |
| 23. | పుట్టెడు సాహిత్య పురస్కారాల శ్రీలక్ష్మి | - ఆకెళ్ళ వెంకట సుబ్బలక్ష్మి |
| 24. | పలు వ్యాసాల కథల హృదయేశ్వరి | - కమలాకర రాజేశ్వరి |
| 25. | ప్రాచీన కవయిత్రులపై కథన శిల్పి | - డా. రంగికమల |
| 26. | కథా పురస్కారాల విజయగతి | - వేముగంటి శుక్తిమతి |
| 27. | విశ్వ పుత్రికగా ఎదిగిన గజల్లలక్ష్మి | - విజయలక్ష్మి పండిట్ |
| 28. | నవలా రచనల నవ్య స్ఫూర్తి | - పెబ్బలి హైమవతి |
| 29. | అపూర్వ అనువాదాల ఖ్యాతి | - శ్రీపాద స్వాతి |
| 30. | హాస్య కథల విహారి | - విజయ లక్ష్మి పొత్తూరి |
| 31. | పత్రికా రచనల సిరిమల్లె | - మణినాథ్ కోపల్లె |

## 1. బహుముఖీన ప్రజ్ఞాశాలి - చిలుకూరి శాంతమ్మ

ప్రపంచంలో అత్యంత వృద్ధురాలైన ఫిజిక్స్ ప్రొఫెసర్ 97 సం.ల వయసులో అత్యంత ఉత్సాహముతో బోధన, పరిశోధన, ప్రచురణ కొనసాగిస్తున్న స్ఫూర్తిదాయక వ్యక్తి,. స్త్రీశక్తికి ప్రతీక. డా.చిలుకూరి శాంతమ్మగారు. భారతదేశంలోనూ మరియూ బ్రిటన్ రాయల్ సొసైటీ వారిచే 'డాక్టర్ ఆఫ్ సైన్స్' డిగ్రీ అందుకున్న మొదటి మహిళగా గుర్తింపు. 87 సం.ల వయసులో వెటరన్ సైంటిస్టుల విభాగంలో 2016లో గోల్డ్ మెడల్ అందుకున్నారు. గత 6 సం.లుగా తన స్వంత ఊరైన విశాఖపట్టణము నుండి 60 కిలోమీటర్లు ప్రయాణించి విజయనగరములోని సెంచూరియన్ యూనివర్సిటీలో ఇంజనీరింగ్ విద్యార్థులకు పాఠం చెప్పి వస్తారు. 1929వ సం.మార్చి 8వ మచిలీపట్నంలో జన్మించారు. యూనివర్సిటీ ఫస్ట్ వచ్చారు. గోల్డ్ మెడల్ లభించింది. మహారాజా విక్రమదేవవర్మ నుండి భౌతిక, రసాయనిక శాస్త్ర విభాగంలో బంగారు పతకం అందుకున్నారు. పూరీ మఠానికి చెందిన శ్రీ జగద్గురు శంకరాచార్య వేదిక్ గణితంలోని పద్ధతులు సూత్రాలు మొదలైనవి క్రమపరిచారు. డా.శాంతమ్మగారు వీటి ఆధారంగా ఉపన్యాసాలకు  అనుగుణంగా ఒక క్రమ పద్ధతిలో అనేకమైన ఉదాహరణలతో బేసిక్ మరియు అడ్వాన్స్‌డ్ మ్యాథమెటికల్ ఆపరేషన్స్ చేయడానికి నోట్స్‌ను తయారుచేసి, సిద్ధపరిచి ఉంచారు. డా. శాంతమ్మగారు భౌతికశాస్త్రంలో పరిశోధన చేసిన అంశాలు: ఆమె సబ్జెక్టు స్పెక్ట్రోస్కోపీ. డా.రంగధామరావుగారి శిక్షణలో అటామిక్ స్పెక్ట్రోస్కోపీ మరియు మోలెక్యులర్ స్ట్రక్చర్ మీద విశేష పరిశోధనలు చేశారు. ఆ పరిశోధనలకుగాను అనేకమైన అవార్డులు వచ్చాయి. వాటిలో వెటరన్ సైంటిస్టుల విభాగంలో 2016లో గోల్డ్ మెడల్ అందుకున్నారు. వైబ్రేషన్ ఆప్టికల్ స్పెక్ట్రోస్కోపీ మీద పరిశోధన కొనసాగింపు చేస్తున్నారు. రామన్ ఎఫెక్ట్; లేజర్ టెక్నాలజీ; పెట్రోల్‌లో మలినాల గుర్తింపు; మొదలైనవి  అందించారు కంప్యూటర్‌లో డిస్కులు పెట్టి పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌తో కూడా పాఠం చెప్పగలరు. వీరిని  సత్కరించటం అంటే సాక్షాత్తు సరస్వతీదేవి పాదాలను అర్చించడమే!

★★★

## 2. అరుణారుణ సాహిత్య తెమ్మెర  - కృష్ణాబాయి తుమ్మల

తన 60 ఏళ్ల సాహితీ ప్రస్థానంలో వీరు సాహిత్య సమాలోచన వ్యాస సంకలనంతో పాటు.. 120 కి పైగా వ్యాసాలు, సమాజ చరిత్ర ప్రతిబింబంగా చేసిన సమీక్షలు ముందుమాటలు, స్కెచ్‌లు, ఇంటర్వ్యూలు, నిజనిర్ధారణలు, ఉత్తరాలు, సాహిత్య విమర్శలు, అనువాదాలు, కథలు.. ఇలా ఎన్నో సాహితీ రచనలు చేశారు. 'మన చలం' వ్యాస సంపుటికి సంపాదకత్వం వహించారు. సంజీవ దేవ్ 'రసరేఖలు', చందు సుబ్బారావు 'శాస్త్రీయం', బండి గోపాలరెడ్డి బయటకు తెచ్చిన మొదటి 'కన్యాశుల్కం' పుస్తకాలను అంకితంగా పొందడం గొప్ప సందర్భంగా భావిస్తారు. విప్లవ రచయితల సంఘం తొలి మహిళ సభ్యురాలు వీరు. అరుణతార పత్రికకు సంపాదకురాలిగా పని చేశారు. రావిశాస్త్రి కాళీపట్నం గారు వంటి ఎందరో అనుభవజ్ఞులైన అతిరథ మహారథులతో వీరికి పరిచయం ఉంది. సాహిత్యం అనేది మనసుని మహిమ అనిపించడమే కాదు అది సమాజానికి శస్త్ర చికిత్స చేయగలదు అని నమ్ముతారు.

## 3. మహిళా సాహిత్య సుదతి - చలసాని వసుమతి

ఎంఏ లిటరేచర్ చదివిన వీరు అనేక సాహితీ రచనలు, అనువాదాలు చేశారు. చాందిని, కుంతల, యశోద కృష్ణ, భ్రమర గీతం, చిత్రలేఖ, గాజుల సవ్వడి వంటి 10 పైగా రచనలు, 100 పైగా కవితలు వ్రాసారు. గుల్షన్ నందా హిందీ నవలను అనువాదం చేసారు. సూరదాసు కావ్యాల అనువాద కావ్య గ్రంథం భ్రమర గీతం, యశోద కృష్ణ .. సుమతి శతకం పద్యాల పై విశ్లేషణ వసుమతి పథం.. ఇంకా కథలు, రేడియో నాటికలు ఎన్నో వీరు రచించారు. ఆంధ్రభూమి, ధ్యానమాలిక మల్లెతీగ వంటి పత్రికల్లో వీరు రచించిన కవితలు, వ్యాసాలు అనేకంగా వచ్చాయి. ఇక అవార్డుల విషయానికి వస్తే ధ్యానమాలిక అవార్డు, కృష్ణాజిల్లా రైటర్స్ అవార్డు, సీనియర్ సిటిజన్ అసోసియేషన్ అవార్డు, నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ ఉమెన్ డెవలప్మెంట్ వారి అవార్డు, లేడీ లెజెండ్ లైఫ్ అచీవ్మెంట్ అవార్డ్ వంటి అనేక అవార్డులు వీరిని వరించాయి. వీరు 'వసుమతి మాధవ సాహిత్య సేవ సంస్థ' ను స్థాపించి శ్రీమతి వేదవతి, కే.బి. లక్ష్మి, విహారి, శిలా వీర్రాజు మొదలగు ప్రసిద్ధ సాహితీవేత్తలకు అవార్డులను ప్రధానం చేశారు.

★★★

## 4. పొందికైన అక్షరలక్ష్మి - పోలాప్రగడ రాజ్యలక్ష్మి

వీరు ప్రముఖ కథా/ నవలా రచయిత్రిగా సుపరిచితులు. వీరి భర్త ప్రముఖ రచయిత పోలాప్రగడ సత్యనారాయణమూర్తి గారు. ఆక్స్ఫర్డ్ విశ్వవిద్యాలయం ప్రచురించిన కవితా సంపుటిలో వీరి కవితలు అచ్చయ్యాయి. వీరు కథారచనలపై నాగార్జున విశ్వవిద్యాలయంలో ఎమ్.ఫిల్ చేసారు. వ్యక్తిత్వము - సాహిత్యము పై ఆంధ్ర విశ్వవిద్యాలయం పి.హెచ్.డి చేసారు. వీరి రెల్లుపొదలు నవల హిందీ అనువాదంపై ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎమ్.ఫిల్ స్థాయిలో పరిశోధనలు జరిగాయి. సఖ్యసాహితికి వైస్ ప్రెసిడెంటుగా, ఆంధ్ర మహిళాసభ ట్రస్ట్ బోర్డు సభ్యురాలిగా సేవలను అందిస్తున్నారు. వీరి కథలు, నవలలు, కవితలు కొన్ని ఇంగ్లీషు, హిందీ భాషలలో అనువదించబడ్డాయి. 11 నవలలు, 1 కవితా సంపుటి, 5 కథాసంపుటాలు: 4 వ్యాస సంపుటులు, కనుపర్తి వరలక్ష్మమ్మ పై మోనోలాగ్ వంటి అనేక రచనలు చేశారు. **సత్కారాలూ పురస్కారాలు:** 1971 - ఆంధ్రజ్యోతి కథల పోటీలో బహుమతి మొదలుకొని తిక్కవరపు సుదర్శనమ్మ అవార్డు, ఉన్నవ లక్ష్మీనారాయణ అవార్డు, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం చే ఉత్తమ రచయిత్రి పురస్కారం మద్రాసు తెలుగు అకాడెమీ వారి సాహిత్య పురస్కారం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారి సాహిత్య పురస్కారం, సుశీలా నారాయణరెడ్డి అవార్డు వంటి అనేక అవార్డులను తన సొంతం చేసుకుని భావితరం రచయిత్రులకు స్ఫూర్తిగా నిలిచారు.

★★★

## 5. ఆధ్యాత్మిక విజ్ఞాన లక్ష్మి – అన్నంగి వెంకటశేషలక్ష్మి

మామూలుగా అదంరం సరస్వతి దగ్గరకు వెళ్తాము. కానీ వీరిని మాత్రం సరస్వతి తనకు తానుగా వరించింది అని చెప్పాలి. అలకపాన్పుపై లక్ష్మిని కోరే అల్లుడు తన భార్యకు విద్యను సంగీతాన్ని నేర్పించమని కోరటం విడ్డూరంగా ఉంది కదూ.. స్వతహాగా విద్యాధికుడైన వీరి భర్త అదే కోరారు. ఆప్రోత్సాహమే వీరిని అమ్మ, అతిథి, అభ్యాగతి వంటి 10కి పైన వ్యాసాలు, గీతా జ్యోతి తరంగిణి, వేద విజ్ఞాన ఋషుల చరిత్ర–ప్రతిభ వంటి 14 రచనలు చేసేలా ప్రోత్సహించాయి. వీరి రచనలలో ఎక్కువగా అందరూ ఆచరించవలసిన ఆరోగ్య సూత్రాలు, పిల్లల పెంపకము, సామాజిక, సాంఘిక సంగతులు, ఆధ్యాత్మిక అంశాలు, సూక్తులు నీతులు, నిత్య సత్యాలు చోటు చేసుకుంటాయి. రచనలే కాక వీరు సంఘమిత్ర ఓల్డ్ ఏజ్ హోమ్‌కు ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా ఉన్నారు, అనేక సంస్థల తరపున పేదవారికి, అవసరమైన వారికి దానాలు, ధర్మాలు చేస్తూ సేవారత్న బిరుదును అందుకున్నారు. 2019లో పండిట్ జవహర్లాల్ నెహ్రూ జాతీయ అవార్డును అందుకున్నారు. తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ వారి లైఫ్ టైం అచీవ్‌మెంట్ అవార్డు, హృదయ భారతి సంస్థ నుండి సాహితీరత్న, కమలాకర లలిత భారతి నుండి ఆధ్యాత్మిక రచయిత్రి ఇలా అనేకానేక అవార్డులను కైవసం చేసుకున్నారు.

★★★

## 6. విద్యా వికాసాల పట్టు – డాక్టర్ సుశీల బట్టు

సికింద్రాబాద్‌లోని కస్తూర్బా మహిళా కళాశాల ప్రిన్సిపల్‌గా వీరు పని చేశారు దేవి భాగవతం – దేవి తత్వం అంశం పై Ph.D. చేసారు. వీరు 1963 నుండి 1999 వరకు సాహిత్య రచనలు, ఆధ్యాత్మిక భావస్ఫూరక వ్యాసాలు, వేద కాలంనాటి విదుషీ మణులు, దేవి ఉపాసన మొదలైన రచనలు చేసారు. పూణే భండార్కర్ ఓరియంటల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్‌లో వీరు సమర్పించిన అనేక పరిశోధనా పత్రాలు .. ఉత్తమ పరిశోధనలు గా ప్రచురణకు స్వీకరించ బడ్డాయి. బడుగు బలహీన వర్గాలకు చెందిన మహిళల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారు. ఆకాశవాణిలో సూక్తిముక్తావళితోపాటూ అనేక అంశాలపై ప్రసంగాలు, దూరదర్శన్‌లో టీవీ సీరియల్స్‌కు, కేంద్ర ఫిల్మ్ సెన్సార్ boardకు సభ్యురాలిగా ఉన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం లో తెలుగు విద్యార్థులకు పర్యవేక్షణ ఎంతో నిబద్ధతతో పనిచేశారు. **పొందిన పురస్కారాలు:** రాష్ట్ర ప్రభుత్వం వారిచే ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం, జాతీయ సమగ్రత పురస్కారం.. వీరు నందీ అవార్డుల కమిటీ జ్యూరీ మెంబర్‌గా వరుసగా రెండుసార్లు బంగారు నందులు అందుకున్నారు. 2020లో చైతన్య కళా స్రవంతి వారి ద్వారా స్వర్ణ కంకణంతోపాటు ఉగాది పురస్కారం, 2021లో సర్ సీ వీ రామన్ సాహిత్య సంస్థ ద్వారా ఆధ్యాత్మిక వేత్త పురస్కారం అందుకున్నాను. B.Ed. విద్యార్థినిగా 1972లో వ్యాస రచన వక్తృత్వ పోటీల్లో మూడుసార్లు ప్రథమ బహుమతి సాధించినందుకు కాలనీ వాసులు చేసిన సన్మానం మరువలేనిదంటారు. 'ముదితలు నేర్వగ రాని విద్యగలదే ముద్దార నేర్పించినన్' అన్న సూక్తిని సార్థకం చేసుకోవాలని చెప్తారు

★★★

## 7. విజ్ఞాన సాహితీ హారతి  – డా. బి. విజయభారతి

వీరు కళాప్రపూర్ణ, పద్మభూషణ్ బోయి భీమన్న, నాగరత్నమ్మ దంపతుల ప్రథమ సంతానం. వీరు పౌరహక్కుల ఉద్యమాలలో నాలుగు దశాబ్దాలపాటు కీలక పాత్ర వహించిన బొజ్జతారకం గారి సతీమణి. వీరు నిజామాబాద్ మహిళా కళాశాలలో అధ్యాపకురాలిగా, వైస్ ప్రిన్సిపాల్‌గా పనిచేశారు. 1978 నుండి హైదరాబాదులోని తెలుగు అకాడమీ రీసెర్చ్ ఆఫీసర్‌గా డిప్యూటీ డైరెక్టర్‌గా సేవలుగా అందించారు. 1999 నవంబర్‌లో ఇన్చార్జ్ డైరెక్టర్‌గా పదవీ విరమణ చేశారు. డిప్యూటీ డైరెక్టర్ (పబ్లికేషన్స్)గా ఉన్న సమయంలో రాష్ట్రస్థాయిలో ఇంటర్ పాఠ్య పుస్తకాలను ఇంగ్లీషు మాధ్యమంలో రాయించే ప్రయత్నానికి అంకురార్పణ జరిగింది. అకాడమీ ప్రచురించిన తెలుగు సాహిత్యకోశం ప్రాచీన యుగం, ఆధునిక యుగం సంపుటాలకు సంపాదకత్వం వహించారు. వీరు కేంద్ర సాహిత్య అకాడమీ తెలుగు సలహా సంఘ సభ్యురాలుగా పనిచేశారు. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం, నాగార్జున విశ్వవిద్యాలయం వీరికి విశిష్ట మహిళా పురస్కారాన్ని ఇచ్చి గౌరవించారు. వీరు బాబాసాహెబ్ డా. అంబేద్కర్ జీవిత చరిత్ర, మహాత్మ జ్యోతిరావు పూలే జీవిత చరిత్ర (అనువాదం), సత్య హరిశ్చంద్రుడు, దశావతారాలు,షట్ చక్రవర్తులు మొదలగు అమూల్యమైన పది రచనలు సాహితీ లోకానికి అందించారు.

★★★

## 8. సైరస్‌తో సాహితీ సైరన్ మోగించిన జ్ఞాత  – ఎల్ సీత

వీరు గత 60 సంవత్సరాలుగా ఢిల్లీలో ఉంటున్నాను. తన జీవితములో ఎదురయిన చేదు అనుభవాలు ఎన్నో పాఠాలు నేర్పాయి అంటారు. వీరు చిన్నతనంలోనే భర్తను కోల్పోయి, చదువు లేక, భాష రాక, దేశ రాజధానిలో అష్టకష్టాలు పడ్డారు. వాటికి ఎదురేగి పై చదువులు చదువుకుని మంచి హోదాలో ఉద్యోగము చేసి రిటైర్ అయ్యారు సీత గారు. రిటైర్ అయిన తరువాత తనలాగా కష్టపడిన స్త్రీలకు ఏదో రకంగా సహాయ పడాలనే ఉద్దేశంతో సైరస్ అనే సంస్థ స్థాపించి తద్వారా మహిళలకు, పిల్లలకు వయో వృద్ధులకు చేతనయిన రీతిలో ఆరోగ్య పరంగా, విద్యాపరంగా అనేక సహాయ సహకారాలు అందిస్తున్నారు. సంస్థకు ఎటువంటి ఆర్థిక సహాయము లేకపోయినా మొక్కవోని ధైర్యంతో కేవలం తన పెన్షన్ పైనే సంస్థను పోషిస్తున్నారు. తెలుగు భాష మీద మక్కువతో జీవితంలో నిత్యం స్త్రీలు ఎదుర్కొంటున్న సమస్యలని ఆధారముగా తీసుకుని కథలు వ్రాస్తూ తగిన పరిష్కార మార్గాలను సూచిస్తూ సమాజానికి ముఖ్యంగా మహిళలకు ఉపయుక్తమైన రచనలు చేశారు. కష్టాలు కలకాలం వుండవు. చీకటి తరువాత తప్పకుండా వెలుగు ఉంటుంది అంటారు వీరు.

★★★

## 9. వివిధ వైవిధ్య రచనా శిల్ప కుమారి – డాక్టర్ కె.వి కృష్ణకుమారి

తెనాలి రామకృష్ణ కవి వంశాంకురమైన కృష్ణకుమారి గారు తన తండ్రి వారసత్వంగా వైద్య వృత్తిని, తల్లి గారి వారసత్వంగా ఆధ్యాత్మిక స్ఫూర్తిని, కృష్ణ భక్తిని చేపట్టారు. మానసిక, శారీరక, వ్యక్తిగత, వైద్య పరమైన సమస్యలను పత్రికల ద్వారా పరోక్షంగానూ, ప్రత్యక్షంగానూ పరిష్కరిస్తూ ఆధ్యాత్మిక భక్తి ప్రవచనాల ద్వారా దేశ విదేశాలలోని అభిమానులను భక్తులను ప్రభావితం చేస్తూ వారి హృదయాలలో సుస్థిర స్థానాన్ని సొంతం చేసుకున్నారు. వీరు తన పది సంవత్సరాల వయసులోనే 'భలే పెళ్లి' నాటకంతో రచన వ్యాసంగాన్ని ప్రారంభించారు. మానవత్వం గల డాక్టర్‌గా, అభిమానుల నాడీ తెలిసిన రచయిత్రిగా, ఆధ్యాత్మికవేత్తగా, అవిశ్రాంత సాహితీ సామాజిక సేవలు అందిస్తున్నారు. వీరు రచించిన 'భద్రా కళ్యాణం' దేశ విదేశాలలో జైత్రయాత్రను సాగిస్తూ 37వ ముద్రణలోకి అడుగుపెట్టబోతోంది. ఎన్నో జాతీయ, అంతర్జాతీయ పురస్కారాలను లబ్ద ప్రతిష్టులైన ఎందరో సాహితీ శ్రేష్టుల నుండి అందుకున్నారు. సాహితీ జీవిత రజతోత్సవ, స్వర్ణోత్సవ, పురస్కారాలను ప్రతిష్టాత్మకమైన అక్కినేని పురస్కారాన్ని, లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డుతో స్వర్ణ కంకణాన్ని, సుశీల నారాయణరెడ్డి పురస్కారాన్ని, ప్రభుత్వ పెద్దలచే మన సన్మానాన్ని అందుకున్నారు. వీరు రచించిన 'నిరుపమాన త్యాగధనుడు నీలం' గ్రంథావిష్కరణ సభలో భారత రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నారు మన ఆత్మీయ నేస్తం కృష్ణక్క.

★★★

## 10. అనేక నవలల జయప్రభ – డా. పెళ్ళకూరి జయప్రద

తన 14వ ఏటనే రచనలు ఆరంభించారు ఈ గైనికాలజిస్ట్. వీరు మొత్తం 37 పుస్తకాలు రచించారు. అందులో 12 నవలలు, 15 కథా సంపుటాలు, 3 కవితా సంపుటాలు, 3 వ్యాస సంపుటాలు, ఒక దీర్ఘ కవిత కావ్యం, ఒక నానీల సంపుటి, ఒక రెక్కల సంపుటి, ఒక స్వర్ణోత్సవ సంచిక ఉన్నాయి. వీరు యాత్రా సాహిత్యం, రేడియో టాక్స్, మీడియా టాక్స్ మరియు టీవీ ప్రోగ్రామ్స్ అనేకం చేశారు. వీరి సాహిత్యం మీద ఇప్పటివరకు ఐదుగురు పి.హెచ్.డి, ఏం. ఫిల్ చేశారు. వీరు దివ్యాంగులకు, వృద్ధులకు వైద్య, ఆర్థిక సహాయాలు చేస్తుంటారు. దివ్యాంగుల కోసం లైబ్రరీని కట్టించారు. ప్రతి ఏటా ఉత్తమ నానీల పుస్తకానికి, ఉత్తమ నవలకు అవార్డు ఇచ్చి రచయితలను ప్రోత్సహిస్తుంటారు. వీరు పొందిన పురస్కారాలు డాక్టర్ అవార్డులు : 4 సాహితీ అవార్డులు : 46, ఇంకా ఎన్నో కథలకు, కవితలకు నవలలకు, బహుమతులు అందుకున్నారు. 'ఆటా' మహాసభలలో తెలుగు కవిత మీద తన ప్రసంగానికి ఉండేలు మాలకొండా రెడ్డి చేతుల మీదుగా సన్మానం పొందటం. రవీంద్రభారతి సాహితీ స్వర్ణోత్సవ సంబరాలలో డా. సినారే గారి చేతుల మీదుగా సత్కారం పొందటం తన జీవితంలో గొప్ప సందర్భాలుగా గుర్తు చేసుకుంటారు. మంచి రచనలు చేయాలంటే పుస్తకాల్ని, సమాజాన్నీ చదవాలి అంటారు ఈ రచయిత్రి.

★★★

## 11. రసాయన శాస్త్రాల పొదరింటి - డా. కృష్ణకుమారి చాగంటి

వీరు సింగరేణి డిగ్రీ కళాశాల కొత్తగూడెం, రసాయన శాస్త్ర ఆచార్యులు, శాఖాధిపతి. 36 సంవత్సరాల సర్వీసు అనంతరం పదవీ విరమణ చేసి ఉపన్యాసకురాలుగా, పరిశోధకురాలుగా, రచయిత్రి, కవయిత్రి,అనువాదకురాలు, యు ట్యూబర్గా తన ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారు. వీరు లోహ జగత్తు, వైజ్ఞానిక జగత్తు, మేధో మహిళ,రసాయన జగత్తు, మూర్తిమంతమాయె మూలకమ్ము-(అటవెలది పద్యరీతిలో రసాయన మూలకాల పరిచయం) వంటి సైన్స్‌కు సంబంధించిన పుస్తకాలు, భారతీయ సాహిత్య నిర్మాతలు- చాగంటి సోమయాజులు ఇంటర్ మీడియేట్ పాఠ్య పుస్తకం English, తెలుగు, 'జాతీయ జీవిత చరిత్రలు - శ్రీనివాస రామానుజన్- అనువాదం ఇలా పలు రచనలు చేశారు వీరు 15 సంవత్సరాల నుండి భారత ప్రభుత్వపు విజ్ఞాన ప్రసార్ వారి రేడియో ఎపిసోడ్లకు, ద్విభాష మాసపత్రికకు నాటకాలను, వ్యాసాలను అందిస్తున్నారు. వీరు తన రచనలకుగాను ఇండియన్ కెమికల్ సొసైటి, కలకత్తా వారి సర్వోత్తమ పరిశోధనా పత్ర పురస్కారము, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, హైదరాబాద్ - సర్వోత్తమ అధ్యాపక పురస్కారము ఇండియన్ సైన్స్ రైటర్స్ అసోసియేషన్ వారి సర్వోత్తమ పత్ర సమర్పణ పురస్కారం. జమ్మి శకుంతల పురస్కారం అందుకున్నారు. వీరు రచించిన సైన్స్ ఇన్ డైలీ లైఫ్ పుస్తకాన్ని ప్రచురించి, ఆవిష్కరించిన సందర్భంలో విశిష్టులైన వైజ్ఞానికులు కనపరచిన గౌరవ,ఆదరాభిమానాలు ఎన్నటికీ మరువ లేనివి అంటారు. చేస్తున్న పని పట్ల అంకిత భావం వుండాలి. తల్లి తండ్రుల పట్ల, మాతృభాష పట్ల గౌరవ,ఆదరాభిమానాలు కలిగి వుండాలి. ఫాషన్లకు ప్రభావితం కాకుండా తమ వ్యక్తిత్వాన్ని నిలబెట్టుకోవాలి. అని వీరు సందేశం ఇస్తున్నారు.

★★★

## 12. శిలా పుష్పాల కథల దీవి - సి. ఉమాదేవి

ఎం.ఏ, బి.యిడి వైజాగ్, హైదరాబాద్‌లలో పూర్తి చేసిన ఉమాదేవి గారి జన్మస్థలం మదనపల్లి. తల్లి తండ్రులు బి. నారాయణరెడ్డి, సరస్వతి దేవి గార్లు, భర్త: డా. సి. ఈశ్వర్ రెడ్డి, ప్రొఫెసర్. 1999 వరకు ఫౌండర్ మరియు ప్రిన్సిపాల్‌గా శ్రీనగర్ విద్యా నికేతన్‌లో ఉండి తదనంతరం పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ లెక్చరర్‌గా పని చేసారు. **వీరి రచనలు :** చిన్ని గుండె చప్పుళ్ళు, మాటే మంత్రం, శిలా పుష్పాలు, కేర్ టేకర్, సాగర కెరటాలు నవలలు, మంచి మాట మంచి బాట, పలు రచనల పై సమీక్షలు, అమ్మంటే, ఉమాదేవి కథలు, ఏ కథలో ఏముందో వంటి పలు పుస్తకాలు వీరి కలం నుండి జాలువారాయి. మీరు రాసిన మూడు కవితలకు అవార్డులు వచ్చాయి. లేఖిని వారి నుండి మాతృదేవోభవ పురస్కారం, డా. అమృతలత పురస్కారం, వీరిని వరించాయి. తనదైన ప్రత్యేక కథా రచనతో కొనసాగుతున్నారు ఉమాదేవి గారు.

★★★

## 13. బాలల మేటి బాటమ్మ - డా. కొల్లూరు స్వరాజ్యం వెంకటరమణమ్మ

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన రోజే వీరు జన్మించారు. వీరు రచయిత్రి, కవయిత్రి ముఖ్యంగా బాలబాట బాలల మాసపత్రిక సంపాదకురాలిగా, ప్రచురణ కర్తగా సుపరిచితులు. 36 సం.లు ఉపాధ్యాయురాలిగా వృత్తి ధర్మాన్ని నిర్వర్తించారు. బాల సాహిత్యంలో విశేష కృషి చేస్తూ పిల్లల కోసం వివిధ ప్రక్రియల్లో 25 పుస్తకాలను ప్రచురించారు. ప్రౌఢ సాహిత్యంలో 5 పుస్తకాలను, భక్తి సాహిత్యంలో 10 పుస్తకాలను కూడా ప్రచురించి సాహిత్య కృషి చేస్తున్నారు. ఈమె కృషిని గుర్తించి పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం వారు బాలసాహిత్య పురస్కారాన్ని అందించారు. ఉత్తమ ఉపాధ్యాయురాలిగా, డివోషన్ ఇన్ డ్యూటీ, బాల సేవిక బిరుదులతో భారతీయ రైల్వే ద్వారా పురస్కారాలను 1989, 98, 99 సంవత్సరాలలో అందుకున్నారు. అంతేకాకుండా.. భారత మహిళా శిరోమణి, సాహిత్య రత్న, సాహితీసుధ బాల వికాసిని, తెలుగు భాషా భూషణ్, బాలప్రియ మొదలైన ఎన్నో బిరుదులను పొందారు. వీరు వేసవి శిక్షణ శిబిరాలను నిర్వహిస్తుంటారు. 'కథారథం' పేరుతో విద్యార్థులను కథా రచనలు చేసే విధంగా ప్రోత్సహిస్తూ వారిచే కథలు, గేయాలు రాయించి 4 సంకలనాలను వెలువరించారు. ఆజాదీకా అమృతోత్సవ్ సందర్భంగా 75 మంది బాలసాహితీవేత్తలు రచించిన 75 కథలను ఒక సంకలనంగా తీసి, అందులోని ప్రతి కథకు విద్యార్థుల చేతనే చిత్రాలను వేయించారు. మాతృభాష కొరకు, బాలల్లో సాహిత్య సృజన కొరకు వీరు చేసే కృషి అనిర్వచనీయం.

★★★

## 14. విశిష్ట కథల హస్త లాఘవ - డా. లక్ష్మీ రాఘవ

వీరిది 30 సంవత్సరాల ఉద్యోగపర్వం. హైదరాబాదు వనిత మహా విద్యాలయ కాలేజీ నందు జువాలజీ రీడర్ గా పదవీ విరమణ చేశారు. వీరి మొదటి కథ 1966లో ఆంధ్ర సచిత్ర వార పత్రికలో ప్రచురితమైంది. ఇప్పటి వరకు ఏడు కథా సంపుటాలు, ఒక స్మారక సంచిక, ఒక దేవాలయ చరిత్ర ప్రచురణ చేశారు. **పురస్కారాలు :** వీరు రచించిన రెండు కథా సంపుటాలకు కుప్పం రెడ్డెమ్మ పురస్కారాలు వరించాయి. వీరికి ప్రపంచ తెలుగు మహాసభ లలో గుర్తింపు లభించింది. రచన 'కథా పీఠం' పురస్కారం, నెమలీక నెలవంకవారి 'కలహంస కథా పురస్కారం', కెనడా తెలుగుతల్లి, రైతు బంధు, మలిసెట్టి సీతారాం, రంజని నందివాడ భీమారావు పురస్కారాలు, నవ తెలుగు తేజం వారి 'నాయని కృష్ణ కుమారి పురస్కారం'ఉగాది 2022లో అందుకున్నారు. కథల పోటీలకు న్యాయ నిర్ణేతగా వ్యవహరించడం సాహిత్యపు అనుభవంగా చెబుతారు. రచనలే కాకుండా ఆర్టిస్టుగా "wealth out of waste" అని వ్యర్థ పదార్థాలతో వివిధ ఆకృతులు చేసి ఎక్సిబిషన్స్ నిర్వహించడంతో "హస్తకళల విదుషీమణి"గా అభివర్ణించబడ్డారు. సాహిత్యంలో చిన్న కథల ద్వారా పెద్ద సందేశాన్నిస్తూ సమాజంలో మార్పు తేవచ్చని వీరి ప్రగాఢ నమ్మకం.

★★★

## 15. నడిచే యాత్రాదర్శన మార్గదర్శి - పి.ఎస్.ఎమ్ లక్ష్మి

వీరు సీనియర్ ఎకౌంట్స్ ఆఫీసర్‌గా కేంద్ర ప్రభుత్వ కార్యాలయంలో పనిచేశారు. వీరి రచనా వ్యాసంగంలో 30 పైగా కథలు, 10 వ్యాసాలు ప్రముఖ మాసపత్రికలలో ప్రచురించబడ్డాయి. వీరు రిటైరయిన తర్వాత యాత్రాసాహిత్యం మీద ఆసక్తితో వివిధ పత్రికలకు 800కు పైగా వ్యాసాలు వ్రాసారు. ప్రాంతాలవారీగా 14 పుస్తకాలను వెలువరించారు. ప్రచురించవలసినవి ఇంకా ఆరు వున్నాయి. బాల సాహిత్యంపై అభిరుచితో 60 పైన కథలు రచించారు. కొన్ని కథలు ఇంగ్లీషులోకి అనువదించబడ్డాయి. ఒక కథ హిందీలోకి అనువదించబడి భారత కథామాలా వారి '21 శ్రేష్ట బాలమన్ కీ కహానియా', తెలంగాణా సంకలనంలో ప్రచురించబడింది. వీరు ఆరు నాటికలు, రెండు హాస్య నాటకాలు రచించారు. వీరు రాసిన ఒక నాటిక దూరదర్శన్‌లో కూడా ప్రసారమయింది. ప్రస్తుతం వీరు పురాణ కథలు శీర్షికతో అచ్చంగా తెలుగు ఆన్ లైన్ మేగజైన్‌లో బసవ పురాణంలో కథలు, హిందూ ధర్మం మాస పత్రికలో ఆలయాల గురించి రాస్తున్నారు. పిల్లల కోసం శతక పద్యాలతో, కథలతో, యాత్రా స్థలాలతో బ్లాగులు కూడా నిర్వహించారు. వీరు ప్రతిలిపి వారి కథా భారతి పురస్కారం, లేఖిని వారి మాతృదేవోభవ పురస్కారాన్ని అందుకున్నారు.

★★★

## 16. విద్యా రంగాలలో విరాజిల్లిన పలు పట్టాల పంట - డా. హేమలతాదేవి ఆచంట

భర్త పిల్లల బాధ్యత వివాహమైన ప్రతి ఒక్క స్త్రీకి ఉంటుంది కానీ వీరితో పాటు 12 సం.లపాటు వృద్ధ అత్తగారిని, ఆడపడుచు పిల్ల లనికూడా చూసుకుంటూ ఉన్నత చదువులు అభ్యసించడం అంటే మాటలు కాదు. తల్లినే తనరోల్ మోడల్‌గా భావించే హేమలతాదేవిగారు పెళ్లి టైంకి బి.ఇడి. పాసైయ్యారు. కుటుంబ బాధ్యతలు చేపట్టాక హేమ గారు స్కూల్ కివెళ్లకుండా ప్రైవేటుగా పరీక్షలు రాసి పాసైనారు. టెక్కలి ప్రైమరీ స్కూల్ టీచర్‌గా పనిచేశారు. ఉత్కళ్ యూనివర్సిటీలో ఎం.ఏ. చేశారు. ఎం.ఫిల్. పి.హెచ్.డి కోసం ఉస్మానియా యూనివర్సిటీకి వెళ్ళారు. బాబూ జగజీవన్ కాలేజీ లెక్చరర్‌గా పని చేస్తూ సోషల్ వర్క్ చేసేవారు. తర్వాత జర్నలిజం, మాస్ కమ్యూనికేషన్స్‌లో పీజీ డిప్లమా చేశారు. బేగంపేట మహిళా ప్రభుత్వ కళాశాలలో జర్నలిజం హెడ్ అఫ్ ది డిపార్ట్‌మెంట్‌గా రిటైర్ అ య్యారు. ఎంతోమందికి స్ఫూర్తి నిచ్చిన హేమలతగారు, తన స్టూడెంట్స్ మంచి పొజిషన్‌లోకి రావడానికి కృషి చేశారు. రిటైర్‌మెంట్ తర్వాత 'తరుణి గురుకుల్' అనే కాన్సెప్ట్ స్కూల్ పెట్టి వందల మంది పిల్లలకి నేటికి చదువు చెప్పిస్తున్నారు. ఈ పిల్లలందరూ చంపాపేట గ్రామంలోని బీద పిల్లలు. సాయంత్రం పూట ట్యూషన్లు చెబుతూ, వారందరిని స్కూళ్లలో చేర్చి, ఫీజులు కట్టి, వాళ్ళకు కావలసినపుస్తకాలు స్టేషనరీ ఇచ్చి చదివిస్తున్నారు. వారి తల్లులకి టైలరింగ్ క్లాసులు పెట్టి ఎంతోమంది మంచి టైలర్‌లను తయారు చే శారు. తల్లులను కూడా చదువుకోమని ప్రోత్సహించి వారితో హిందీ పరీక్షలు, ఓపెన్ డిగ్రీ పరీక్షలు రాయించి కొత్త ఉపాధిలోకి వెళ్లేటట్లు చేశారు. 75 ఏళ్ల వయసులో కూడా ఇప్పటికీ తరుణి డైరెక్టర్‌గా ఎన్నో విధులు నిర్వహిస్తూ స్త్రీలందరికీ ఆదర్శంగా ఉన్నారు.

★★★

## 17. హిందీ, తెలుగు ఉభయ భాషా ప్రతిబింబ - మాణిక్యంబ మణి

వీరు ఉస్మానియా విశ్వవిద్యాలయం హిందీ శాఖకు అధ్యక్షులుగా ఆచార్యులుగా పనిచేశారు హిందీ తెలుగు భాషలలో విస్తృత రచనలు చేశారు. **వీరి హిందీ రచనలు :** 1) మహాదేవి కే కావ్య మే బింబ విధాన్ (రెండు సార్లు ప్రచురణ), 2) స్త్రీ విమర్శ : భారతీయ నవజాగరణ కాల్ ( హిందీ - తెలుగు సాహిత్య తులనాత్మక అధ్యయనం, 3) ఆధునిక నాటక్ కే వివిధ ఆయామ్ (హిందీ తెలుగు నాటకాల తులనాత్మక అధ్యయనం) 4,స్త్రీ వాద్ :ఓల్గా కా సాహిత్య 5) యుగ నిర్మాత సాహిత్యకార్ చిలకమర్తి లక్ష్మీ నరసింహం (కేంద్ర సాహిత్య అకాడమీ కి హిందీలో) మరికొన్ని పుస్తకాలు, పరిశోధనా వ్యాసాలు రాశారు. వీరి హిందీ అనువాదాలలో జలగీత్ ఉత్తమ అనువాద పురస్కారం పొందింది. హిందీ నుండి తెలుగు అనువాదాలు : 3 సంకలనాలు, కవితానువాదాలు, గద్యానువాదాలు. **పురస్కారాలు :** న్యూయార్క్, యు, ఎస్ వారిచే విశ్వ హిందీ సన్మాన్, న్యూఢిల్లీ వారిచే గంగా శరణ్ సింగ్ పురస్కార్, హిందీతరభాషీ - హిందీ రచనాకార్ పురస్కార్ సాహిత్య సేతు సమ్మాన్, ఇంకా ఉత్తమ అనువాద పురస్కారం వంటి అనేక పురస్కారాలు గుర్తింపులు పొందారు. సాహితీ సాధన చేసేవారు మానవత్వపు విలువలతో కూడిన అర్థవంతమైన జీవితాన్ని సాగించాలని సందేశం ఇచ్చారు.

★★★

## 18. శతాధిక కథా లక్ష్మి - జి.ఎస్. లక్ష్మి

వీరు హైదరాబాద్ నివాసి. వీరు రాసిన పుస్తకాలు - ఒక ఇల్లాలి కథ అనే నవల, కథా సంపుటాలు.. అతను - ఆమె - కాలం, ఆమ్మే కావాలి, ఇంటింటి కొక పూవు, జి.యస్.హాస్యకథలు వంటి 100కు పైగా కథలను రచించారు. అన్ని రూపాలూ రూపాయే, ఈ ప్రేమలింతే ఈ రెంటిని ఈ బుక్స్ తీసుకువచ్చారు. వీరు లలితా మహిళామండలి ప్రెసిడెంట్‌గా గత ముప్ఫైయేళ్ళ నుండి సమాజసేవ చేస్తున్నారు. వీరు అందుకున్న పురస్కారాలు - "అతను - ఆమె - కాలం" కథాసంపుటికి గోవిందరాజు సీతాదేవి అవార్డు, లేఖిని సంస్థనుండి మాతృదేవోభవ పురస్కారం, వాకాటి పాండురంగారావు స్మారక అవార్డు, రచన ఇంటింటి పత్రికనుండి మూడుసార్లు కథాపీఠం పురస్కారాలు ఇలా అన్నీ కలిపి పన్నెండు పురస్కారాలు సొంతం చేసుకున్నారు. అందరితో కలిసిమెలిసి ఉండడం కంటే గొప్ప సందర్భం ఏముంటుంది అంటూ నిర్మలమైన చిరునవ్వును చిందిస్తారు.

★★★

## 19. విద్యా సాహితీ రంగాల అద్భుత ప్రతిభాలత - డా.అమృతలత

డాక్టర్ అమృతలత గారు రచయిత్రి కవయిత్రి సాహిత్య సేవకురాలు విద్యావేత్త మరియు పారిశ్రామికవేత్త కూడా.. **వీరి రచనలు:** సృష్టిలో తీయనిది( నవల), స్పందన (కథా సంపుటి), అమృత వర్షిణి (ఎడిటోరియల్స్) ,గోడలకే ప్రాణముంటే ..(నాటికల సంపుటి), చుక్కల లోకం చుట్టొద్దాం ! (పిల్లల నాటికల సంపుటి), ఓటెందుకు? (స్కెచెస్), I'm busy! (playlets for

children) నా ఏకాంత బృందగానం (సచిత్ర స్వీయ చరిత్ర) పై పుస్తకాల్లో 'నా ఏకాంత బృందగానం' తప్ప అన్ని పుస్తకాలూ ఇంగ్లీష్‌లోకి అనువదించబడ్డాయి. 'ఓటెందుకు?' హిందీలోకి కూడా అనువదించబడింది. 'అమృత్ కిరణ్' పక్ష పత్రిక పబ్లిషర్ & ఎడిటర్‌గా బాధ్యతలు నిర్వహించారు. గత పది సంవత్సరాలుగా అమృతలత అవార్డ్‌లనీ, అపురూప అవార్డ్స్, ప్రధానం చేస్తున్నారు. **పురస్కారాలు :** 1996లో భరతమని యాడ్స్ అకాడమీ శ్రీకాకుళం వారి నుండి ఆదర్శ వనిత అవార్డు, శ్రీ నారా చంద్రబాబునాయుడు గారిచే 'ద బెస్ట్ అవుట్ స్టాండింగ్ వుమన్ ఎంట్రప్రెన్యూర్ అవార్డు', 1999 లో జర్నలిస్ట్స్ ఫెడరేషన్ అఫ్ ఇండియా వారిచే డోయన్ అవార్డు, 2012 లో 'నిరంతర విద్య, వ్యక్తిత్వ వికాసం' విభాగంలో తెలుగు యూనివర్సిటీ వారి 'కీర్తి పురస్కారం', 'శ్రీపాద విజయలక్ష్మి జీవన సాఫల్య పురస్కారం' , 'శంకరాభరణం' అవార్డు, 2022లో 'నా ఏకాంత బృందగానం 'సచిత్ర స్వీయ' చరిత్ర పుస్తకానికి ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు శ్రీ చిన్న నాగయ్య గారి స్మారక పురస్కారం అందుకున్నారు. 2023లో సనాతన ధర్మ ఛారిటబుల్ ట్రస్ట్ వారి ' ప్రతిభాపురస్కారం ' సొంతం చేసుకున్నారు.

★★★

## 20. అనువాద వికాసాల హేమంత – డా. సి. వసంత

వీరు ఎన్నో అద్భుతమైన పుస్తకాలను తెలుగు నుండి హిందీకి, హిందీ నుండి తెలుగుకు అనువదించారు. **రచనలు :** వీరు హిందీ పరిశోధన గ్రంథం గీత్ కార్ నీరజ్, మహారాష్ట్రలో వచ్చిన కిలారి భూకంపం ఆధారంగా మృత్యులీల–జీవన హేల అనే హిందీ నవలతోపాటు, రేపటి వసంతం, విముక్త మొదలగు ఆరు రచనలు, కీ॥శే॥॥ గుడిపాటి వెంకటాచలం జీవిత చరిత్ర (రమణీ సే రమణాశ్రమం తక్ హిందీ రచన 1400 పేజీలను మూడు భాగాలుగా రాసారు. హిందీ నుండి తెలుగులోకి ఆడలేనురా గోపాల, అర్ధనారీశ్వరుడు మొదలగు 9 అనువాదాలను, తెలుగు నుండి హిందీలోకి, దేవాలయోం పర్ మిథున్ మూర్తియా క్యోం, వివాహ సంస్కార స్వరూప్ ఏవం వికాస్, పత్తర్ బోల్ ఉఠే తో, లోహార్‌గా ఆంగన్ వంటిగా 13 కథలను అనువదించారు. త్వరలో మరో 5 రచనలు రాబోతున్నాయి. వీరు అందుకున్న అవార్డులు, సన్మానాలు అనేక ఉన్నాయి. అంబేద్కర్ మరాఠ్ వాడ విశ్వవిద్యాలయం నుండి అనువాద పురస్కార్, ఔరంగాబాద్ హిందీ పరిషత్ నుండి, ఆచార్య ఆనంద ఋషి సాహిత్య పురస్కార్ ఆచార్య భీమసేన్ నిర్మల్ రాష్ట్రీయ పురస్కార్ (హైదరాబాద్) సుగుణ స్మృతి పురస్కార్ (హైదరాబాద్) మొదలగు పురస్కారాలను అందుకున్నారు తన స్వంత అనువాద రచనల ద్వారా సారస్వత సేవ చేస్తున్న వీరు "కలలు కనండి పండించుకోవడానికి ప్రయత్నించండి" 'అక్షర కాంతి' మనకు తోడు నీడగా ఉంటే మనసు మరుభూమిగా మారదు అని సందేశం ఇస్తున్నారు.

★★★

## 21. ఆపన్నుల ఆత్మీయ పరిమళ - డా. లక్కరాజు నిర్మల

డా. లక్కరాజు నిర్మల అంటే అందరికీ తెలియకపోవచ్చు. కానీ, ఆత్మీయ నిర్మల అంటే తెలియని వారుండరు. 45 సం.రాల ఆత్మీయ మహిళా మండలి ద్వారా, 30 సం.ల ఆత్మీయ మానసిక వికాస కేంద్ర స్థాపకురాలిగా ఎనలేని సేవతో ఆమె అందరికీ సుపరిచితురాలు. అధ్యాపకురాలిగా, మానసిక వికలాంగుల పాఠశాల డైరెక్టర్గా అనేక మందికి కౌన్సిలింగ్ చేస్తూ ఆధ్యాత్మిక, సామాజిక మరియు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. వీరు - త్రిపథ. సంఘర్షణ. ఎన్నికలలో ఆత్మ నివేదన. ప్రపుల్లోక్తి. నిర్మల సూక్తులు. వంటి పది పుస్తకాలను రచించారు. రెడ్ క్రాస్ సొసైటీకి హైదరాబాద్ డిస్ట్రిక్ట్ వైస్ చైర్మన్ ప్రస్తుతం సేవలు అందిస్తున్నారు. మరెన్నో సంస్థలకు వైస్ చైర్మన్గా, కమిటీ మెంబర్గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అవ్వ కేర్ ఫౌండేషన్ ద్వారా నిరంతరంగా మహిళలకు, బాలికలకు కౌన్సిలింగ్ ఇస్తున్నారు. ఆధ్యాత్మిక ఉపన్యాసకురాలుగా, మోటివేషన్ స్పీకర్గా ఎంతోమందిలో స్ఫూర్తి నింపుతున్నారు. 2013లో కీర్తి పురస్కారాన్ని అందుకున్నారు. 2021లో కవయిత్రిగా భారత సాహితీ రత్న పురస్కారాన్ని, డా. కెవి రమణాచారి గారి జీవిత సాఫల్య పురస్కారాన్ని, తెలంగాణ రాష్ట్ర సమితి విశిష్ట మహిళా పురస్కారాన్ని, వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ శతమహిళామణులతో 2019లో కోటి లలితా సహస్రనామ పారాయణం పురస్కారం ఇలా ఇంకా మరెన్నో మరెన్నో అవార్డులు మీరు కైవసం చేసుకున్నారు. రేపటి తరానికి మన సందేశాలే మార్గదర్శకాలు అవుతాయి. మన అనుభవాలను, సాహిత్య సేవను, సంఘ సేవను కథ, కవిత, వ్యాసం, పాట రూపంలో భావితరానికి అందించాల్సిన బాధ్యత మనకుంది అంటారు వీరు. నిర్విరామ సేవా దృక్పథంతో, మొక్కవోయి ఆత్మస్థైర్యంతో ప్రతి ఒక్కరిలో స్ఫూర్తిని నింపుతున్న ఆదర్శ మహిళ వీరు.

★★★

## 22. బోధన సిద్ధాంత గ్రంథాల ఉద్గతి - డా. విద్యావతి

వీరు తెలుగు శాఖాధ్యక్షురాలిగా రాజా బహదూర్ వెంకట్రామారెడ్డి మహిళా కళాశాల నుంచి పదవీ విరమణ పొందారు. వీరి పర్యవేక్షణలో ఆరుగురు పరిశోధక విద్యార్థులు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పట్టా పొందారు. ఉ.వి.వి., అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలకు డిగ్రీ మరియు పి.జి స్థాయిలో పాఠ్యాంశాల రచనానుభవం వీరికి కలదు. **వీరి ప్రచురణలు..** విజయనగర శాసనాలు- భాష సాహిత్య సాంస్కృతిక అంశాలు. (పిహెచ్.డి. సిద్ధాంత గ్రంథం), మాదిరెడ్డి సులోచన జీవితం రచనల పై మోనోగ్రాఫ్, మాది రెడ్డి సులోచన కథలు, తెలంగాణ భాష, సంస్కృతి, సాహిత్యం మరియు జానపద విజ్ఞానంలో పరిశోధన, విమర్శనాత్మక వ్యాసాలు అనేకం తెలుగు సంచికలలో పత్రికల్లో ప్రచురితమయ్యాయి. ప్రస్తుతం - "TELANGANA RETIRED COLLEGE TEACHERS ASSOCIATION" కు 'మహిళా కార్యదర్శి'గా నా బాధ్యతలు వహిస్తున్నారు. ఈ రోజు మనముందున్న సమాచార విప్లవ వ్యవస్థలు, భయంకరంగా వున్న రాజకీయ వ్యాపార వినియోగ సంస్కృతిలో యువతను కుటుంబాలను మన దేశాన్ని కాపాడుకునే బాధ్యత అమ్మలుగా అమ్మమ్మలుగా, ముఖ్యంగా చదువుకున్న తల్లులుగా మనపై చాలా వుంది" - అనే సందేశాన్ని మనకు అందిస్తున్నారు.

## 23. పుట్టేడు బాల సాహిత్య పురస్కారాల శ్రీలక్ష్మి - ఆకెళ్ళ వేంకట సుబ్బలక్ష్మి

బాల సాహిత్యానికి సంబంధించిన ఎటువంటి పోటీఫలితాలలోనైనా సరే.. తప్పక వినిపించే పేరు ఆకెళ్ళ వేంకట సుబ్బలక్ష్మి గారిది. వీరు కేంద్ర ప్రభుత్వ సంస్థ E.P. F.O. లో పనిచేసి అకౌంట్స్ ఆఫీసర్ (Retd) అయ్యారు. వీరు బాలసాహిత్యంలో 13, అందులో N.I.B.T. అనువాదాలు 2, ప్రౌఢ సాహిత్యం లో4, వయోజన విద్యకు సంబంధించినవి 2, కవితా సంకలనం 1 తీసుకువచ్చారు. వీరి రచనలు మొత్తం 20 పుస్తకాలు ప్రచురించబడినవి. వీరు రచించిన రెండుకథలు మహారాష్ట్ర టెక్స్ట్ బుక్స్‌లో 'లెసన్స్'గా తీసుకొనబడ్డాయి. కొన్ని కథలు తమిళం, కన్నడం, ఇంగ్లిష్, హిందీ భాషలలోనికి అనువదించబడినవి. సేవ్ ది చిల్డ్రన్, క్రై,బాలగోకులం సంస్థల ద్వారా, ఇంకా స్వయముగా బీద, పిల్లలకు ధనసహాయం చేయటం. కథా కార్యశాలలు పెట్టి, వాటి ద్వారా పిల్లలకు కథా రచనలో మెలకువలు నేర్పటం చేస్తుంటారు. పురస్కారాల విషయానికొస్తే ముఖ్యంగా 2020లో బాల సాహిత్యానికి గాను T.U. కీర్తి పురస్కారం పొందారు. భారత్ భాషా భూషణ్, సాహిత్యశ్రీ, సావిత్రిభాయ్ పూలే, ఊటుకూరి లక్ష్మి కాంతమ్మ, Dr. వేదగిరి రాంబాబు, మాడ భూషి రంగా చార్య పురస్కారం వంటివి మొత్తం 34 అవార్డు లు వీరు అందుకున్నారు.

★★★

## 24. పలు వ్యాసాలు కథల హృదయేశ్వరి - కమలాకర రాజేశ్వరి

వృత్తి వృత్తి ఉపాధ్యాయిని అయిన వీరు న్యూఢిల్లీ ఆంధ్ర ఎడ్యుకేషనల్ సొసైటీ పాఠశాలలకు తెలుగు కోఆర్డినేటర్‌గా పనిచేశారు. ప్రస్తుతం 'ఆంధ్రజ్యోతి' తమిళనాడు రిపోర్టర్‌గా సేవలు అందిస్తున్నారు. **రాసిన పుస్తకాలు:** 'తెలుగు భారతి' పాఠ్యపుస్తక సంపుటి (1 నుంచి 8వ తరగతి వరకు) అనువాదాలు: 'రింటూ అతని దిక్సూచి' పలు పేరున్న సంస్థలలో అనువాదకురాలిగా వీరు అనుభవం గడించారు. **వ్యాసాలు:** 1) 'ఆంధ్రజ్యోతి' దినపత్రికలో 'తరుణి' శీర్షికలో 170కి పైగా కథనాలు 2) 'ఆంధ్రజ్యోతి' దినపత్రికలో వివిధ అంశాలపై 50కి పైగా వ్యాసాలు 3) వివిధ వ్యాస సంపుటాలలో 10 వ్యాసాలు రాసారు. 5 కవితా సంపుటాలు, ఆల్ ఇండియా రేడియో లో 25 ప్రసంగాలు ఇచ్చారు. ఆంధ్రా ఎడ్యుకేషన్ సొసైటీ, వారి సంక్రాంతి వేడుకల్లో వ్యాఖ్యాత్రిగా వ్యవహరించడం.. ద్వారా సినారె, జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు, తనికెళ్ల భరణి, చాగంటి కోటేశ్వరరావు మొదలైన ప్రముఖులను కలిసే అవకాశం వీరికి లభించింది. ఢిల్లీలో గరికపాటి నరసింహారావు గారి అష్టావధానంలో పృచ్ఛకురాలిగా వ్యవహరించారు. TANA ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా విశిష్ట అతిథిగా ప్రసంగించారు. **పురస్కారాలు:** 1) 2015లో బతుకమ్మ పండుగ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం సంయుక్త నిర్వహణలో జరిగిన రచయిత్రుల సమ్మేళనంలో సత్కారం 2) 'చెన్నపురి తెలుగువాణి' సంస్థ ద్వారా నాగభైరవ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం. భర్తతో Mr & Mrs Chennai పురస్కారం అందుకున్నారు. 'తెలుగు తల్లి' (కెనడా) వారు నిర్వహించిన ప్రపంచ తెలుగు వ్యాసరచన పోటీలో ప్రథమ బహుమతి పొందారు. ప్రతి ఒక్కరూ తమ వృత్తి పట్ల నిబద్ధత, చిత్తశుద్ధి, అంకిత భావంతో మెలగాలి అని సందేశాన్ని మీరు మనకు అందిస్తున్నారు.

## 25. ప్రాచీన కవయిత్రులపై కథన శిల్పి – డా. రంగికమల

తెలుగు భాషా సాహిత్యాలపై, ఆధ్యాత్మిక గ్రంథాలపై వీరు అద్భుతమైన ఉపన్యాసాలు ఇస్తుంటారు. ఎంఏ ఎంఫిల్ పిహెచ్.డి. చేసిన వీరు కరీంనగర్ ప్రభుత్వ మహిళా కళాశాలలో తన వృత్తిని మొదలుపెట్టి, హైదరాబాద్ ప్రభుత్వ బాబు జగజీవన్ రామ్ డిగ్రీ కళాశాలలో పిహెచ్ పర్యవేక్షకురాలిగా పదవి విరమణ చేశారు. **వీరి రచనలు :** విశ్వనాథ వారి నాటకములు పరిశీలన సిద్ధాంత గ్రంథం, స్రవంతి, ఆరాధన, వివిధ మాస పత్రికల్లో వీరి వ్యాసాలు ప్రచురించబడ్డాయి. శిరిడి సాయి, బాల సాయి, బాల సాయి అష్టోత్తర శతనామావళి మొదలగు ఆధ్యాత్మిక రచనలు ఆంధ్ర కావ్యాలు, ఆణిముత్యాలు, చిన్న కథలు స్త్రీల పౌరాణిక గీతాలు, మంగళ హారతులు, పెళ్లి పాటలు, రామాయణ సంబంధమైన స్త్రీల పాటలు, మంథని మహత్యం ప్రచురించబడ్డాయి. పర్తి నుండి శ్రీనిలయం, నిత్యానుష్టానం అముద్రితాలు.

★★★

## 26. కథా పురస్కారాల విజయ గతి – వేముగంటి శుక్తిమతి

45 ఏళ్ల పాటు ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న వీరు ఇప్పటివరకు 30 కథలు,60 కంటే ఎక్కువ వ్యాసాలు. ఆరు నవలలు, సాయిబాబా పారాయణ గ్రంథము రాసారు. వీరు కనుక ఒక కథ రాసినా, నవల రాసినా దానికి బహుమతి వచ్చి తీరాల్సిందే! మొదటి కథ 'మానవత్వం మరిచిన వేళ' కు ఆంధ్రభూమి వారి ఉగాది కథల పోటీలో మొదటిబహుమతి వచ్చింది. 'నేటి మనిషి'కి ఉపాసన సంస్థ వారి పోటీలో 'సుక్కబర్రె' అనే కథకు ముల్కనూరు గ్రంథాలయ నిర్వహణ వారి పోటీలో, 'ఊరు పిలిచింది' కు పాలపిట్ట వారి పోటీలలో బహుమతులు లభించాయి. మొదటి నవల 'మళ్లీ పల్లె ఒడిలోకి' అంపశయ్య నవీన్ గారి నవలల పోటీలో బహుమతి అందుకున్నారు. విశాలాంధ్ర వారి బహుమతి "నేను సైతం" అను నవలకు వచ్చింది. "సంధికాలం" మినీ నవల పాలపిట్టలో ప్రచురింపబడినది. అనేక కథలు వివిధ పత్రికలలో ప్రచురింపబడ్డాయి. ప్రస్తుతం నమస్తేతెలంగాణ దినపత్రికలో మూడు సంవత్సరాల నుండి పక్షానికి ఒకసారి దేవీ భాగవతం గురించి ఆధ్యాత్మిక వ్యాసాలు, తరుణి వార పత్రికలో తరుణీయం అనే కాలమ్ వ్రాస్తున్నారు. దూరదర్శన్ వారి నిర్వహించిన ఉగాది కవి సమ్మేళనంలో పాల్గొన్నారు. పిల్లల కోసం "మనబడి" అనే శీర్షికను ప్రసారం చేస్తున్నారు.

★★★

## 27. విశ్వ పుత్రికగా ఎదిగిన గజళ్ళ లక్ష్మి – డా. విజయలక్ష్మి పండిట్

మొట్టమొదటి మహిళా అమాత్యులు విజయలక్ష్మి పండిట్ అంతటి కీర్తి ప్రతిష్టలు సాధించాలి అని.. తన కుమార్తెకు.. అదే పేరు పెట్టిన ..తన తండ్రి ఆశయాలకు అనుగుణంగా.. ఇంకా చెప్పాలంటే.. అంతకంటే గొప్పగా విశ్వప్రేమ శాంతి అనే విశాల దృక్పథాలను తన రచనల నుండి వెలువరిస్తూ విశ్వ పుత్రికగా వెలుగుతున్నారు డా. విజయలక్ష్మి పండిట్ గారు. వీరు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం నుండి ప్రొఫెసర్‌గా రిటైర్ అయ్యారు. వీరు తన మొదటి రచనను 'మానవత్వమా.. ఏది నీ చిరునామా?' ను సి. నారాయణ రెడ్డి గారికి అంకితం చేశారు. వారు తన స్వీకృతి సందేశంలో ఈ రచనను అద్భుతమైన రచనగా కొనియాడారు. ఆకాశంలో అర్థభాగం, నా ఆత్మకథలు

వంటి కవిత సంపుటాలతోపాటు ధరిత్రి విలాపం, విశ్వ పుత్రికను నేను-విశ్వశాంతి నా ఆకాంక్ష, అనే దీర్ఘ కవితలు, రెండు కథల సంపుటాలు, మూడు గజళ్ళ సంపుటాలు రచించారు. వీరు రవీంద్రుని గీతాంజలిని తెలుగులోకి 'అపూర్వగానం' పేరిట అనువదించారు. అది ఎంతోమంది ప్రశంసలను అందుకుంది. వీరు 'విశ్వ పుత్రిక గజల్ ఫౌండేషన్'ను స్థాపించి గజల్స్ రచయితలను ప్రోత్సహిస్తున్నారు. **అవార్డులు:** 2004లో స్టేట్ బెస్ట్ టీచర్ అవార్డ్‌ను అందుకున్నారు. పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం వారి నుండి ఉత్తమ రచయిత్రిగా కీర్తి పురస్కారాన్ని, గిడుగు రామమూర్తి పంతులు గారి భాషా పురస్కారాన్ని, అంతర్జాతీయ కాష్కా వారి సాహిత్యశ్రీ, సాహిత్య గౌరవ్ పురస్కారాలను అందుకున్నారు. వీరు పేద విద్యార్థులకు, తెలుగు సాహితీ సంస్థలకు, అన్నదానాలకు ఆర్థిక సహాయం చేస్తుంటారు. మానవత్వం, విశ్వప్రేమ, శాంతి, సంస్కృతి వీరి సందేశాలు.

★★★

## 28. నవలా రచనల నవ్య సూక్తి - పెబ్బిలి హైమావతి

సాహిత్యం, సంగీతం అంటే ప్రాణంగా భావించే హైమావతి గారు నవలలు 30, కథలు 108, కవితలు 26. సినిమా స్క్రిప్టులు 2 రాశారు. యూట్యూబ్‌లో రెండు ధారావాహిక నవలలు, 50 కథలు చదివారు. వీరు రాసిన 'సాలెగూడు' కథ 'మకడ్ జాల్' పేరుతో హిందీలోకి 'మార్గదర్శనం' కథ 'విండ్ చైమ్స్' పేరుతో ఆంగ్లంలోకి, 'కథ కాని కథ' కన్నడంలోకి అనువదించబడ్డాయి. వీరి రచనల మీద ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఒకరు ఎం.ఫిల్ పొందారు. నాగార్జున విశ్వవిద్యాలయం నుండి ఒకరు పీహెచ్‌డీ చేశారు. **వీరు అందుకున్న పురస్కారాలు:** భారత నిధి బలివాడ కాంతారావు గారి పురస్కారం, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నుండి పురస్కారం. జలదంకి పద్మావతి గారి అర్ధాంగి పురస్కారం, విశ్వసాహితి ట్రస్ట్ నుండి 'నిక్కము హైమమాట నిజముగాను' శతకానికి పురస్కారం. అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవం సందర్భంగా అనకాపల్లి గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల నుండి పురస్కారం. లేఖిని మాతృదేవోభవ పురస్కారం అందుకున్నారు.

★★★

## 29. అపురూప అనువాద ఖ్యాతి - శ్రీపాద స్వాతి

ఊహ తెలిసినది మొదలు కనిపించిన పుస్తకం చదవడం, అనిపించిన ఊహలకు అక్షరరూపం ఇవ్వడం ప్రవృత్తి. అయితే వృత్తిగా లభించిన అవకాశం కేంద్రీయ విద్యాలయంలో సీనియర్ విద్యార్థులకు ఇంగ్లీష్ బోధన. **అచ్చయిన పుస్తకాలు:** ఎనిమిది కవితా సంపుటాలు, అయిదు కథానికా సంపుటాలు, నాలుగు నవలలు, వీరు తెలుగునుండి ఇంగ్లీష్‌కు ఇంగ్లీష్ నుండి తెలుగుకు 32 అనువాదాలు చేసారు. **చెప్పుకోదగ్గ కొన్ని పురస్కారాలు :** తెలుగు విశ్వవిద్యాలయం కీర్తి పురస్కారం, తెలుగు విశ్వవిద్యాలయం ఉత్తమ రచయిత్రి పురస్కారం, అపురూప అనువాద పురస్కారం, ఇందూరు అపురూప కథాపురస్కారం, తెన్నేటి హేమలత, వాశిరెడ్డి సీతాదేవి-వంశీ పురస్కారాలు, వాకాటి పాండురంగారావ్ కథా పురస్కారం, రంజని కుందుర్తి ఉత్తమ కవిత, ఎక్స్ రే ఉత్తమ కవిత, మహాత్మా పూలే టాలెంట్ అవార్డ్ మరెన్నో. కలకాలం నిలిచిపోయే అక్షరానికి ఏ అవార్డ్ సరితూగదనే స్వాతి శ్రీపాద గారు చివరి నిమిషం వరకు తనలోని సృజన సజీవంగా ఉండాలని, తాను రాస్తూనే ఉండాలని కోరుకుంటున్నారు.

## 30. హాస్య కథల విహారి - పొత్తూరి విజయలక్ష్మి గారు

అందరూ ఆనందంగా నవ్వుతూ ఉండాలి, అందులో మనం ఉండాలి అంటారు పొత్తూరి విజయలక్ష్మి గారు. కూర బాగుండాలి అంటే ఉప్పు సమపాళ్లలో ఉండాలి. లేదంటే చప్పగానో, ఉప్పగానో తయారైపోతుంది. అలానే హాస్యం పండాలి అంటే సరైన మోతాదులో వడ్డించాలి. అలా ఆరోగ్యవంతమైన హాస్యాన్ని ఎక్కడ, ఎన్ని పాళ్ళలో, ఎంత వడ్డించాలో పొత్తూరు విజయలక్ష్మి గారికి బాగా తెలుసు. మోతాదుకు మించని హాస్యం, చక్కని తెలుగు నుడికారంతో వీరి రచనలు నవ్వుతూ, నవ్విస్తూ ఉంటాయి. చంద్రహారం, ఇంటింటి రామాయణం, ఆనందమే అందం ఇలా దాదాపు 200 పైగా కథలు, 20 నవలలు, 3 సినిమాలు, 3 టీవీ సీరియల్‌లు వీరి 3 కలం నుండి జారువారాయి. వీరు రాసిన మొదటి నవల సినిమాగా ఆవిష్కరించబడింది. అదే శ్రీవారికి ప్రేమలేఖ. వీరి రచనలు ప్రముఖ పత్రికలలో సీరీస్‌గా వచ్చాయి. వీరు తెలుగు విశ్వవిద్యాలయం నుండి కీర్తి పురస్కారం అందుకున్నారు. సుశీల నారాయణరెడ్డి అవార్డు, గృహలక్ష్మి స్వర్ణకంకణం, ముళ్ళపూడి వెంకటరమణ అవార్డు ఇలా దాదాపు 25 అవార్డులను వీరు కైవసం చేసుకున్నారు.

★★★

## 31. పత్రికా రచనల సిరిమల్లె - మణినాథ్ కోపల్లె

ఎం.ఏ., ఎం.సి.జె. చేసిన వీరు ఫ్రీలాన్స్ జర్నలిస్ట్. 32 ఏళ్ళ మీడియా అనుభవం వీరిది. స్వాతంత్ర్య సమర యోధులు మరియు ఆంధ్ర జాతీయ విద్యా పరిషత్ వ్యవస్థాపకులు, కోపల్లె హనుమంత రావు గారి గురించి వీరు రాసిన జీవిత చరిత్రను శ్రీ మండలి బుద్ధ ప్రసాద్ గారు ఆవిష్కరించారు. వీరు శ్రీ ఆధరాపురపు శేషగిరిరావు గారి జీవిత చరిత్రపైన, శ్రీ కాశీనాథుని నాగేశ్వర రావు పంతులు గారిపై, శ్రీ చిలకమర్తి నరసింహం పంతులు గారిపై వివిధ పత్రికలలో వ్యాసాలు రాశారు. జర్నలిస్ట్‌గా వీరు ధూళిపాళ, రాజసులోచన, ప్రభ, మంజుభార్గవి, వంటి సినీ ప్రముఖులను, తురాగా జానకీ రాణి, రేడియో .. చిన్నక్క రతన్ ప్రసాద్, వాసిరెడ్డి సీతాదేవి, డా. ఆనందారామం, డా. వాసా ప్రభావతి, పరిమళా సోమేశ్వర్, పొత్తూరి విజయలక్ష్మి, తమిరిశ జానకి, వంటి ప్రముఖులను ఇంకా వివిధ రంగాలలో పేరు గన్న మహిళలను, క్రీడాకారులను ముఖాముఖీలు చేశారు. వీరు సినిమాలపై, సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలపై రివ్యూస్, సమీక్షలు రాశారు. 1990 నుండి వీరు రాసిన ఎన్నో వ్యాసాలు ఆల్ ఇండియా రేడియోలో ప్రసారమయ్యాయి. వీరు డా. సి. నారాయణ రెడ్డి గారితో, ప్రముఖ అవధాని, శ్రీ మాడుగుల నాగఫణి శర్మ వంటి ప్రముఖులతో సత్కారాలు పొందారు. సరోజినీ నాయుడు ఎక్స్ లెన్సీ అవార్డును, లేఖిని సంస్థ వారిచే మాతృదినోత్సవ పురస్కారాన్ని, ఉత్తమ రచయిత్రి పురస్కారాన్ని అందుకున్నారు.

★★★

## చిత్రమాలికలు - 2023







మానవి

హైదరాబాద్ 5

నవతెలంగాణ

శుక్రవారం 12 మే 202

www.navatelangana.com

# మాతృ వందనం...

సృష్టిలో తీయని పదం అమ్మ. ఈ రెండక్షరాల్లో విశ్వమే దాగి ఉంది. అమ్మ.. ఆ పదంలో ఆప్యాయత, అనురాగం, ఆనందం, ఆత్మీయత, ఆదర్శం, కమ్మదనం, తీయదనం ఇంకా ఎన్నెన్నో.. ఎంత చెప్పినా తక్కువే. మాటలకు అందని అమ్మ ప్రేమ. కడుపున పుట్టిన బిడ్డలనే కాదు అందరిని వారందరినీ తన బిడ్డలుగా భావించి సమాజం కోసం కృషి చేస్తున్న ఎందరో తల్లులు మన మధ్యనే ఉన్నారు. తమ అక్షరాలతో, సేవా కార్యక్రమాలతో విశేష సేవలు చేస్తున్న 31మంది మాతృమూర్తులను రాబోయే అమ్మల దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలుగు యూనివర్శిటీ మాతృవందనం చేసింది. వారిలో కొందరి గురించి మనమూ తెలుసుకుందాం.

## అరుణారుణ సాహిత్య తెమ్మెర

కృష్ణాబాయి తుమ్మల...

## బహుమతులు ఆమె సొంతం

వేములపల్లి శక్తిమతి...

## విద్యా వికాసాల పట్టు

డాక్టర్ సుశీల బత్తుల...

## ఆపన్నుల ఆత్మీయ పరిమళ

డా.లక్ష్మణాబాయి నిర్మల...

## విజ్ఞాన సాహితీ హారతి

డా. జి.విజయభారతి...

## సైరస్‌తో సాహితీ సైరన్ మోగించిన జ్ఞాత

అంకె సీత...

## అనేక నవలల జయప్రభ

డా. పెళ్లకూరి జయప్రద...

## రసాయన శాస్త్రాల పొదరిల్లు

డా.కృష్ణకుమారి చాగంటి...

## విద్యారంగాల్లో విరాజిల్లిన పట్టాల పంట

డా. హేమలతాదేవి అనంత...

## విశ్వపుత్రికగా ఎదిగిన గజల్స్ రాణి

డా. విజయలక్ష్మి పండిట్...

## అపురూప అనువాద ఖ్యాతి

శ్రీపాద స్వాతి...

## విద్యా సాహితీ ప్రతిభా లత

డా.అమృతలత...


## బహుకళల కాణాచి

డా. లక్ష్మీ రాఘవ...

## అనువాద వికాసాల హేమంత

డా. సి వసంత...

సేకరణ : దివ్యశ్రీ



# షష్టిపూర్తి రచయిత్రుల జీవన చిత్రం @ 2024



## మాతృవందనం - 2024
## పురస్కార గ్రహీతలు @ 43

| | | |
|---|---|---|
| 1. | శత వసంత ప్రతిబింబ | - తెన్నేటి మాణిక్యాంబ |
| 2. | విద్యాబోధనల పంటచేలు | - గౌరి తంగవేలు |
| 3. | జీవన కథా చిత్రాల దీవి | - బీనాదేవి |
| 4. | అక్షర మందార మకరంద | - అరవింద |
| 5. | నవ కథా గానాభిలాషి | - ఆకెళ్ళ విశాలాక్షి |
| 6. | ఉన్మీలీకరించిన 7 వారాల అక్షర ఝరి | - శ్రీలక్ష్మి ఉంగుటూరి |
| 7. | ఆధ్యాత్మిక రచనల సమాలోచన | - బుగ్గారపు సులోచన |
| 8. | విభిన్న సాహిత్య పూదోట | - ఉమాదేవి ఆచంట |
| 9. | సామాజిక ఇతివృత్తాలే కథలుగా చెక్కిన | - ద్రోణం రాజు సుబ్బలక్ష్మి |
| 10. | సామాన్యుల కథల దీవి | - డి సుజాత దేవి |
| 11. | వివిధ రంగాల మెలి మలుపు | - శోభారావు కేతవరపు |
| 12. | ఆధ్యాత్మిక భౌతిక  శాస్త్రాల ధీర | - డా. విజయలక్ష్మి ధార |
| 13. | ఉత్తమ కథల సాహిత్యలక్ష్మి | - కే వరలక్ష్మి |
| 14. | మన్నికైన రచనల ముదిత | - మన్నె లలిత |
| 15. | సాహితీ హృదయ భాషి | - లలితా దేవి మాడభూషి |
| 16. | లలిత సహస్రనామ రాగేశ్వరి | - ముదిగొండ మల్లీశ్వరి |
| 17. | భారతీయ సంస్కృతి ప్రవచన వేణీ | - సత్యవాణి |
| 18. | 100 ఛందస్సుల జపమాల | - డా. బి. ఉమాదేవి జంధ్యాల |
| 19. | 20 సాహిత్య చూడామణులు | - సత్యవాడ సోదరీమణులు (రఘునాథమ్మ, సూర్యకుమారి) |
| 21. | ప్రాచీన సాహిత్యాభిలాషిణి | - ముదిగొండ సీతా రావమ్మా |
| 22. | భక్తి శతక సుమబాల | - మున్నంగి లలిత కళ |
| 23. | స్త్రీవాద సాహిత్యపు గంగా | - ఓల్గా |
| 24.. | రుబాయిల కొమ్మ | - డా. మరుదాడు అహల్యమ్మ |
| 25. | అష్టోత్తర శత గేయ మాలికా దేవి | - చాడా లలితాదేవి |
| 26. | కన్నడ తెలుగు సాహిత్యవారధి | - డా. దివాకర్ల రాజేశ్వరి |
| 27. | భాషా సాహితీ గుణ సంపన్న | - డా. అరుణ వ్యాస్ |
| 28. | సామాజిక సేవల రాణి | - పద్మజ వాణి |
| 29. | అన్నమయ్య సాహిత్య శోధనా విహారి | - శోభా దేవి రేవూరి |
| 30. | సాహిత్యాల మేనా | - కోండ్ మీనా |
| 31. | నవ్య కథాంశాల పుట్టి | - పాపఎర్రంశెట్టి |
| 32. | పద్య నాటక గరిమ | - ఉప్పలపాటి కుసుమ |
| 33. | సమాజసేవల సాగుబడి | - సంధ్య గోళ్ళమూడి |
| 34. | ధ్యాన సాగర మంజరి | - డా. జి.వి రాజేశ్వరి |
| 35. | 70 ధారావాహికల రచనా స్ఫూర్తి | - డా. జి. భవాని కృష్ణమూర్తి |
| 36. | వార్తా సాహిత్య | - సంచారి అఖిలేశ్వరి |
| 37. | హిందీ సాహిత్య ప్రేమలత | - డా. ఆర్. సుమన్ లత |
| 38. | విశిష్ట కల, గళా కారిణి ఝాన్సీ | - కె.వి.కుమారి |
| 39. | విభిన్న కళా రంగాల సబల | - డా. జానకీ ప్రభల |
| 40. | సరస్వతీ పౌత్రి, బహుభాషా భూషణి | - డా. పుట్టపర్తి నాగపద్మిని |
| 41. | జర్నలిజపు వరమాల | - డా. తిరుమల నీరజ |
| 42. | తెలుగు సాహితీ భారతి | - డా. సి భవానీ దేవి |
| 43. | చేమంతికల మత్తడి | - బి. లీలారెడ్డి |

## 1. శత వసంత ప్రతిబింబ – తెన్నేటి మాణిక్యాంబ

వీరి వయసు 100 సంవత్సరాలు. చదువుకున్నది 8వ తరగతి అయినప్పటికీ ఆవిడ అద్భుతంగా వయోలిన్ వాయిస్తారు. పలు కర్ణాటక మ్యూజిక్ కార్యక్రమాలు నిర్వహించారు. సంగీతం నేర్చుకునే వారికోసం సులువుగా ఉండడానికి 'సంగీత త్రయం' వారి అరుదైన కీర్తనలను, నొటేషన్‌తో సహా చక్కగా అర్థమయ్యే విధంగా "వాగ్గేయలహరి" అనే పేరుతో ఒక అద్భుతమైన రచనను ప్రచురించారు. వారు రాసిన కథలు పలు పత్రికలలో ప్రచురితమయ్యాయి. కుల మత పరిధిని దాటి వారు 200 మందికి సంగీత పాఠాలు నేర్పారు. త్యాగరాజ కీర్తనల సమయంలో నిర్వహణ బాధ్యతను తీసుకునేవారు. ఎన్నో క్లాసికల్ మ్యూజిక్ కార్యక్రమాలకు న్యాయధినేతగా వెళ్లారు.

★★★

## 2. విద్యబోధనల పంటచేలు – గౌరి తంగవేలు

వయసు 94 – ఎం.ఏ. ఇంగ్లీష్ లిటరేచర్, ఎల్.ఎల్.బి. చదివారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆంగ్ల ఉపన్యాసకురాలు. తన సర్వీసులో అనేకమంది విద్యావంతులను తయారు చేశారు. 1990లో పదవీవిరమణ చేయకముందు సికింద్రాబాద్‌లో ఉన్న కీస్ హైస్కూల్ ఎడ్యుకేషన్ సొసైటీకి సభ్యురాలు, తర్వాత సెక్రెటరీగా, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఇప్పటికీ సేవలందిస్తున్నారు. అవసరమైనపుడు వెళ్లి వస్తారు. అప్పుడప్పుడు వ్యాసాలు రాసినా ప్రముఖ స్థానాలలో ఎదిగి ఒదిగిన పిల్లలను తయారు చేయడమే నావంతు సేవ అంటారామె.

★★★

## 3. నవ కథా గానాభిలాషి – ఆకెళ్ళ విశాలాక్షి

వయసు–88, శ్రీ భగవాన్ ఉవాచా, జగద్ధాత్రి, విష్ణుం వందే జగద్గురుం, శ్రీ గణ నాథం భజామ్యహం, రామ భక్త హనుమాన్, శివోహం రఘువంశం, సబ్ కా మాలిక్ ఏక్ హై వీరి రచనలు. ఆకెళ్ళ ఫౌండేషన్ సభ్యురాలు, పరాశరి సేవా సమితి సభ్యురాలు, ఆదరణ సేవా సమితి ఆధ్యాత్మిక సామాజిక సేవలు ఎన్నింటినో అందిస్తున్నారు.

★★★

## 4. ఉన్ముఖీకరించిన 7 వారాల అక్షర ఝరి – ఉంగుటూరి శ్రీలక్ష్మి

వయసు–86, 1956 నుంచి 200కు పైగా కథలు, వేయికి పైగా వ్యాసాలు వ్రాశారు. ఆకాశవాణి విజయవాడ, హైదరాబాద్‌లలో లైవ్‌లో కథలు చదివారు. అన్ని దిన, వార, పక్ష, మాస పత్రికలన్నిటిలోను రచనలు వచ్చాయి. ఆంధ్రప్రభ కాలమిస్ట్ వీరి కథలు,వ్యాసాలు ఇతర భాషా పత్రిక లలో అనువదించారు. విరించినై ఎమెస్కో వారు వేసిన పుస్తకం. ఒక వ్యాససంపుటి, నాలుగుకథల పుస్తకాలు ప్రచురించారు. "ఏడువారాల నగలు" పేరుతో వ్యాసాలు రాస్తున్నారు, లేఖినిలో జాయింట్ సెక్రెటరీగా పనిచేశారు.

★★★

## 5. ఆధ్యాత్మిక రచనల సమాలోచన – బుగ్గారపు సులోచన

వయసు 85 సంవత్సరాలు, పలు గ్రంథాలను పట్టించిన వీరి రచనలు తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ వెంకటేశ్వర చరిత్ర గాన రూపంలో. అముద్రితాలు శ్రీరామ అష్టోత్తర నామాలు, శ్రీకృష్ణ అష్టోత్తర నామాలు, శివ అష్టోత్తర నామాలు, 50 భక్తి పాటలు, 10 జానపద గేయాలు, 10 కవితలు, ధర్మపురి పెద్దమ్మ చరిత్ర వంటి పలు రచనలు, పాటలు రచించారు

★★★

## 6. సామాజిక ఇతివృత్తలే కథలుగా చెక్కిన – ద్రోణం రాజు సుబ్బలక్ష్మి

వయసు 80 సంవత్సరాలు. అయ్యగారి లేదా ద్రోణంరాజు సుబ్బలక్ష్మి, ఇరిగేషన్ విభాగంలో సూపెరిండేంట్‌గా పనిచేసిన విశ్రాంత ఉద్యోగిని. ఆంధ్రప్రభ, ఆంధ్రభూమి, స్వాతి, జ్యోతి, మహిళా పత్రికలలో రచనలు ప్రచురిచితం. నందా నేను మర్చిపోతావా? నేను ప్రేమించలేను, ఇది కథ కాదు వంటి అనేక కథలు రేడియోలో ప్రసారం తొలి కథ ఆంధ్రజ్యోతిలో 1966లో అనుకుంటా పబ్లిష్ అయ్యింది.వీరి కథలు జనాదరణ పొందాయి.

★★★

## 7. ఆధ్యాత్మిక భౌతిక శాస్త్రాల ధీర – డా. విజయలక్ష్మి ధార

వయసు 78, ఎంఎస్సీ ఎం.ఫిల్, పిహెచ్.డి. చేసిన విశ్రాంత ఉపన్యాసకులు రచనలు పోతన భాగవతంలో భౌతికశాస్త్ర అంశాలు శ్రీ విష్ణు నామ సంకీర్తనం పుడమితల్లి సోదరీ నివేదిత బుర్రకథ వంటి పది పుస్తకాలు రచించారు ఆంధ్ర యూనివర్సిటీ బెస్ట్ తీసేసి అవార్డు ఉత్తమ వ్యాస అవార్డు శ్రీ విష్ణు సంకీర్తనలకు శ్రీ వెంకయ్య నాయుడు గారి ప్రశంసా పత్రం అందుకున్నారు పలు భక్తి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

★★★

## 8. ఉత్తమ కథల సాహిత్య లక్ష్మి – కె. వరలక్ష్మి

వయసు : 76, వీరి కలం నుంచి జీవనరాగం, మట్టి బంగారం, అతడు – నేను, క్షతగాత్ర, కథా స్రవంతి, పిట్టగూళ్లు కథాసంపుటాలు, ఆమె కవితా సంపుటి, తొలిజాడలు స్వీయ చరిత్ర, నెచ్చలి వెబ్ మ్యాగజైన్‌లో జ్ఞాపకాలు, నాలుగు నవలికలు జాలువారాయి.. రేడియో ప్రసంగాలు అనేకం వచ్చాయి. వీరి రచనలపై ఎంఫిల్ పిహెచ్ డిలు జరిగాయి. వీరికి చాసో స్ఫూర్తి, అమృతలత అపురూప, తెలుగు విశ్వవిద్యాలయ ధర్మనిధి, అప్పాజోష్యుల, గిడుగు రామమూర్తి వంటి పలు పురస్కారాలు కవిత్వానికి తానా, ఆటా, సుశీల నారాయణరెడ్డి, వంటి అనేక అవార్డులు సత్కారాలు పొందారు.

★★★

## 9. మన్నికైన రచనల ముదిత – మన్నె లలిత

వయసు 76, విశ్రాంత తెలుగు ఉపాధ్యాయిని. వచన కవితలు గేయ కవితలు కథలు వ్యాసములు కొన్ని పద్యములు గొలుసు కట్టు నవలలు నాలుగు ముద్రిత రచనలు. పదికి పైన వివిధ ప్రక్రియలలో రచనలు చేశారు. అముద్రితాలు 9.2014లో కవిరత్న “బిరుదుతోపాటు 15 బిరుదులు అందుకున్నారు. పలు సంస్థలలో సత్కారాలు సన్మానాలు పొంది తెలుగు, తెలంగాణ, ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డులను సొంతం చేసుకొని సన్మానాలు సత్కారాలు పొందారు.

## 10. సాహితీ హృదయ భాషి - మాడభూషి లలితా దేవి

వయసు 76, విశ్రాంత తెలుగు పండిట్. భర్త కీ.శే.మాఢభూషి రంగాచార్యులు గారు వీరి పేరుమీద 2004 "మాడభూషి రంగాచార్య స్మారక సంఘం" ఏర్పాటు చేసి ప్రతీ ఏడాదీ ఈ సంస్థ ద్వారా ప్రముఖ కథా రచయితలకు నగదు, జ్ఞాపికలతో "మాడభూషి రంగాచార్య స్మారక పురస్కారం" ఇస్తున్నారు.తెలుగు కథ ఆవిర్భావం , పరిణామక్రమంపై ప్రసంగాలు పుస్తకాలుగ, పన్నెండు మంది వరిష్ట కథకులపై సుదీర్ఘ సమగ్రపరిశోధనా వ్యాసాలరచన "నేటి కాలపు మేటి కథకులు", బాలకథామంజరి, ప్రచురించారు. పాఠశాల విద్యార్థులకు తెలుగు కథలపోటీ, కథాశిక్షణా శిబిరం నిర్వహించి వారిచే కథలు రాయించి,బహుమతులు ఇవ్వటం ఇరవై ఏళ్ళుగా జరుగుతున్నాయి.

## 11. లలిత సహస్రనామ రాగేశ్వరి - ముదిగొండ మల్లీశ్వరి

వయసు-76, ఎం ఏ తెలుగు చేశారు. రచనలు శ్రీ మంగళ గౌరీ వ్రత కథ, దేవీ పంచస్తవి, శ్రీ లలిత నామ రాగమాలిక, శివానందలహరి శ్లోకాలకు వందపాటలు, తాతగారు రాసిన శంభు శతకానికి తాత్పర్యం, రచన 5 సీడీలు, బ్రెయిలీ లిపిలో పాఠ్యపుస్తకములు, కథలు రాసారు. సీనియర్ సిటిజన్ ఫోరంలో వైస్ ప్రెసిడెంట్‌గా జాయింట్ సెక్రటరీగా చేసిన సేవలు, వరల్డ్ రికార్డ్, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థలో చోటు, అన్నమయ్య కళావేదిక, త్యాగరాజ కళా పీఠం సాంస్కృతిక సాంఘిక సంస్థ సన్మానం, శ్రీ శైవ మహాపీఠం వారిచే కాంస్య నంది, సద్గురు శివానందమూర్తి నారాయణరెడ్డి, గరికపాటి సత్కారాలు సంగీత నిలయ శ్రీ భారతి పురస్కారం, కుర్తాళం పీఠాధిపతి అభినవ మొల్లగా బిరుదు అందుకున్నారు.

★★★

## 12. భారతీయ సంస్కృతి ప్రవచన వేణీ - సత్యవాణి

వీరి వయస్సు 76 సం.లు 'భారతీయం సత్యవాణి' అంటూ పెద్దవాళ్లకు, "అమ్మమ్మ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్", "నానమ్మ ఆఫ్ తెలంగాణ" అంటూ పిన్నలకు వీరు సుపరిచితులు. వీరు సౌశీల్య అకాడమీ ద్వారా రెండు కోట్ల మంది విద్యార్థులకు స్ఫూర్తినిచ్చారు. 'భారతీయం' అనే సంస్కరణోద్యమం ద్వారా జాతీయ భావాలను పెంపొందిస్తున్నారు. మియాపూర్‌లోని 'శ్రీ ధర్మపురి క్షేత్రాన్ని' మానవ ధర్మ శిక్షణా కేంద్రంగా తీర్చిదిద్దుతున్నారు. దైవభక్తి, దేశభక్తి, సమాజ సేవ మూడు ఒకటే అంటారు.ప్రజ్ఞా నారీమణి, సంస్కార భారతి, అభినవ దుర్గాబాయి వంటి బిరుదులతోపాటు అక్కినేని జీవన సాఫల్య పురస్కారం, స్వర్ణ కంకణం, ధ్వానా కృష్ణశాస్త్రి గారి పురస్కారాల వంటి పెక్కు పురస్కారాలను అందుకున్నారు.

★★★

## 13. 100 ఛందస్సుల జపమాల - డా. బి. ఉమాదేవి జంధ్యాల

వీరి వయస్సు 76 సం., M. A; B.Ed; Ph.D. చేసారు. వీరు శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పొందారు. అధ్యాపకురాలిగా 34 ఏళ్ళ అనుభవం వీరిది. వీరి సిద్ధాంత గ్రంథం: ఆధునిక ఆంధ్ర కవిత్వము-స్త్రీ. నది మాసపత్రికలో 6 సంవత్సరాలు ఫీచర్స్, సమీక్షలు రాసారు. మూడు శతకాలు, ఒక గజల్ మాలిక వెయ్యికి పైగా సందర్భోచిత పద్యాలు. 100 ఛందస్సులలో వందపద్యాల రచన. 204 పాదాల ఉత్పల మాలిక రాసారు. పలు అవధానాలలో పాల్గొన్నారు. ఆకాశవాణి విజయవాడలో సాహిత్యోపన్యాసాలు నిర్వహించారు.

## 14. విభిన్న కళారంగాల సబల – డా. ప్రభల జానకి

వీరి వయస్సు 76 సం.లు. వీరు వనపర్తి ఆస్థాన విద్వాంసులు కీ.శే. నెమలూరి వేంకట శాస్త్రి గారి మునిమనవరాలు. వీరు M.Phill. లో గోల్డ్ మెడల్, PhD, D Litt డిగ్రీ చేసారు. 2020లో శ్రీనాథుని సాహితీ ప్రస్థానంపై మరొక D.Litt సమర్పించారు. నటన, నాటక దర్శకత్వాలలో డిప్లమో, జర్నలిజంలో డిప్లమో, కర్ణాటక సంగీతంలో సంగీత శిరోమణి, బిఈడి సాధించారు వేదిక్ ఆస్ట్రాలజీలో ఎంఏ డిగ్రీ తీసుకున్నారు. ఆకాశవాణి విశాఖపట్నం బి హై గ్రేడ్ నాటక కళాకారిణి. ఢిల్లీ ఆకాశవాణిలో క్యాజువల్ న్యూస్ రీడర్‌గా చేశారు. భక్తి పదంలో ప్రస్థాన త్రయం, సరస్వతీ నమస్తుభ్యం, పద్య పద కవితా వారధి, విశ్వనాథ విషాదాంత నాటకాలు, మహాభారత ప్రమాదావలోకనం వంటి 9 అద్భుత రచనలను సాహితీ లోకానికి అందించారు. ఎన్నో పురస్కారాలను అందుకున్నారు.

★★★

## 15. భక్తిశతక సుమబాల – మున్నంగి లలితకళ

వయస్సు 75 సం.లు. వీరి తండ్రిగారు కీ॥శే॥ సింగరాజు గంగారావు గారు నవల, నాటక రచయిత మరియు జ్యోతిష్య శాస్త్ర ప్రవణులు. వీరు బీఏ, బీఈడి చేసారు. ఉపాధ్యాయురాలిగా వృత్తి బాధ్యతలు నిర్వహించారు. రెండు శతకాలు, కథలు,ఒక గేయకావ్యం. శ్రీమద్ రామాయణం ద్విపద కావ్యం, నిత్యపారాయణ గ్రంథం వంటి అనేక సాహితీ రచనలు చేశారు. "పద్యగాన సుధ" కార్యక్రమం, కథలు, ప్రవచనాలతో యూట్యూబ్ ఛానల్ నిర్వహిస్తున్నారు. ఆకాశవాణిలో భక్తి శతకాలకు వ్యాఖ్యానాలు చేసారు. శైవ మహాపీఠం వారిచే ఉగాది పురస్కారం, కాంస్య నంది పురస్కారం అందుకున్నారు.

★★★

## 16. స్త్రీవాద సాహిత్యపు గంగ – ఓల్గా

వీరి వయస్సు 74 సం.లు. సుప్రసిద్ధ స్త్రీవాద రచయిత్రి. స్త్రీవాదాన్ని తెలుగు ప్రజలకు ఒక సిద్ధాంతంగా, ఒక జీవన విధానంగా పరిచయం చేస్తూ అనేక కథలు, కవిత్వాలు, నవలలు, అనువాదాలు, నాటకాలు, విమర్శ, పాటలు మొదలైన అన్ని ప్రక్రియలలో రచనలు చేశారు. స్వేచ్ఛ నవల, మానవి, గమనమే గమ్యం, రాజకీయ కథలు వంటి అనేక రచనలు చేశారు. రెండు సార్లు కీర్తి పురస్కారం అందుకున్నారు. రామినేని ఫౌండేషన్, విష్ణుభట్ల, సుశీల నారాయణరెడ్డి వంటి అనేక పురస్కారాలను అందుకున్నారు. అంతర్జాతీయ స్థాయిలో పెక్కు ప్రపంచ మహిళా సదస్సులలో పాల్గొన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలో వీరిది విశిష్ట స్థానం.

★★★

## 17. రుబాయిల కొమ్మ - డా. మరుదాడు అహల్య దేవి

వీరి వయస్సు 74 సం.లు., వీరు కదంబమాల, పంచపదుల మాలిక, శ్రీ రుబాయిలు వంటివి రచించారు. రుబాయీలు, నానీలు, వచన కవితలు, గజల్స్, ప్రపంచ పదులు, మెరుపులు, తేనియలు, కిటుకులు, శ్రీపదాలు, ఇష్టపదులు, హైకూలు, వ్యంజకాలు వంటి వివిధ ప్రక్రియల్లో 10,000 పైగా రచనలు చేశారు. అవి అముద్రితాలు. ఆధ్యాత్మిక రత్న, జ్యోతిష శిరోమణి వంటి బిరుదులు పొందారు.

## 18. అష్టోత్తర శత గేయ మాణికాదేవి – చాడా లలితాదేవి

వీరి వయస్సు 74 సం.లు., M.A,B.O.L చేసారు. అధ్యాపకురాలిగా 38 సం॥లు పనిచేసి 2007లో పదవీ విరమణ చేసారు. వీరు ఒక కవితా సంకలనము, అష్టోత్తర గేయమాలిక, శతకము, ఒక కథాసంపుటి, భక్తిగీతాల, సి.డిని వెలువరించారు. ఆకాశవాణి హైద్రాబాద్‌లో సూక్తిసుధ, వనితావనిలో ప్రసంగాలు చేసారు. వీరు హరిదా సంఘమువారిచే విశిష్ఠ రచయిత్రి ,రాంబత్రి ట్రస్ట్‌చే ఉత్తమ రచయిత్రి, ఇందూర్ అపురూప అవార్డ్ వంటి ఎన్నో పురస్కారాలను అందుకున్నారు. ఐద్వా, ప్రగతిశీల–వారి కథల పోటీలలో బహుమతులను అందుకున్నారు.

★★★

## 19. భాషా సాహితీ గుణ సంపన్న – డా. అరుణ వ్యాస్

వీరి వయస్సు 73 సం.లు. ఆంగ్లము, సంస్కృత భాషల్లో ఎం.ఏ చేశారు. సంస్కృతంలో డిప్లమో చేసి, రామాయణం పైన పిహెచ్.డి. చేశారు. 'మన భవితవ్యం' మొదలు తెలుగులో ఏడు రచనలు చేశారు. Ramayana, A thousand hoods అనే ఆంగ్ల రచనలు చేశారు. వేయిపడగలులోని 10 చాప్టర్లను ఆంగ్లంలోకి అనువదించారు. వీరి రచనలన్నింటినీ టీటీడీ ప్రచురణ, సంస్కృత ప్రచార సమితి, తెలుగు అకాడమీ వంటి పేరున్న సంస్థల వారే ప్రచురించాయి. యూనివర్సిటీ కీర్తి పురస్కారంతోపాటు ఆనాటి ముఖ్యమంత్రి చేతులమీదుగా విశిష్ట మహిళా పురస్కారం, సాహిత్య విమర్శకుగాను వాసిరెడ్డి సీతాదేవి పురస్కారం వంటి ఎన్నో పురస్కారాలను అందుకున్నారు.

★★★

## 20. సామాజిక సేవల రాణి – పద్మజవాణి పసుమర్తి

వీరి వయసు 73 సం.లు. వీరు రహదారులు భవనముల శాఖలో క్షేత్రస్థాయిలో పనిచేసిన తొలి మహిళా ఇంజనీర్ సాహిత్యంలోనూ సేవలోను ముందున్నారు. వీరి కథలు అనేక వార, మాస పత్రికలలో వచ్చాయి. కవిత్వంలోనూ, కథలలోను అట్టడుగు వర్గాలైన కూలీల జీవిత చిత్రణ కు ప్రాముఖ్యత ఇచ్చేవారు.ఆకుపచ్చని సంతకం అనే కవిత్వ పుస్తకం ముద్రితమైంది. మరో రెండు రచనలు ముద్రణలో ఉన్నాయి. విజయవాడ, విశాఖపట్నం ఆకాశవాణి కార్యక్రమాలకు మీరు ఎన్నో వ్యాసాలు రాశారు. రెడ్ క్రాస్ సొసైటీ, ద్వారా వృద్ధులకు, వికలాంగుల పాఠశాలలకు సేవలను అందిస్తున్నారు. సెంటర్ ఫర్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ ఉమెన్ సెక్రటరీగా సేవలను అందిస్తున్నారు.

★★★

## 21. అన్నమయ్య సాహిత్య శోధన విహారి – శోభాదేవి రేవూరు

వీరి వయస్సు 73 సం.లు. బిఏ తెలుగు చేశారు. అన్నమయ్య గారి సంకీర్తనలు, భక్తి సామ్రాజ్యము వారి జీవితానికి సంబంధించిన రచనలతో పాటు, సంభవామి యుగేయుగే వంటి అద్భుత రచనలు వెలువరించారు. సప్తగిరి, ఆరాధన వంటి మాసపత్రికలలో 60కి పైగా వ్యాసాలు రాశారు. ఆధ్యాత్మిక అంశాలపైన పలు వేదికలలో ప్రసంగించారు. ఆనాటి గవర్నర్ గారి చేతుల మీదుగా సత్కారము అందుకున్నారు. మరికొన్ని ప్రముఖ సంస్థల వారిచే ఘన సన్మానాలను పొందారు. కేంద్ర ప్రభుత్వ సాంస్కృతిక శాఖ వారి సీనియర్ ఫెలోషిప్‌ను అందుకున్నారు.

## 22. సాహిత్యల మేనా – మీనా ఖోండ్

వయసు 73 సంవత్సరాలు, బి.యస్సి., బి.ఎడ్. చేసారు. ప్రధానోపాధ్యాయినిగా పనిచేసారు. 27 సం.ల నుంచి మరాఠి, హిందీ భాషల్లో కథలు, కవితలు, లలిత లేఖలు, వ్యాసాలు రాస్తున్నారు. నాగూర్ ఆకాశవాణిలో కథలు, కవితలు ఎన్నో ప్రసారమయ్యాయి. వీరు 5 రచనలను ప్రచురించారు. మరో మూడు రచనలు ప్రజలకు సిద్ధంగా ఉన్నాయి. వీరి మొదటి పుస్తకం 'పిలక బ్రాహ్మణుడు' (పిల్లల కథలు) అత్యంత ప్రజాదరణ పొందింది. బాల్ సాహిత్య సమ్మేలన్ పురస్కార్, నాగపూర్ వంటి పురస్కారాలను అందుకున్నారు.

★★★

## 23. నవ్య కథాంశాల పుట్టి – యర్రంశెట్టి పాప

వయసు 72 సం.లు. వీరి వ్యాసాలు 300కి పైగా, నవలలు 12, కథలు 8, ఆకాశవాణిలో అనేక కార్యక్రమాలు ప్రసారమయ్యాయి. అన్ని తెలుగు పత్రికలలో వీరి రచనలు వచ్చాయి. ఎమోస్కో వారు ప్రచురించిన 'పుణ్యభూమిలో ద్రౌపతి'కి ఉత్తమ గ్రంథ పురస్కారం లభించింది. ఈనాడు వసుంధరలో వీరి ఇంటర్వ్యూ వచ్చింది .నవ్యాంధ్ర రచయితల సంఘం అడ్వైజర్ కమిటీ మెంబర్ వంటి పనులు నిర్వహించారు. లయన్స్ క్లబ్, సిలికానాంధ్ర వారి పురస్కారాలు ఎన్నో వీరు అందుకున్నారు.

★★★

## 24. పద్య నాటక గరిమ – కుసుమ ఉప్పలపాటి

వీరి వయస్సు 71 సం.లు. ఉస్మానియా యూనివర్సిటీ నుండి ఎం ఏ హిస్టరీ చదివారు. పద్మావతి మహిళా యూనివర్సిటీ నుండి కర్ణాటక సంగీతంలో, ఎం.ఏ చేశారు. యోగా ఇన్‌ఫ్రస్ట్రక్చర్. సంస్కృత కోవిద, కంప్యూటర్ డిప్లమా కోర్సులు పూర్తి చేసారు. హోమియో డిప్లొమా చేశారు. ముఖ్యంగా పద్య, గజల్ కవయిత్రి. సీసపద్యాలతో 'రామవాక్కు' శత శతకం recordsలో చోటు దక్కించుకున్నది. వంద ఛందస్సులలో ఒక శతకం, ఒక కావ్యము, శతక నాటకము, ఒక గజల్ సంపుటి వెలువడింది. రెండు ముద్రణకి సిద్ధంగా ఉన్నవి. రెండు పాటల CD లు రిలీజు అయినాయి. ఆధ్యాత్మిక వ్యాసాలు రాస్తారు. అవధానాల్లో, ముషాహిరాల్లో పాల్గొంటారు.

★★★

## 25. సమాజసేవల సాగుబడి – సంధ్య గోళ్ళమూడి

వీరి వయస్సు 71 సం.లు. బి.కామ్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో ఎం.ఏ చేసి హిందీ పండిట్ చేసారు. ప్రస్తుతం పీపుల్ ఫర్ అర్బన్ & రూరల్ ఎడ్యుకేషన్ అనే ప్యూర్ సంస్థ చైర్‌పర్సన్. PURE సంస్థ ద్వార విద్య, స్త్రీ సంక్షేమ సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. Covid సమయములో PURE సంస్థ సెంటర్స్ ద్వారా అనేక మందికి వైద్య సేవ నిర్విరమంగా 40 రోజులు చేసారు. పంటలు పైర్లపై రచించిన వీరి రచన సాగుబడిని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు గారు ఆవిష్కరించారు. 1500 పైచిలుకు పద్యాలు రచించారు. వీరి రచనలు ఎక్కువగా ప్రజా సంక్షేమము, పర్యవరణము పైన సాగుతాయి. కృషి ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ వారి 'ఐడియల్ గుడ్ సమరిటన్', పి.యం. ఆర్. అవార్డు, చిలకమర్తి నరసింహారావు అవార్డు వంటి ఎన్నో అవార్డులను అందుకున్నారు.

## 26. ధ్యాన సాగర మంజరి – డా. జి.వి. రాజేశ్వరి సుబ్రహ్మణ్యం

వీరి వయస్సు 71 సం.లు. వీరు 300 పైగా ఆధ్యాత్మిక సంకీర్తనలు రచించారు. వీరికి 'సకల దేవతా తాళ సంకీర్తనలు' అనే యూట్యూబ్ ఛానల్ ఉన్నది. 300 మంది సభ్యులు గల భక్తి నీరాజన సంకీర్తన బృందం ఉన్నది. వీరందరూ బృందావనం, శ్రీశైలం, యాదగిరిగుట్ట, బాసర వంటి క్షేత్రాలలో అష్టోత్తర శతగళ సంకీర్తనలు ఆలపించారు. రత్నాలయంలో వీరు సహస్ర గళ శ్రీనివాస సంకీర్తనలు ఆలపించారు. శివ సంకీర్తనలపై వీరికి ప్రపంచ రికార్డు కలదు.

★★★

## 27. 70 ధారావాహికల రచనాస్ఫూర్తి – డా. గోపావఝల భవానీ కృష్ణమూర్తి

MA, హెచ్.డి. చేశారు. 30 సంవత్సరాలు అధ్యాపక వృత్తిలో ఉన్నారు. రెండు దశాబ్దాల పాటు ఫ్రీల్యాన్సర్ జర్నలిస్ట్‌గా ఉన్నారు. 40 సంవత్సరాల రచన అనుభవం. తెలుగు నవల–ఉద్యోగినుల సమస్యలపై పిహెచ్.డి. సిద్ధాంత గ్రంథం వెలువరించారు. నాలుగు పరిశోధక వ్యాసాలు, 70 ధారావాహికలు, నవలలు వివిధ దిన వార పత్రికలలో వచ్చాయి. దాదాపు 30 వరకు ముద్రిత రచనలు. ఐదు అనుబంధ నవలలు, 40 కథలు, మూడు ఆధ్యాత్మిక రచనలు చేశారు. పలు బిరుదులను, అవార్డులను అందుకున్నారు.

★★★

## 28. హిందీ సాహిత్య ప్రేమలత – డా. ఆర్. సుమన్ లత

వీరి వయస్సు 70 సంవత్సరాలు. ఎం.ఏలో స్వర్ణ పతకం సాధించారు. నేషనల్ ఇంటిగ్రేషన్ స్కాలర్‌షిప్ అందుకున్నారు. రెండు పరిశోధన గ్రంథాలు రాశారు. హిందీ, తెలుగు, ఆంగ్ల భాషలలో 50కి పైగా పరిశోధన గ్రంథాలు రాశారు. కవితలు, కథలతోపాటు, హిందీ నుండి తెలుగు 5, తెలుగు నుండి హిందీకి 8 అనువాదాలు, సహానువాదాలతో కలిపి మొత్తం 24 అనువాదాలు చేశారు. 5 గురు పిహెచ్డి విద్యార్థులకు రీసెర్చ్ గైడ్‌గా వ్యవహరించారు. తిరుపతి బ్రహ్మోత్సవాలలో సుమారు 25 సంవత్సరాలపాటు హిందీలో ప్రత్యక్ష వ్యాఖ్యానం చేశారు. 'వాక్' పత్రికకు 24 సంవత్సరాలుగా విష్ణు సహస్రనామ గాథలు అనువదిస్తున్నారు. అనేక సేవా కార్యక్రమాలలో పాలుపంచుకుంటున్న వీరు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పలు పురస్కారాలు అందుకున్నారు.

★★★

## 29. విశిష్ట కల, గళా కారిణి ఝాన్సీ – కె.వి.కుమారి

వయస్సు 71 సంవత్సరాలు. ఆకాశవాణి పెక్స్‌గా 36 సంవత్సరాల అనుభవం రిటైర్ అయ్యాక పలు పదవులు నిర్వర్తించారు ..పిల్లలప్రోగ్రాంలో అక్కయ్యకు ప్రేమ లేఖలుతో ఆబాలగోపాలాన్ని ఆకట్టుకున్నారు. కథ, కవిత నాటకం, రూపకం, వ్యాసం, గేయం, నానీలు, నవల, పత్రికా కాలమ్ వంటి అన్ని ప్రక్రియలోనూ రచనలు చేశారు అనువాదాలు చేశారు పత్ర సమర్పణలు చేశారు. దాశరథి స్మారక బహుమానం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తమ సాహితీవేత్త బహుమానం, కొలకలూరి విశ్రాంతమ్మ పురస్కారం, సాహిత్య రత్న పురస్కారం సమైక్య భారతి విశిష్ట ప్రతిభ మూర్తి అవార్డు, సినారె జీవన సాఫల్య పురస్కారం, ఏఎన్నార్ ప్రతిభా పురస్కారం వంటి అనేక జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పురస్కారాలను పొందారు. తెలుగు విశ్వవిద్యాలయం కీర్తి పురస్కారం కూడా అందుకున్నారు.

## 30. జర్నలిజపు వర్ణమాల - డా. తిరుమల నీరజ

వీరి వయస్సు70 సం.లు. మద్రాసు విశ్వవిద్యాలయం నుండి ఎం.ఏ., పిహెచ్.డి. పట్టాలు పొందారు. తెలుగు, తమిళ, ఆంగ్ల, హిందీ భాషలలో నిష్ణాతలైన వీరు. జర్నలిజంలో పీజీ డిప్లొమా చేశారు. "జక్కన విక్రమార్కచరిత్ర" అనేది వీరి సిద్ధాంతగ్రంథవిషయం. ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలో 16 ఏళ్లు, ఆదివారం అనుబంధంలో 9 ఏళ్లు, ఎమెస్కో పబ్లిషింగ్ హౌస్‌లో 9 ఏళ్లు, జర్నలిస్టుగా 34 సంవత్సరాలు సేవల నందించారు. ఆంగ్ల, తమిళ గ్రంథాలను తెలుగులోనికి అనువదించారు. ఇప్పటికీ ఆర్య సమాజ్ వారికి హిందీ గ్రంథాలను తెలుగులోనికి అనువాదం చేస్తున్నారు. తమిళ నిఘంటువును తెలుగు లోనికి తెచ్చే పనిలో ఉన్నారు. తమిళంలోని కంబరామాయణాన్ని తెలుగులోకి అనువదిస్తున్నారు. ఐ లవ్ వాట్ ఐ డూ - ఐ డూ వాట్ ఐ లవ్ అనేది వారి నినాదం.

★★★

## 31. సరస్వతీ పాత్రి, బహుభాషా భూషణి - డా. పుట్టపర్తి నాగపద్మిని

వీరి వయస్సు 70 సం.లు. వీరు పుట్టపర్తి దంపతుల చతుర్ధ పుత్రిక. హిందీలో పీ.హెచ్.డీ, తెలుగు ఎం.ఏ.తో డిప్లొమోలు చేసారు. ఇప్పుడు సంస్కృతంలో ఎం.ఏ. చేస్తున్నారు. వీరి రచనలు పలు ప్రక్రియల్లో హిందీ, తెలుగు భాషలలో ప్రచురితమయ్యాయి. అంతర్జాతీయ, జాతీయ కవితా సంకలనాలలో వచ్చాయి. దూరదర్శన్, SVBC , హిందూ ధర్మం, జయ జయ శంకర మొ., టీ.వి.లలో ఎన్నో ఆధ్యాత్మిక ప్రసంగాలు చేశారు. గత 20 సంవత్సరాలుగా తిరుమల వేంకటేశుని బ్రహ్మోత్సవాల్లో ప్రత్యక్ష ప్రసార హిందీ వ్యాఖ్యతగా వాక్సేవలందిస్తూ ఉన్నారు. శివతాండవాన్ని హిందీలోకి అనువదించారు. 'పుట్టపర్తి రచనల్లో భారతీయ సంస్కృతి' అన్న పరిశోధన గ్రంధాన్ని సమర్పించారు. దేశ విదేశాలలో ఎన్నో పురస్కారాలను సత్కారాలను అందుకున్నారు.

★★★

## 32. తెలుగు సాహితీ భారతి - డా. సి. భవానీ దేవి

వీరి వయస్సు 70 సం.లు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలో ఉపకార్యదర్శిగా పదవీ విరమణ చేశారు.వీరు తెలుగు, హిందీ భాషలలో ఎం.ఏ చేశారు. 'స్వాతంత్ర్యానంతర తెలుగు-హిందీ కవిత్వం తులనాత్మక పరిశీలన' అనే అంశంపై పరిశోధన పత్రం సమర్పించి డాక్టరేట్ పొందారు. విద్యార్థి దశలోనే రచన వ్యాసాంగం ప్రారంభించిన వీరు గత అర్ధ శతాబ్ది కాలంలో 56 రచనలను విలువరించారు. వాటిలో 17 కవిత్వ సంపుటాలు, 4 కథా సంపుటాలు, 4 నవలలు, 7 బాల సాహిత్య రచనలు, రెండు నియో సాహిత్య రచనలు, ఏడు అనువాద రచనలు, మూడు వ్యాస సంపుటాలు, 12 ఇతర ప్రక్రియ రచనలు ఉన్నాయి. కేంద్ర సాహిత్య అకాడమీ అనువాదకురాలిగా ఉన్నారు. పలు ప్రభుత్వ కార్యక్రమాలకు, సాహితీ సాంస్కృతిక కార్యక్రమాలకు మూడు దశాబ్దాలుగా వ్యాఖ్యాత్రిగా సేవలందించారు. 42 ప్రతిష్టాత్మక పురస్కారాలు అందుకున్నారు.

★★★

## 33. చేమంతికల మత్తడి – బి. లీలారెడ్డి

వీరి వయస్సు 70 సంవత్సరాలు. వృక్ష, జీవ, రసాయన శాస్త్రాలలో పట్టభద్రురాలు. సికింద్రాబాద్ దక్షిణ మధ్య రైల్వే, అకౌంట్స్ డిపార్ట్‌మెంట్‌లో పని చేసారు. 'చామంతి' అనే కలం పేరుతో రచనలు చేస్తుంటారు. 63 సామాజిక అంశాలకు ప్రాముఖ్యత కల్పిస్తూ వీరు రాసిన 'సేమంతికలు' రవీంద్ర భారతిలో హైమవతి భీమన్న గారి చేతులమీదుగా ఆవిష్కరణ జరిగింది. అనేక సంకలనాలలో వీరి కవితలు ప్రచురించబడ్డాయి. 'చేమంతి పోలెండ్ ప్రయాణం' అని 30 ఎపిసోడ్లతో ట్రావెలాగ్ రాశారు. అది ముద్రణకు సిద్ధంగా ఉంది. సామాజిక సేవ వైపు కూడా అడుగులు వేస్తున్న వీరు గిడుగు రామ్మూర్తి పంతులు ఫౌండేషన్ వారి ఉత్తమ కవితాసంపుటి అవార్డు, యద్దనపూడి సులోచనా రాణి స్మారక అవార్డు వంటి ప్రముఖ అవార్డులు కైవసం చేసుకున్నారు.

★★★

## 34. వివిధ రంగాల మెలి మలుపు – కేతవరపు శోభారావు

వీరి వయస్సు 79 సం.లు. తెన్నేటి వేంకట సుబ్బలక్ష్మిగా తెలుగునాట వీరు సుపరిచితులు. బి.ఎ, ఎం.ఎ సాహిత్య రత్న చేశారు. అడ్వర్‌టైజింగ్ రంగంలో పనిచేశారు. మనం రోజు టీవీలో చూసే సంతూర్ సబ్బు యాడ్‌కి జింగిల్ చేసింది వీరే. వీరికి అనేక రంగాలలో ప్రవేశం ఉన్నది.వీరు హైదరాబాద్, దూరదర్శన్ ఆర్టిస్ట్, రేడియో ఆర్టిస్ట్, సంగీతము, నాట్యము, స్క్రిప్ట్, కొరియోగ్రఫీ చేస్తూనే కొన్ని అడ్వర్‌టైజ్‌మెంట్‌కి మోడల్‌గా, డబ్బింగ్ ఆర్టిస్ట్‌గా ఇలా వివిధ రంగాలలో గుర్తింపును తెచ్చుకొని విశేష ప్రతిభను కనబరిచారు. వీరు రచించి డైరెక్ట్ చేసిన 'అత్తా కోడలు' నాటిక ప్రదర్శించిన ప్రతి చోట అనేక ప్రశంసలు అందుకుంది. 'శ్రీ సరస్వతి జననం' సంగీత నృత్య నాటికు రచన నృత్య దర్శకత్వం చేసారు. భారతదేశ 50వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఢిల్లీ దూరదర్శన్ నుంచి ప్రసారమైన 'మాకొద్దీ తెల్లదొరతనం' అనే గీతానికి కొరియోగ్రఫీ చేసే చేశారు.

★★★

## 35. జీవన కథా చిత్రాల దీవి – బీనాదేవి

బీనా దేవి అంటే ఒకరు కాదు. ఇద్దరు. భాగవతుల నరసింగరావు, బాలా త్రిపురసుందరి దేవి. వెరసి బీనా దేవిగా మనందరికీ సుపరిచితులు. చిన్నప్పటినుండి నాన్నగారి దగ్గర ఉన్న ఇంగ్లీష్, తెలుగు సాహిత్యాలు చదివిన ప్రభావమే తన రచనలకు కారణం అంటారు. ఇద్దరం కలిసి రచనలు చేసాము కాబట్టి బినా దేవి అనే పేరే సరియైనది అంటారు వారు. కథలు, నవలలు, బినాదేవియం పేరుతో ఆటోబయోగ్రఫీ రచించారు. సాహిత్య అకాడెమీ అవార్డు, కథానిలయం రావిశాస్త్రి అవార్డ్ ఎన్నో అవార్డులను అందుకున్నారు.

★★★

## 36. అక్షర మందార మకరంద – అరవింద

వీరి వయస్సు 90 సం.లు. ఇది ఈ రచయిత్రి కలం పేరు. ఈ రచయిత్రి పూర్తి పేరు అన్నంరాజు సుగుణ మణి. ఆంధ్ర యూనివర్సిటీ నుంచి గోల్డ్ మెడల్ అందుకున్న గ్రాడ్యుయేట్.. కాలేజీ రోజుల్లోనే రచన మొదలు పెట్టినా, 1959లో ఆంధ్రపత్రికలో ప్రచురితమైన కథ 'అల్లుడు మంచితనం' మొదటి మైలురాయి.వీరు వందకు పైగా కథలు రాశారు. వీరి కథలు, నవలలు ఎక్కువ శాతం వివిధ పోటీలలో బహుమతులు గెలుపొందినవే. 'పగిలిన ప్రతిమ', 'ఆవలిగట్టు' వంటి పదికి పైగా నవలలు ప్రచురించారు.పిల్లల నవలలు, చిన్న కథలు, వచన కవితలు వంటి వాటితో పాటు వందకు పైగా వివిధ కథలు ప్రముఖ వార, మాస పత్రికలలో ప్రచురింపబడ్డాయి. ధర్మనిధి పురస్కారం, ఉత్తమ గ్రంథ పురస్కారం, సుశీల నారాయణరెడ్డి వంటి అనేక పురస్కారాలను వీరు అందుకున్నారు.

★★★

## 37. విభిన్న సాహిత్య పూదోట – ఆచంట ఉమాదేవి

వీరి వయస్సు 82 సంవత్సరాలు. బీఎస్సీ, బీఈడీ చేశారు. వీరు రాసిన 8 నవలలు పేరున్న వార, పక్ష, మాస పత్రికలలో ప్రచురించబడ్డాయి. తన పేరుతో పాటుగా వీరు శ్వేత, శ్వేతాంబరి అనే కలం పేరుతో కూడా రచించారు. అనేక ప్రముఖ దినపత్రికలలో వీరు రచించిన 24 కథలు ప్రచురించబడ్డాయి. కొన్ని కథలు పోటీలకు బహుమతులను తెచ్చిపెట్టాయి. వీరి కథలు కొన్ని సంకలనాలలో కూడా ప్రచురించబడ్డాయి.

★★★

## 38. సామాన్యుల కథల దీవి – డి. సుజాతాదేవి

ప్రముఖ తెలుగు కథా రచయిత్రి. వయసు 80. వీరు రచించిన ఆటలో అరటిపండు చిన్న పిల్లల కథాసంకలనానికి 2013 భారత సాహిత్య అకాడమీ పురస్కారము వరించింది. 'ఆహ్వానం' తెలుగు సాహిత్య పత్రిక, ఆంధ్రమహిళా సభ పబ్లికేషన్స్ విభాగం, సీపీ బ్రౌన్ అకాడమీల్లో అసిస్టెంట్ ఎడిటర్‌గా పనిచేశారు. 25కు పైగా ప్రకటితమైన ఆమె రచనల్లో 18 పిల్లలవే. రెండుసార్లు NCERT వారిచే, మాడభూషి మెమోరియల్, నన్నపనేని బాల సాహిత్య పురస్కారం, కోడూరి లీలావతి స్మారక బహుమతి వంటివెన్నో అవార్డులు సుజాత గారు అందుకున్నారు.

★★★

## 39. 20 సాహిత్య చూడమణులు – సత్యవాడ సోదరీమణులు

సత్యవాడ సోదరీమణులుగా ప్రసిద్ధి చెందిన సత్యవాడ రఘునాథమ్మ వయసు 76, సత్యవాడ సూర్యకుమారి వయసు 70. వీరు బహుముఖ ప్రజ్ఞావంతులు. జమీందారీ కుటుంబంలో పుట్టిన వీరు పుట్టుకతో అంధులు. ఈ జంట అనేక కథలను వ్రాసింది. కవితలను, గేయాలను రచించి కవులుగా, పాటలు పాడి గాయనీమణులుగా ప్రసిద్ధి చెందారు ఈ సోదరీమణులు. వీరు 100కు పైగా కథలు వ్రాశారు. 5 కథాసంపుటాలను వెలువరించారు. 6 పుస్తకాలు ప్రకటించారు. నాటికలు రచించారు.సోదరీమణులు రేడియో వినడం ద్వారా తమ జ్ఞానాన్ని పెంచుకున్నారు. సంగీత సాహిత్యాలలో తమదైన ఒక గుర్తింపును సంపాదించుకున్నారు. వీరిలో చిన్నవారైన సూర్యకుమారి వీణావాదనలో కూడా నిష్ణాతురాలు. వీరు సత్య సాహితి అనే సాహిత్యసంస్థను స్థాపించారు. శివరామ సంగీత శిక్షణా కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. ఉగాది పురస్కారం, తెలుగు విశ్వవిద్యాలయం కీర్తి పురస్కారం అందుకున్నారు.

## 40. ప్రాచీన సాహిత్యాభిలాషిణి - ముదిగొండ సీతారామమ్మ

వీరు భాషా ప్రవీణ. 30 ఏళ్ళ పాటు తెలుగు మీడియం కాన్వెంట్‌ను నిర్వహించారు. పద్య రచయిత్రి. వీరు దాదాపుగా 13 శతకాలు రాసారు. పద్యాలతో పొడుపు కథలు, వ్యాసమంజరి, మినీ కథలు, కంద మత్త కోకిల వృత్తాలలో పద్యాలు, 300కు పైగా పుస్తక సమీక్షలు తెలుగు అనువాదాలు చేశారు.108 వృత్తాలలో యాభై పద్యాలతో శివాష్టోత్తరం ఇలా దాదాపు 200 వృత్తాలలో తన రచనలు సాగించారు. పలు ప్రముఖులు నిర్వహించిన దిగునిత చతుర్గణిత అష్టావధానాలు ద్విశతావధానాలలో వీరు పాల్గొన్నారు.ఆంధ్ర సారస్వత సమితి వారి పురస్కారంతో పాటు ఎన్నో పురస్కారాలను అందుకున్నారు.

★★★

## 41. కన్నడ తెలుగు సాహిత్యవారధి - డాక్టర్ రాజేశ్వరి దివాకర్ల

వయస్సు 71. తండ్రిగారు కళా ప్రపూర్ణ దివాకర్ల వెంకటావధాని డాక్టరేట్ చేసిన వీరి సిద్ధాంత గ్రంథం తెలుగులో ప్రబంధ రూపములు పొందిన సంస్కృత నాటకములు. వీరి రచనా అనుభవం కవిత్వం, పరిశోధన, వ్యాసం, కథారచన, విమర్శ, అనువాద రంగాల్లో జరిగింది. 3 కవితా సంపుటులు ప్రచురించారు. రెండు సిద్ధాంత గ్రంథాలు 60కి పైగా కథలు. కన్నడ నుంచి తెలుగులోకి అనువాదాలు చేశారు. అనేక సాహితీ వ్యాసాలు, తులనాత్మక విమర్శ, వివిధ, సావనీర్లలో వచ్చాయి. శేషేంద్ర అవార్డు, వంగూరి ఫౌండేషన్ ఉగాది పురస్కారం వంటి పలు అవార్డులను అందుకున్నారు.

★★★


పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం
మాతృవందనం

# 50 మంది రచయిత్రులకు 'మాతృవందనం' పురస్కారాలు

నారాయణగూడ, న్యూస్‌టుడే: హైదరాబాద్ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, సీతాస్ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త నిర్వహణలో మంగళవారం వర్సిటీలోని ఎన్టీఆర్ కళామందిరంలో 'మాతృవందనం' (షష్టిపూర్తి కలాలకు సత్కారం) కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు 50 మంది రచయిత్రులకు మాతృవందనం పురస్కారాలు అందజేసి సన్మానించారు. తెలుగు వర్సిటీ ఉపాధ్యక్షుడు ఆచార్య తంగెడ కిషన్‌రావు అధ్యక్షతన జరిగిన సభలో జవహర్‌లాల్ నెహ్రూ వాస్తుకళ, లలితకళల విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ఆచార్య కవిత దరియాణిరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మహిళా రచయిత్రులను గుర్తించి సత్కరించడం అభినందనీయమని, అమ్మలు ఇళ్లనే కాదూ రచనల ద్వారా సమాజాన్ని సంస్కరించగలరని ఆమె పేర్కొన్నారు. సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ మాట్లాడుతూ.. అమ్మను మించిన దైవం లేదన్నారు. వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య భట్టు రమేశ్, చిత్రవాణి డిప్యూటీ డైరెక్టర్ అయినంపూడి శ్రీలక్ష్మీ, ట్రస్ట్ వ్యవస్థాపకురాలు రాణి నల్లమోతులు పాల్గొన్నారు.




'మాతృవందనం' పురస్కార గ్రహీతలతో ఆచార్య కవితా దరియాణిరావు, ఆచార్య తంగెడ కిషన్‌రావు, రిజిస్ట్రార్ ఆచార్య భట్టు రమేశ్, మామిడి హరికృష్ణ, రజనీప్రియ, రాణి నలమోతు

వార్త

# 'షష్టిపూర్తి కలాల'కు మాతృవందనం

## మాతృమూర్తులను సన్మానించడం వారి ఆశీస్సులు పొందడమే :

## పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం విసి ఆచార్య తంగెడ కిషన్‌రావు




మాతృవందన పురస్కార స్వీకర్తలైన షష్టిపూర్తి కలాల మహిళా సాహితీమూర్తులతో దర్యానిరావు, కిషన్‌రావు, రమేష్, హరికృష్ణ తదితరులు

**హైదరాబాద్ (నాంపల్లి), ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** మహిళా సాహితీమూర్తుల షష్టి పూర్తి కలాలకు మాతృవందనం పురస్కారాలతో సత్కారమంటే వారిని సన్మానించడం కాదు... వారి నుండి ఆశీస్సులు పొందడమేనని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య తంగెడ కిషన్ రావు అన్నారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, సీతాస్ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో అయినంపూడి శ్రీలక్ష్మి నిర్వహణలో నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో మహిళా సాహిత్యమూర్తుల షష్టిపూర్తి కలాలకు మాతృవందనం పురస్కారాల ప్రదాన ఘనసత్కార కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన జవహర్‌లాల్ నెహ్రూ వాస్తుకళ, లలితకళల విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షు రాలు ఆచార్య కవిత దర్యానిరావు, ఆచార్య తంగెడ కిషన్ రావు విశిష్ట అతిథులు రాష్ట్రపతి నిలయం మేనేజర్ డా. కె.రజనీప్రియ, తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ, తెలుగు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య భట్టురమేష్, రాణి నల్లమోతు తదితరులతో కలిసి సాహితీమూర్తులైన 43 మంది మహిళామణుల షష్టిపూర్తి కలాలకు మాతృవందనం పురస్కారాలను ప్రదానం చేశారు. ఈ పురస్కారాలు గొప్ప టానిక్ వంటివి, ఆరోగ్య ప్రదాతలని, అన్నింటికీమించి తెలుగు విశ్వవిద్యాలయానికి, విద్యార్థులకు, సాహిత్యప్రియులందరికీ స్ఫూర్తిదాయకమని అభిప్రాయపడ్డారు. భట్టు రమేష్ స్వాగతోపన్యాసంలో ఈనాటి 43 మంది మాతృవందనం పురస్కార గ్రహీతలు షష్టిపూర్తి కలాలే కాకుండా వివిధ కళారూపాల్లో నిష్ణాతులు కూడా ఉన్నారని, మహిళామూర్తుల్లోని వివిధ రకాల ప్రతిభా పాటవాలను గుర్తించి పైకితీసుకురావచ్చో ఈ మూడేళ్లలో వంద మందికి మాతృ వందనం పురస్కారాలు అందించడమే నిదర్శనమన్నారు. మామిడి హరికృష్ణ అమ్మలకు మనం ఏమీచేసినా, ఎంతచేసినా తక్కువే అని అభిప్రాయపడ్డారు. ప్రపంచంలో అమ్మలకు మించిన గొప్ప ప్రణాళికా రూపకర్తలుండరని, కుటుంబాన్ని ఒడిదుడుకులు లేకుండా సజావుగా నడిపిస్తూ అభ్యుదయ మార్గంలో పయనించేందుకు మూలకారకులు మార్గదర్శకులు వారేనని కొనియాడారు. మాతృవందన పురస్కార స్వీకర్తల్లో డా. పుట్టపర్తి నాగపద్మిని, డా. తిరుమల నీరజ, తెన్నేటి మాణిక్యాంబ, గౌరి తంగబేలు, ఆకెళ్ళ విశాలాక్షి, మాడభూషి లలితాదేవి, అరుణావ్యాస్, డా. రాజేశ్వరి దివాకర్ల, సత్యవాణి, ద్రోణంరాజు సుబ్బలక్ష్మి తదితరులున్నారు.

Date: 01/05/2024, Edition: Hyderabad(Hyderabad Main), Page: 6
Source : https://epaper.vaartha.com/

వార్త

# 'షష్టిపూర్తి కలాల'కు మాతృవందనం

## మాతృమూర్తులను సన్మానించడం వారి ఆశీస్సులు పొందడమే :

## పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం విసి ఆచార్య తంగెడ కిషన్‌రావు




మాతృవందన పురస్కార స్వీకర్తలైన షష్టిపూర్తి కలాల మహిళా సాహితీమూర్తులతో దర్భానిరావు, కిషన్‌రావు, రమేష్, హరికృష్ణ తదితరులు

**హైదరాబాద్ (నాంపల్లి), ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** మహిళా సాహితీమూర్తుల షష్టి పూర్తి కలాలకు మాతృవందనం పురస్కారాలతో సత్కారమంటే వారిని సన్మానించడం కాదు... వారి నుండి ఆశీస్సులు పొందడమేనని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య తంగెడ కిషన్ రావు అన్నారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, సీతాస్ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో అయినంపూడి శ్రీలక్ష్మి నిర్వహణలో నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో మహిళా సాహిత్యమూర్తుల షష్టిపూర్తి కలాలకు మాతృవందనం పురస్కారాల ప్రదాన ఘనసత్కార కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన జవహర్‌లాల్ నెహ్రూ వాస్తుకళ, లలితకళల విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షు రాలు ఆచార్య కవిత దర్యానిరావు, ఆచార్య తంగెడ కిషన్ రావు విశిష్ట అతిథులు రాష్ట్రపతి నిలయం మేనేజర్ డా. కె.రజనీప్రియ, తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ, తెలుగు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య భట్టురమేష్, రాణి నల్లమోతు తదితరులతో కలిసి సాహితీమూర్తులైన 43 మంది మహిళామణుల షష్టిపూర్తి కలాలకు మాతృవందనం పురస్కారాలను ప్రదానం చేశారు. ఈ పురస్కారాలు గొప్ప టానిక్ వంటివి, ఆరోగ్య ప్రదాతలని, అన్నింటికీమించి తెలుగు విశ్వవిద్యాలయానికి, విద్యార్థులకు, సాహిత్యప్రియులందరికీ స్ఫూర్తిదాయకమని అభిప్రాయపడ్డారు. భట్టు రమేష్ స్వాగతోపన్యాసంలో ఈనాటి 43 మంది మాతృవందనం పురస్కార గ్రహీతలు షష్టిపూర్తి కలాలే కాకుండా వివిధ కళారూపాల్లో నిష్ణాతులు కూడా ఉన్నారని, మహిళామూర్తుల్లోని వివిధ రకాల ప్రతిభా పాటవాలను గుర్తించి పైకితీసుకురావచ్చే ఈ మూడేళ్లలో వంద మందికి మాతృ వందనం పురస్కారాలు అందించడమే నిదర్శనమన్నారు. మామిడి హరికృష్ణ అమ్మలకు మనం ఏమిచేసినా, ఎంతచేసినా తక్కువే అని అభిప్రాయపడ్డారు. ప్రపంచంలో అమ్మలకు మించిన గొప్ప ప్రణాళికా రూపకర్తలుండరని, కుటుంబాన్ని ఒడిదుడుకులు లేకుండా సజావుగా నడిపిస్తూ అభ్యుదయ మార్గంలో పయనించేందుకు మూలకారకులు మార్గదర్శకులు వారేనని కొనియాడారు. మాతృవందన పురస్కార స్వీకర్తల్లో డా. పుట్టపర్తి నాగపద్మిని, డా. తిరుమల నీరజ, తెన్నేటి మాణిక్యాంబ, గౌరి తంగెబేలు, ఆకెళ్ళ విశాలాక్షి, మాడభూషి లలితాదేవి, అరుణావ్యాస్, డా. రాజేశ్వరి దివాకర్ల, సత్యవాణి, ద్రోణంరాజు సుబ్బలక్ష్మి తదితరులున్నారు.

Date: 01/05/2024, Edition: Hyderabad(Hyderabad Main), Page: 6
Source : https://epaper.vaartha.com/





వార్త

'షష్టిపూర్తి కలాల'కు మాతృవందనం

మాతృమూర్తులను సన్మానించడం వారి ఆశీస్సులు పొందడమే :

పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం విసి ఆచార్య తంగెడ కిషన్‌రావు





మాతృవందన పురస్కార స్వీకర్తలైన షష్టిపూర్తి కలాల మహిళా సాహితీమూర్తులతో దర్భానిరావు, కిషన్‌రావు, రమేష్, హరికృష్ణ తదితరులు

**హైదరాబాద్ (నాంపల్లి), ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** మహిళా సాహితీమూర్తుల షష్టి పూర్తి కలాలకు మాతృవందనం పురస్కారాలతో సత్కారమంటే వారిని సన్మానించడం కాదు... వారి నుండి ఆశీస్సులు పొందడమేనని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య తంగెడ కిషన్ రావు అన్నారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, సీతాస్ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో అయినంపూడి శ్రీలక్ష్మి నిర్వహణలో నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో మహిళా సాహిత్యమూర్తుల షష్టిపూర్తి కలాలకు మాతృవందనం పురస్కారాల ప్రదాన ఘనసత్కార కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన జవహర్‌లాల్ నెహ్రూ వాస్తుకళ, లలితకళల విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షు రాలు ఆచార్య కవిత దర్యానిరావు, ఆచార్య తంగెడ కిషన్ రావు విశిష్ట అతిథులు రాష్ట్రపతి నిలయం మేనేజర్ డా. కె.రజనీప్రియ, తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ, తెలుగు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య భట్టురమేష్, రాణి నల్లమోతు తదితరులతో కలిసి సాహితీమూర్తులైన 43 మంది మహిళామణుల షష్టిపూర్తి కలాలకు మాతృవందనం పురస్కారాలను ప్రదానం చేశారు. ఈ పురస్కారాలు గొప్ప టానిక్ వంటివి, ఆరోగ్య ప్రదాతలని, అన్నింటికీమించి తెలుగు విశ్వవిద్యాలయానికి, విద్యార్థులకు, సాహిత్యప్రియులందరికీ స్ఫూర్తిదాయకమని అభిప్రాయపడ్డారు. భట్టు రమేష్ స్వాగతోపన్యాసంలో ఈనాటి 43 మంది మాతృవందనం పురస్కార గ్రహీతలు షష్టిపూర్తి కలాలే కాకుండా వివిధ కళారూపాల్లో నిష్ణాతులు కూడా ఉన్నారని, మహిళామూర్తుల్లోని వివిధ రకాల ప్రతిభా పాటవాలను గుర్తించి పైకితీసుకురావచ్చే ఈ మూడేళ్లలో వంద మందికి మాతృ వందనం పురస్కారాలు అందించడమే నిదర్శనమన్నారు. మామిడి హరికృష్ణ అమ్మలకు మనం ఏమిచేసినా, ఎంతచేసినా తక్కువే అని అభిప్రాయపడ్డారు. ప్రపంచంలో అమ్మలకు మించిన గొప్ప ప్రణాళికా రూపకర్తలుండరని, కుటుంబాన్ని ఒడిదుడుకులు లేకుండా సజావుగా నడిపిస్తూ అభ్యుదయ మార్గంలో పయనించేందుకు మూలకారకులు మార్గదర్శకులు వారేనని కొనియాడారు. మాతృవందన పురస్కార స్వీకర్తల్లో డా. పుట్టపర్తి నాగపద్మిని, డా. తిరుమల నీరజ, తెన్నేటి మాణిక్యాంబ, గౌరి తంగెబేలు, ఆకెళ్ళ విశాలాక్షి, మాడభూషి లలితాదేవి, అరుణావ్యాస్, డా. రాజేశ్వరి దివాకర్ల, సత్యవాణి, ద్రోణంరాజు సుబ్బలక్ష్మి తదితరులున్నారు.

Date: 01/05/2024, Edition: Hyderabad(Hyderabad Main), Page: 6
Source : https://epaper.vaartha.com/


ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

01 May 2024 - Page 4
https://epaper.prajaprashna.com/clip/35885

# సాహితీ లోకంలో కనీవినీ ఎరుగని రీతిలో

# ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం మాతృ వందనం



నమస్తే తెలంగాణ

# జిందగీ 13

హైదరాబాద్ | ఆదివారం 28 ఏప్రిల్ 2024 www.ntnews.com





**అందరూ రచనలు చేయడం వేరు. అమ్మ రాయడం వేరు. అమ్మ రాతలో అభిమానం తొంగిచూస్తుంది. అనునయం హత్తుకుంటుంది. ఆవేశమూ అంతే రీతిలో హెచ్చరిస్తుంది. పడిశం పట్టిన సమాజానికి అమ్మ రాత మిరియాల చారు. చక్కటి అనుబంధాలను ఆవిష్కరించేటప్పుడు కమ్మటి పాలబువ్వ. మధురమైన ముచ్చట్లు పంచుకునేటప్పుడు అది తియ్యటి తేనెధార. సమాజం మీద ఆమె రచనల సంతకం పదికాలాలూ పదిలంగా ...ి ఉంటుంది. అలా అరవై ఏండ్లుగా రచనా వ్యాసంగాలను నిర్వహిస్తున్న అమ్మల కలాలకు షష్టిపూర్తి ...ోత్సవం జరుగుతున్నది. ఆ మహత్తర క్రతువుకు తెలుగు విశ్వవిద్యాలయం వేదిక అవుతున్నది. ...ేండ్లుగా 'మాతృవందనం' పేరిట అలరిస్తున్న ఈ కార్యక్రమం.. ఈ నెల 30న మరోసారి జరగనుంది.**

# అమ్మా నీకు వందనమే!



### ఆలోచన అలా...

### గుర్తించి.. సత్కరించి..

### ఏం చేస్తారంటే...

### అదే ఆనందం..

లక్ష్మీహరిత ఇంద్రగంటి

వీరగోని రజినీకాంత్ గౌడ్

అయినంపూడి శ్రీలక్ష్మి

---



# అంగ రంగ వైభవంగా మాతృవందనం



పురస్కార గ్రహీతలతో అతిథులు.



పురస్కార గ్రహీతలతో అతిథులు.

### సత్కార గ్రహీతలు వీరే :

# लेखिका अरविंदा को मातृवंदनम पुरस्कार से किया सम्मानित



**जमशेदपुरः** सोनारी स्थित अंकुर अपर्टमेंट में पोट्टी श्री रामुलु तेलुगु विश्वविद्यालय और सीतास चैरिटेबल ट्रस्ट द्वारा संयुक्त रूप से प्रसिद्ध लेखिका 90 वर्षीय अरिविंदा (एएस मणि) को सम्मानित किया गया. पिछले 60 वर्षों से अपनी रचनात्मक लेखनी से तेलुगु भाषा को समृद्ध करने और तेलुगु राष्ट्र को जागृत करने के लिए उन्हें मातृवंदनम पुरस्कार के रूप में शॉल ओढ़ाकर और साड़ी प्रदान कर सम्मानित किया गया. इस मौके पर झारखंड तेलुगु सेना के अध्यक्ष ईटी धर्माराव, नलिनी, ई.टी लक्ष्मी, शिव रामाराव, लीलावती, राज शेखर, प्रसाद राव आदि मौजूद थे.

हिंदी डेली
HINDI DAILY Telangana
04 May 2024 - Page 7

# लेखिका डॉ सुमन लता व ख्यातिप्राप्त लेखिका डॉ अहिल्या मिश्र को 'मातृवंदनम' पुरस्कार

**हैदराबाद 3 मई**
**(एजन्सी),**
----------------------------

विश्व विद्यालय के सभागार में पोट्टि श्रीरामुलु तेलुगु विश्व विद्यालय और सितास चैरीटेबल टस्ट्र के संयुक्त तत्वाधान में प्रतिष्ठात्मक 'मातृवंदनम' पुरस्कार प्रदान किए गए।





इस वर्ष तेलुगु भाषी हिंदी लेखिका डॉ सुमन लता एवं हिन्दी साहित्य जगत की लब्ध प्रतिष्ठित व ख्यातिप्राप्त लेखिका डॉ अहिल्या मिश्र को साहित्य में योगदान हेतु विशेष रूप से 'मातृवंदनम' सम्मान से सम्मानित किया गया। इन दोनों साहित्यकारों का सम्मानित होना हिंदी साहित्य जगत के लिए गर्व का विषय है। ग़ौरतलब है कि पिछले वर्ष यह पुरस्कार डॉ सी वसंता और डॉ मणिक्यंबा को दी गई थी। इसी क्रम में लगभग 40 अन्य महिलाओं को पुस्तक लेखन के आधार पर अपने अपने क्षेत्रों में उनके विशिष्ट कार्यों के लिए 'मातृवंदनम' पुरस्कार से नवाज़ा गया। विशिष्ट लेखिकाओं के साथ-साथ संगीत, समाज सेवा तथा भारतीय संस्कृति के विकास के लिए विभिन्न क्षेत्रों में योगदान दे रहीं साठ वर्ष उम्र पार कर चुकी महिलाओं को सम्मानित किया गया। अवसर पर तेलुगु और हिंदी साहित्यकारों ने डॉ सुमन लता और डॉ अहिल्या मिश्र हेतु बधाइयाँ दीं गई।

# हिन्दी मिलाप

## 'मातृवंदनम' पुरस्कार समारोह आयोजित





पोट्टि श्रीरामुलु तेलुगु विश्वविद्यालय और सीतास चैरिटेबल ट्रस्ट के संयुक्त तत्वावधान में आयोजित 'मातृवंदनम' पुरस्कार समारोह के दौरान डॉ. सुमन लता एवं डॉ. अहिल्या मिश्र को सम्मानित किए जाने का दृश्य।

**हैदराबाद, 3 मई-(मिलाप ब्यूरो)** पोट्टि श्रीरामुलु तेलुगु विश्वविद्यालय और सीतास चैरिटेबल ट्रस्ट के संयुक्त तत्वावधान में विश्वविद्यालय के सभागार में 'मातृवंदनम' पुरस्कार समारोह का आयोजन किया गया।

आज यहाँ जारी प्रेस विज्ञप्ति के अनुसार, अवसर पर विशिष्ट लेखिकाओं के साथ संगीत, समाज सेवा तथा भारतीय संस्कृति के विकास के लिए विभिन्न क्षेत्रों में योगदान दे रहीं साठ वर्ष की उम्र पार कर चुकी महिलाओं को सम्मानित किया गया।

कार्यक्रम के अन्तर्गत इस वर्ष तेलुगु भाषी हिन्दी लेखिका डॉ. सुमन लता एवं हिन्दी साहित्य जगत की प्रतिष्ठित लेखिका डॉ. अहिल्या मिश्र को साहित्य में योगदान हेतु विशेष रूप से 'मातृवंदनम' सम्मान से सम्मानित किया गया। गौरतलब है कि पिछले वर्ष यह पुरस्कार डॉ. सी. वसंता और डॉ. मणिक्यंब को दिया गया था।

इसी क्रम में लगभग 40 अन्य महिलाओं को पुस्तक लेखन के आधार पर अपने क्षेत्रों में उनके विशिष्ट कार्यों के लिए 'मातृवंदनम' पुरस्कार से नवाज़ा गया।

Hindi Milap Edition
May 4, 2024 Page No. 16
Powered by: erelego.com

## పద్యరచయిత్రి సీతారావమ్మకు మాతృవందనం పురస్కారం

బాపట్ల, ఏప్రిల్ 26 : బాపట్లకు చెందిన ప్రముఖ రచయిత్రి ముదిగొండ సీతారావమ్మకు పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వారి మాతృవందనం పురస్కారం లభించింది. ఈ ఏడాది పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, సితాస్‌చారిటుబల్‌ట్రస్ట్ సంయుక్త నిర్వహణలో సీతారావమ్మను ఎంపిక చేశారు. పురస్కారాన్ని అక్షరయాన్ బాపట్ల జిల్లా తరుపున కవయిత్రి పత్తిపాటి సుభాషిణి నివాసం వద్ద శుక్రవారం అందజేశారు. సీతారావమ్మ 6 దశాబ్దాల సాహిత్య సేద్యంలో అనేక అవధానాలలో పృచ్ఛకురాలిగా ఉన్నారని మూడు పదుల శతకాలను రచించారని, అనేక పురస్కారాలు అందుకున్నారని కొనియాడారు. పురస్కారగ్రహీత పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, సీతాస్ చారిటుబల్‌ట్రస్ట్‌వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి డాక్టర్ పీసీ.సాయిబాబు, సాహితీవేత్త మల్లికార్జునరావు, రాజేశ్వరి, డాక్టర్ శ్రీనివాస్, బాలకాత్యాయని, తేజస్వి, పణిదూర్జటి తదితరులు పాల్గొని సీతారావమ్మ సేవలను కొనియాడారు.

# మీ వార్త

తెలుగు డిజిటల్ దినపత్రిక

## సాహితీ లోకంలో కనీవినీ ఎరుగని రీతిలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం మాతృ వందనం





mi varta news digital daily Page 4 01 May 2024 https://epaper.mvartanews.com/clip/7434

# షష్టిపూర్తి రచయిత్రుల జీవన చిత్రం @ 2025



## మాతృవందనం - 2025
## పురస్కార గ్రహీతలు @ 30

1. శోభిరాల బాలాత్రిపురసుందరి (92)
2. శ్రీమతి పవని నిర్మల ప్రభావతి (86)
3. మేజర్ డా. సి సత్యవాణి (83)
4. వాణి సరోజినీ లక్కరాజు (83)
5. డా. పి చిరంజీవిని కుమారి (83)
6. డా. సి వసుంధర (81)
7. లింగమనేని సుజాత (80)
8. తాతా కామేశ్వరి (80)
9. అద్దంకి లక్ష్మి (79)
10. డా. భమిడిమఱ్ఱి కమలాదేవి (78)
11. డా. తన్నీరు జయప్రద (77)
12. డా. కె. శ్రీదేవి (76)
13. పద్మావతి పులిమి (75)
14. జి. సత్యవాణి (74)
15. డా. ఉషారాణి కోగంటి(74)
16. మద్దాళి నిర్మల (73)
17. వేరు పండా మృదుభాషిణి (73)
18. డా. షహనాజ్ బతుల్ (72)
19. మంథా అన్నపూర్ణ (72)
20. జంధ్యాల కుసుమకుమారి (71)
21. వాడ్రేవు వీరలక్ష్మి (71)
22. షేక్ కాసింబి (71)
23. రామలక్ష్మి మోచర్ల (71)
24. గంగరాజు పద్మజ (70)
25. మద్దూరి రాజ్యశ్రీ (70)
26. విజయశ్రీ కుప్పా (70)
27. అవధానుల విజయలక్ష్మి (70)
28. సర్వమంగళ గౌరి (70)
29. ధూళిపాళ అన్నపూర్ణ (70)
30. లలితావర్మ (70)

## 1. శ్రీమతి శోభిరాల బాలా త్రిపుర సుందరి

వయస్సు : 92 సం.లు, ఎం.ఏ. చదివిన వీరు శ్రీకాకుళం డిగ్రీ కాలేజీ లెక్చరర్‌గా పనిచేశారు. మీరు త్రిభాషా పండితురాలు. హిందీ సాహిత్యం నుండి మూడు నవలలను తెలుగులోకి అనువదించారు. వాటిలో కాళిదాసు కథ "ఆషాడస్య ప్రథమ దివసే" అనే ప్రేమకథను తెలుగులోకి అనువదించారు. ఇది బాగా ప్రాచుర్యం పొందింది. మరొక నవల ఆచార్య చతుర సేన్ గారి "హిందీ రామాయణం" తెలుగులో నవలగా తీసుకొచ్చారు. ఇందులో రాక్షసులు, వారి పూర్వపు వంశాల గురించిన సవివర సమాచారం ఉంది. ఆమ్రపాలి అనే మరో నవలను అనువదించారు కానీ అనారోగ్య సమస్యల వల్ల ప్రచురించ లేకపోయారు.

★★★

## 2. డా. మేజర్ చల్లా సత్యవాణి

వయస్సు 83 సంవత్సరాలు, మీరు హిందీ పొలిటిక్స్ సైకాలజీలో ఎంఏ చేశారు ఎంఈడి ఎంఫిల్ చేసి పిహెచ్డి అందుకున్నారు. దాదాపు 29 సంవత్సరాలు లెక్చరర్‌గా ఉద్యోగం చేశారు. 40 కి పైగా వివిధ రంగాలలో పుస్తకాలు ముద్రించారు. కళాశాలలో రాజకీయ శాస్త్ర విభాగంలో అధ్యాపకురాలిగానే కాక NCC ఆఫీసర్‌గా కూడా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించి మేజర్ రేంజ్‌లో పదవి విరమణ చేశారు. NCC adult education ద్వారా అనేక సామాజిక ప్రయోజనమైన కార్యక్రమాలు నిర్వహించారు.

★★★

## 3. వాణి సరోజినీ లక్కరాజు

వయస్సు : 83 సం.లు, ఉస్మానియా యూనివర్సిటీలో బిఐ చేసిన వీరు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వ్యవహార శాఖ ఆఫీసులో సూపరింటెండెంట్‌గా పనిచేశారు. మానవ సరళి అనే వచన కవితా సంకలనం, సమాజ దర్పణం, సప్త గిరీశుని శతకం అను రెండు శతకాలను రచించారు. సుందరకాండ శతకం కృష్ణం వందే జగద్గురుం పద్య సంకలనం సీతారాములపై 30 పద్యములతో పద్యమాలిక ఇవి అముద్రితములు. మీరు విజయవాడ రేడియో కార్యక్రమాలలో పాల్గొన్నారు. కృష్ణా జిల్లా తిరువూరులో వీరికి సన్మానం జరిగింది, శ్రీమతి నరసింహారావు లక్ష్మీదేవి మెమోరియల్ వారిచే విశిష్ట మహిళా పురస్కారం వంటి అనేక పురస్కారాలను మీరు అందుకున్నారు.

★★★

## 4. డా. పి. చిరంజీవినీ కుమారి

వయసు 83 సంవత్సరాలు, స్వాతంత్ర్య సంగ్రామంలో తూర్పుగోదావరి గ్రంథాన్ని రచించారు. బిఏ తెలుగులో యూనివర్సిటీ స్వర్ణ పథకాన్ని అందుకున్న వీరు ఇంగ్లీషు మ్యాథమెటిక్స్‌లో బిఈడి చేశారు ఇంగ్లీష్ లిటరేచర్ ఫిలాసఫీలలో ఎంఏ చేశారు. ఎథికల్ వాల్యూస్ ఇన్ వాల్మీకి రామాయణలో పీహెచ్డీ చేశారు. లిటరేచర్ ఉమెన్ మూమెంట్ సామాజిక అభివృద్ధిలో ముందుండే వీరు ఫౌండర్ మెంబర్ ఆఫ్ ఎ యు పి జి సెంటర్‌గాను భారతీయ విద్యా భవన్ ఆఫ్ మేనేజ్‌మెంట్ కోర్స్‌కి డైరెక్టర్ గారు ఏపీ స్టేట్ ప్రైవేట్ కాలేజెస్ మేనేజింగ్ అసోసియేషన్‌కి ఆర్గనైజింగ్ సెక్రటరీగాను వర్కర్స్ ఎడ్యుకేషన్ సొసైటీ లైబ్రరీ కాకినాడకు ప్రెసిడెంట్‌గాను పనిచేశారు. ఐడియల్ కాలేజ్ ఆఫ్ ఆర్ట్ అండ్ సైన్సెస్‌లో అధ్యాపకురాలుగా 40 సంవత్సరాలు చేసారు. 16 సంవత్సరాలు ప్రిన్సిపల్‌గా సేవలందించారు. తెలుగు కవితలకు సంబంధించి మూడు పుస్తకాలు వెలువరించారు. రష్యాలోని రచయిత్రుల నువ్వు గురించి లేత మందారాలు రక్తసింధూరాలు అనే రచన చేశారు. ఇంకా ఆర్మీనియా కథలు తూర్పుగోదావరి జిల్లా చరిత్ర సంస్కృతి వంటి రచనలు, గోదావరి కథలు అలలు కథల సంకలనం, సామాజిక మరియు స్త్రీల అంశాలకు సంబంధించి 80 వ్యాసాలు రాశారు. దాదాపు 22 టాక్స్‌ను నిర్వహించారు మీరు మంచి విమర్శకురాలు, ప్రస్తుతం ఐడియల్ గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్‌కు సెక్రటరీ అండ్ కరస్పాండెంట్‌గా వ్యవహరిస్తున్నారు.

★★★

## 5. డా.సి వసుంధర

వయస్సు: 81 సం.లు, నెల్లూరు జిల్లా దువ్వూరులో పుట్టిన వీరు ప్రస్తుతం చెన్నైలో ఉంటున్నారు. వివాహానంతరం ప్రైవేటుగా PUC, ఆనీ,ఈ చేసి నెల్లూరులోని S V G S కాలేజీలో లెక్చరర్‌గా చేశారు. వీరి భర్త గారు సుప్రసిద్ధ చరిత్రకారులైన డా. సి వి రామచంద్రరావు గారు. 60 సం.లుగా రచనలు చేస్తున్నారు. హోతా పద్మినిగారి నవలాసమీక్షకు బహుమతి లభించింది. వేటూరిప్రభాకర శాస్త్రిగారిని గూర్చి రాసిన వ్యాసం చూచి వారి కుమారులు ఆనందమూర్తిగారు ఫోన్ చేసి ఆశీర్వదించారు. ప్రస్తుతం ఆరుద్ర గారి సమగ్రాంధ్ర సాహిత్యం అన్న గ్రంథాన్ని గూర్చి ఏఐ నుండి వెలువడే 'సిరిమల్లె' అనే మాస పత్రికలో సమగ్రంగా, సంగ్రహంగా రాస్తున్నారు. దాదాపు 195 కథలు రాశారు. 25కు పైన ఉపన్యాసాలు ఇచ్చారు.

## 6. లింగమనేని సుజాత

వయస్సు : 80 సం.లు, కృష్ణాజిల్లా దొండపాడులో పుట్టిన వీరు ప్రస్తుతం చెన్నైలో ఉంటున్నారు. MA, PhD. చెన్నైలోని రాజధాని కళాశాలలో తెలుగు ఆచార్యులుగా పనిచేశారు. సుజాత గారు కథలు, కవితలు, వ్యాసాలు రాస్తుంటారు. ఇప్పటి వరకు 90 కథలు వ్రాశారు. ఆకాశవాణి చెన్నై కేంద్రం నుండి ప్రసారమైనవి 12 కథలు, శ్రీ వాసవిమిత్రలో ప్రచురితమైనవి 22 కథలు,మరో 40కథలతో "సుజాత కథలు" అనే పుస్తకం 2020లో ప్రచురించారు. తరువాత "మనిషి కథలు" అనే పుస్తకం ప్రచురించారు.

★★★

## 7. తాతా కామేశ్వరి

వయస్సు 80. సం.లు, విజయనగరం జిల్లాలో వీరు జన్మించారు. కొన్నాళ్లు రైల్వేలో టైపిస్టుగా పనిచేశారు వివాహానంతరం వెస్ట్ బెంగాల్లో నివసించారు. వీరు వెలుగు, అర్పణ, నివేదన అనే మూడు కథా సంకలనాలను, రెండు వంటల పుస్తకాలను వెలువరించారు. వీరి కథలు కొన్ని సంకలనాలలో చోటుచేసుకున్నాయి. మీరు రచించిన కథలలో 'ఆనంద నిలయం', 'ఆనాటి సినిమా', 'దిక్కుతోచని వేళ' వంటివి మంచి పేరు తెచ్చిపెట్టాయి. వీరు అనేక సన్మానాలను, సత్కారాలను పొందారు.

★★★

## 8. అద్దంకి లక్ష్మి

వయస్సు: 79 సం.లు, రాజమహేంద్రవరంలో జన్మించిన వీరు ప్రస్తుతం నవీముంబైలో ఉంటున్నారు. బి ఏ బి ఈ డి చేసి బాంబే మున్సిపల్ కార్పొరేషన్‌లో ఉపాధ్యాయురాలిగా సేవలను అందించారు. వీరు ఆల్ ఇండియా రేడియో, తెలుగు కేంద్రం, ఢిల్లీలో 4 ఏళ్లు తెలుగులో వార్తలు చదివారు. ఎంప్లాయ్‌మెంట్ న్యూస్ మీడియాలో నాలుగేండ్ల అనుభవం ఉన్నది. 'కవిత కుసుమాలు' అనే కవిత సంపుటిని వెలువరించారు. వీరు రచించిన 20 పేరడీ పాటలు వివిధ దినపత్రికలలో ప్రచురించబడ్డాయి. కవితలు, గేయాలు, వ్యాసాలు, నాటకాలు పద్యాలు, గజల్స్, కథలు వంటి అనేక ప్రక్రియలలో వీరు 4000కు పైగా రచనలు చేసి అనేక ప్రశంసా పత్రాలను పొందారు. వీరి రచనలకుగాను రెండుసార్లు ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్సులో వీరి పేరు నమోదయింది.

★★★

## 9. డాక్టర్ భమిడిమర్రి కమలాదేవి

వయస్సు 78 సం.లు, వీరు న్యూఢిల్లీలో ఉంటారు. ఎం ఏ బీఈడీ ఎంఈడి చేశారు పిహెచ్.డిలో గోల్డ్ మెడలిస్ట్ యూనివర్సిటీ ఫస్ట్ వచ్చారు ఈశ్వరి దేవి సహని మెమోరియల్ బహుమతిని గొలుసు రామానుజన్మ మెమోరియల్ బహుమతిని అందుకున్నారు. 12 సంవత్సరాలు తెలుగు అధ్యాపకురాలిగా సెయింట్ థెరీసా కళాశాల ఏలూరులో 20 సంవత్సరాలు ఆంధ్ర పాఠశాల న్యూఢిల్లీలో ఉద్యోగ బాధ్యతలు నిర్వహించారు. కమల మంజరి కవిత సంకలనం, అమృత వర్షిని డిజిటల్ కవితా సంపుటి, ది డ్రగ్స్ అనే నవలికను తీసుకొచ్చారు. దాదాపు 5 వేల వరకు కవితలు చిన్న కథలు వ్యాసాలు పత్ర సమర్పణలు వ్రాశారు.

★★★

## 10. డా. తన్నీరు జయప్రద

వయసు : 77 సం.లు, మీరు తెలుగులో, సైకాలజీలో ఎంఏ చేశారు. ఎల్.ఎల్.బి, పిహెచ్.డి. చేశారు. వీరేశలింగం గారి రచనలలో వివిధ వ్యవస్థలు విరి సిద్ధాంత గ్రంథము. శ్రీమతి కందుకూరి రాజ్యలక్ష్మి మహిళా కళాశాల రాజమహేంద్రవరంలో తెలుగు శాఖలో రీడర్‌గా పదవీ విరమణ చేశారు. తర్వాత 13 సంవత్సరాలు మానస ఆసుపత్రిలో సైకాలజిస్ట్‌గా సేవలను అందించారు. వీరి రచనలు వ్యాసాలు, కవితలకు సంబంధించి 10కి పైగా పుస్తకాలు వెలుపడ్డాయి. అష్టావధానాలలో కవి సమ్మేళనాలలో తరచూ పాల్గొంటారు. స్థానికంగానేకాక కలకత్తా ఆంధ్రా అసోసియేషన్ వంటి పలు సంస్థలచే అతిథిగా ఆహ్వానింపబడి సత్కరించబడ్డారు.

# 11. శ్రీమతి కె శ్రీదేవి

వీరు శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీలో ఏం ఏ చేశారు. ఆధునిక కవులు-కృష్ణశాస్త్రి సౌందర్య దృష్టిలో ఎంఫిల్ చేశారు. శ్రీ కృష్ణదేవరాయ యూనివర్సిటీలో ప్రాచీన తెలుగు కావ్యాలలో విఫల మనోరథ స్త్రీ పాత్రలు విషయం పై పిహెచ్.డి. చేశారు. వృత్తి: నంద్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆంధ్ర ఉపన్యాసకురాలిగా పనిచేశారు. 2005వ సంవత్సరంలో ఆనాటి ముఖ్యమంత్రివర్యులు డాక్టర్ రాజశేఖర్ రెడ్డి గారిచే ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు. ప్రముఖ దినపత్రికలలో 50కి పైగా సాహిత్య వ్యాసాలు రాశారు. రచనల విషయానికి వస్తే కావ్యకాదంబిని అనే కవితా సంపుటిని, ఆనంద దీప్తి అనే వ్యాసాల సంకలనాన్ని, అక్షరం నా ఆయుధం, శిఖరాలు, జీమూత వాహనుడు, వసంత సేన వంటి 17 వ్యాస సంపుటులను  వెలువరించారు. 2011లో స్వాప్నిక శిల్పాలు అనే కవితా సంకలనాన్ని తీసుకువచ్చారు 16 కథలు, 33 నవలలు ప్రచురించారు 25 సాహిత్య వ్యాసాలను రేడియో కొరకు రాశారు. వీరు రాసిన కవితా సంకలనం పై ఒకరు ఎంఫిల్ పట్టాను పొందారు.

★★★

# 12. డా. పద్మావతి పులిమి

వయస్సు: 75 సం.లు, సత్తెనపల్లి, గుంటూరు జిల్లా ఆంధ్రప్రదేశ్‌లో పుట్టిన వీరు హిందీ లిటరేచర్‌లో MA, B.Ed చేశారు. తెలుగు విశారద, న్యూట్రిషన్ కోర్సులు చేశారు. ప్రైవేట్ డిగ్రీ కాలేజీ లెక్చరర్‌గా 35 సంవత్సరాల అనుభవం ఉంది. ఆకాశవాణి హైదరాబాదు వారు హిందీ కవులు గురించి రాసిన వీరు వ్యాసాలు ప్రసారం చేశారు. పలు పత్రికలలో వీరి వ్యాసాలు ప్రచురితమయ్యాయి. వీరు 2000 పైగా తెలుగు కవితలను, 300కు పైగా హిందీ కవితలను వ్రాశారు. నానీలు, హైకులు, సున్నితాలు వంటి పలు ప్రక్రియల్లో రచనలు చేశారు. 1. అమృత ధారలు (తెలుగు కవితా సంకలనం), 2. దివిటీలు (లఘు కవితా సంకలనం), 3. జీనే కా నామ్ జిందగీ (హిందీ కవితా సంకలనం), 500 మోరల్ వ్యాసాలను హిందీ నుంచి తెలుగులోకి అనువదించి గాయత్రి పరివార్ సంస్థకు అందించారు. మహమ్మద్ ప్రవక్త యొక్క జీవిత గాథను, నవ్యాన బౌద్ధులు, శివాజీ చరిత్రను హిందీ నుంచి తెలుగులోకి అనువదించారు. ఇంకా పలు కావ్యాలను తెలుగు నుండి హిందీలోకి అనువదించారు. వీరు ద్విభాష రచయిత్రిగా పేరుగాంచి అనేక సన్మానాలు సత్కారాలు, బిరుదులు పొందారు.

★★★

# 13. జి. సత్యవాణి

వయస్సు : 74 సం.లు, ఆంధ్ర యూనివర్సిటీలో ఎంఏ బీఈడీ చేశారు. వీరి ప్రచురిత గ్రంథాలు. ఆంధ్ర పత్రికలో ప్రచురితమైన వ్యాసాలను మనసులు పేరిట ప్రచురించారు. కలకత్తాలో అరవిందుల వారి రచనలకు ప్రభావితురాలై వారి రచనలను “అరవిందుల కావ్యం’ ’గా అనువదించారు. సావిత్రి పై వచ్చిన రచన “డాన్ టు గ్రేటర్ డాన్”ను తెలుగులోకి “ఉషోదయం నుంచి మహోదయం వరకు”గా అనువదించారు. “శ్రీమాతా అరవిందుల జీవితం” అను వీరి రచనను ఎమ్మెస్ గో వారు ప్రచురించారు. సావిత్రి సత్యవంతుల కథను ప్రత్యేకంగా తీసుకొని రాయబడిన 24000 వాక్యాల మహాకావ్యం సావిత్రి. ఇందులో మానవ పరిణామం, ఆధ్యాత్మికత, యోగం అని పొందుపరచబడ్డాయి. శంకర పాదుల సుదీర్ఘ కవిత “లవ్ అండ్ డెత్”ని ప్రేమ మృత్యువుగా అనువదించారు.

## 14. డా. మేజర్ చల్లా సత్యవాణి

వయస్సు 83 సంవత్సరాలు, మీరు హిందీ పాలిటిక్స్ సైకాలజీలో ఎంఏ చేశారు ఎంఈడి ఎంఫిల్ చేసి పిహెచ్డి అందుకున్నారు. దాదాపు 29 సంవత్సరాలు లెక్చరర్‌గా ఉద్యోగం చేశారు. 40కి పైగా వివిధ రంగాలలో పుస్తకాలు ముద్రించారు. కళాశాలలో రాజకీయ శాస్త్ర విభాగంలో అధ్యాపకురాలిగానే కాక NCC ఆఫీసర్‌గా కూడా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించి మేజర్ రేంజ్‌లో పదవి విరమణ చేశారు. NCC adult education ద్వారా అనేక సామాజిక ప్రయోజనమైన కార్యక్రమాలు నిర్వహించారు.

★★★

## 15. మద్దాలి నిర్మల

వయస్సు : 73సం.లు, కృష్ణాజిల్లా విజయవాడలో ఉంటారు. వృత్తిరీత్యా ఆదాయపు పన్ను శాఖ అధికారిగా బాధ్యతలు నిర్వర్తించారు. 2011 డిసెంబర్లో పదవి విరమణ చేశారు. ఆంధ్ర సచిత్ర వార పత్రికలో ప్రచురితమైన మొదటి కథ "ఇది ప్రశ్న, ఏది జవాబు"తో మొదలైన వీరి రచనా ప్రస్థానం అనేక పత్రికలకు విస్తరించింది. ఎన్నో కథలకు బహుమతులు కూడా వచ్చాయి. వీరు 'క్షమయా ధరిత్రి' అనే పేరుతో 2012లో ఒక కథా సంపుటిని విలువరించారు. మీరు ప్రధానంగా కథా ప్రక్రియనే అనుసరిస్తున్నప్పటికీ అప్పుడప్పుడు కవితలు వ్యాసాలు కూడా వ్రాస్తుంటారు. అనేక సన్మానాలను సత్కారాలను పొందారు.

★★★

## 16. ఎం మృదుభాషిణి

వయస్సు: 73 సం.లు, బి.ఎస్.సి. బి.ఇ.డి. చేసిన వీరు ఎం.పి.పి. స్కూలు వి.టి. అగ్రహారం; విజయనగరంలో ఉపాధ్యాయురాలుగా పనిచేశారు. ఇక రచనా వ్యాసాంగం విషయానికి వస్తే.. దాదాపుగా ఆధ్యాత్మిక రచనలే చేశారు. నవవిధభక్తి మార్గాలు, రామాయణం–పాత్రల సౌశీల్యం, శ్రీహరి అవతారాలు వంటి నాలుగు పుస్తకాలను ప్రచురించారు సీడీల రూపంలో... గీతా గానామృతం మరియు హరిహరాదులకు సంకీర్తనలు 108 పాటలు ఎనిమిది సిడీలలో ఒక్కొక్క దానిలో 9 పాటలు రచించారు. శ్రీకృష్ణ శతక పద్యాలను తాత్పర్య సహితంగా భాగవత కథా వివరణలతో ప్రతి పాఠశాలకు ఒకటి అందించాలని ప్రయత్నం చేస్తున్నారు.

★★★

## 17. మాలా కుమార్

వయస్సు 73 సం.లు, మాల కుమార్ మనకి పరిచయమైన వీరి పేరు కమల పరచ. మీరు చైల్డ్ డెవలప్‌మెంట్‌లో పిజి డిప్లమో చేశారు బొంబాయిలో బ్యూటిషన్ కోర్స్, కంప్యూటర్ కోర్సు చేశారు. వీరికి నాలుగు యూట్యూబ్ చానల్స్, సాహితీ అనే బ్లాగు ఉన్నాయి. వీరి భర్త పరచ ప్రభాత్‌కుమార్. రిటైర్డ్ ఆర్మీ ఆఫీసర్. వీరి రచనలు: ఏమండీ కథలు, నీ 'జతగా నేనుంటాను' కథల సంపుటి. 'నులి తెచ్చిన గ్రీష్మం' దయాస్పోరా నవల, నేను నోచిన నోములు. ఎన్నో పుస్తక సమీక్షలు చేశారు. వీరి కథలు 'నీ జతగా నేనుండాలి', 'మా ఆయన బంగారం' ఉత్తమ కథలుగా పాఠకుల మనసులను చూరగొని అవార్డులు అందించాయి.

★★★

## 18. డా. షహనాజ్ బతుల్

వయస్సు : 72 సం.లు, పశ్చిమగోదావరి జిల్లా ఏలూరులో పుట్టిన వీరు ఆంధ్ర యూనివర్సిటీలో ఎంఎస్సీ చేశారు. గణితంలో ఆనీఖి ఐ.ఐ.టీ ఖరగ్పూర్‌లో చేశారు. జె.ఎన్.టీ.యు.లో ప్రొఫెసర్‌గా పదవీ విరమణ చేశారు. జీవితచక్రం నవలను ప్రచురించారు. 300కు పైగా సప్తపదులు 'భావాల షహోనా' శీర్షికతో ప్రచురించారు. 24 కథలసంపుటి "మట్టిలో మాణిక్యం" శీర్షికతో ప్రచురించారు. దాదాపు 1000కి పైగా పంచపదులు రాసారు. మీరు ఈ రచనలుగాను ఇను సంస్థల నుంచి ఈ ప్రశంస పత్రాలు అందుకున్నారు.

★★★

## 19. శ్రీమతి మంథా అన్నపూర్ణ

వయస్సు: 72 సం.లు, మీరు మెట్రిక్యులేషన్ వరకు చదివారు. ప్రస్తుతం హైదరాబాదులో ఉంటున్నారు. 'కదిలే కాలమా', 'కొలనులో వెన్నెల' అనే రెండు కవిత సంపుటాలను వెలువరించారు. పలు సాహితీ సమూహాలలో అనేక కవితలను రచించారు. సన్మాన సత్కారాలను అందుకున్నారు.

★★★

## 20. ప్రొ. మాదిరెడ్డి అండమ్మ

వయస్సు 72 సం.లు, అండమ్మ గారు నల్గొండ జిల్లా మునుగోడులోని కొరటకల్ అనే గ్రామంలో జన్మించారు. ఆరో తరగతి వరకే గ్రామంలో ఉండటంతో ఏడు ఎనిమిదవ తరగతులు హైదరాబాదులో చదివారు. పదవ తరగతి తర్వాత వివాహమైంది. వీరి చదువుకోవాలనే తపన వివాహనంతరం మూడు సంవత్సరాల డిగ్రీను ఒకేసారి ప్రథమ శ్రేణిలో పాస్ అయ్యేలా చేసింది. అటు తర్వాత ఎంఏ, ఎం.ఫిల్ చేశారు. ఫీల్డ్ వర్కర్‌గా ఉద్యోగం వచ్చింది నాయని కృష్ణకుమారి, బిరుదు రాజు రామరాజు వంటి దిగ్గజాలతో కలిసి పని చేశారు. తెలుగు భాషా వికాసం కోసం ఆణిముత్యాలు, అరుణ కిరణాలు, గ్రామదేవతల పూజాద్రవ్యాలు వంటి గొప్ప గ్రంథాలు రచించారు. అంతేగాక 200 గ్రామాలు పర్యటించి తెలుగు భాషా పదాలు, మాండలికాలు, వ్యావహారిక పదాలు, తాళపత్ర గ్రంథాలను సేకరించిన గొప్ప పరిశోధకురాలు వీరు. వారి కృషికి గుర్తింపుగా ఎన్నో అవార్డులు రివార్డులు వరించాయి. వీరి వద్ద ఎందరో పరిశోధక విద్యార్థులు పిహెచ్.డి. పట్టాలను సాధించారు. నిర్మొహమాటం, నిర్మల మనస్తత్వం, సమయపాలనకు వీరు ప్రతీక. ఒక సందర్భంలో ఎన్నికల్లో ఏకంగా ఎన్టీఆర్ పై పోటీ చేశారు. పోరాట పటిమ లో నాటి రుద్రమ్మ నేటి అండమ్మ.

★★★

## 21. జంధ్యాల కుసుమ కుమారి

వయసు 71 సం.లు, వీరు తెలుగులో ఏం.ఏ చేశారు. వృత్తిరీత్యా సచివాలయంలో సంయుక్త కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. మీరు "అఖిలం మధురం" రచన ద్వారా మహాప్రభు వల్లభాచార్యుల చరిత్రను వెలువరించారు. పంచ సహస్రావధాని జంధ్యాల సుబ్రహ్మణ్య శాస్త్రి గారి జీవన సాహిత్యము, విద్వన్మణి అనే రచన చేశారు. తెలుగు వెలుగు మూసి సుపదా ఋషిపీఠం వంటి సంచికలలో విరి వ్యాసాలు వెలువడ్డాయి. సచివాలయం చేతన సాంస్కృతిక సంస్థ నిర్వహించిన అభివృద్ధి సమ్మేళనాల్లో పాల్గొన్నారు. తిరుపతిలో సంస్కృత విశ్వవిద్యాలయం వారు నిర్వహించిన శతాబ్ది ఉత్సవాల సందర్భంగా, కాకినాడలో జరిగిన అంతర్జాతీయ తెలుగు మహాసభల కవి సమ్మేళనంలో సత్కారాలు పొందారు. లండన్‌లో తెలుగు సాంస్కృతిక సంస్థ TAL వారు నిర్వహించిన బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ గారి శతావధానంలో అవధాన అంశాలలో పాల్గొన్నారు.

★★★

## 22. వాడ్రేవు వీరలక్ష్మీదేవి

వయస్సు 71 సం.లు, వీరు విశాఖపట్నం జిల్లా కొయ్యూరు మండలంలోని కృష్ణ దేవి పేట గ్రామంలో జన్మించారు. గిరిజన గ్రామం నుండి వచ్చిన వీరు పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేశారు. తమ ప్రాంతంలో మొదటి తెలుగులో మొదటి మహిళా రచయితగా పేరుపొందారు. వీరి రచనా వ్యాసాంగమంతా స్త్రీ సమస్యల పైన సాగింది. 24 క్యారెట్ కథ, ఆకులో ఆకునై, సత్యాన్వేషి చలం, కొండఫలం మరికొన్ని కథలు, మా ఊళ్లో కురిసిన వాన, వెల్లువ మొదలైనవి. వీరు "రెండు ప్రయాణాలు","మెలుకువ నిచ్చే అనుభవం", "శేషాలికలు" వంటి అనేక వ్యాసాలు రాశారు. తెలుగు యూనివర్సిటీ, ఆంధ్ర యూనివర్సిటీ నుండి పురస్కారాలు, సుశీల నారాయణ రెడ్డి వంటి అనేక పురస్కారాలు వీరు పొందారు.

★★★

## 24. షేక్ కాసింబీ

వయస్సు 71 సం.లు, వీరు గుంటూరులో నివసిస్తుంటారు. వీరు అంతశ్చేతన, జీవితం పేరు, చూస్తుండగానే కవితా సంకలనాలు తెలుగులో వెలువరించారు. కాఫీనిక్స్ కవితా సంకలనాన్ని హిందీలో రచించారు సి. భవానీ దేవి గారి కథా సంపుటి 'తప్తశిల'ను తెలుగు నుండి హిందీలోకి అనువదించారు. ఆల్ ఇండియా రేడియోలో దాదాపు 27 హిందీ కార్యక్రమాలలో పాల్గొన్నారు. విజయవాడ, విశాఖపట్నం ఏఐఆర్ ద్వారా కవితా పఠనం చేశారు. విజయవాడ దూరదర్శన్ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పొయెట్రీ వెయిటింగ్‌లో జిల్లాస్థాయిలో బహుమతి అందుకున్నారు. కొసరాజు ఆర్తి మెమోరియల్ వారి నుండి ఇంకా పలు సాహితీ సంస్థల నుండి నగదు బహుమతులను సన్మానాలను అందుకున్నారు. ★★★

★★★

## 24. రామలక్ష్మి మోచర్ల

వయస్సు: 71సం.లు, వీరు తెలుగులో ఎం ఏ, సంస్కృతంలో కోవిద, హిందీలో భూషణ చేశారు. వీరు కథలో వ్యాసాలు నాటికలు గేయాలతో అక్షర శిల్పాలు అనే రచనను నానిల రచన అక్షర మందారాలు, హాసికా అనే నాటికల సంపుటిని, ఏక వింశతి భక్తి గీతాలను రచించారు. సుమారు 50 పుస్తకాలకు ముందుమాటలు సమీక్షలు చేశారు. రేడియో దూరదర్శన్ కార్యక్రమాలలో పాల్గొన్నారు. శ్రీ పరాసరి మహిళా సేవా సంస్థ కు అధ్యక్షురాలిగా వయోవృద్ధుల సంక్షేమ సంఘం మహిళా విభాగం కార్యదర్శిగా మరి కొన్ని సంస్థలకు ట్రస్టీగా సేవా, సహాయ, సమయ, సలహాలను అందిస్తున్నారు. వంశీ ఇంటర్నేషనల్ అవార్డు, నందమూరి తారకరామారావు అవార్డును, సోషల్ వర్క్‌కుగాను మల్లాది సుబ్బమ్మ, మదర్ తెరిసా ఇందిరాగాంధీ మొదలగు అవార్డులను అందుకున్నారు. సంఘహిత, అమ్మమనసు వంటి బిరుదులను పొందారు.

★★★

## 25. గంగరాజుపద్మజ

వయస్సు 70 సం.లు, రిటైర్డ్ టీచర్. సమాజసేవకురాలు. కళాంజలి అనే సంస్థను అక్క జానకితో కలిసి నడిపారు.పిల్లలు మహిళలకు వివిధ పోటీలు నిర్వహించిన ఈమె రేడియో ప్రోగ్రాంలు (హిందీ తెలుగు) పిల్లలు పెద్దల చేత ఇప్పించారు. మలక్పేట అంధబాలలకి ఉచిత సేవ అందించారు.హిందీ పరీక్షలు నిర్వహించిన ఈమె కరోనా టైంలో ఆగిపోయాయని చెప్పారు.మల్లాది సుబ్బమ్మ గారులాంటి మహిళలను "కళాంజలి" సంస్థ తరుపున సన్మానించారు.

★★★

## 26. మద్దూరి రాజ్యశ్రీ

వయస్సు 70 సం.లు, ఏమేస్కో సంస్థాపకులు ఎమ్మెస్ రావు గారి కుమార్తె వీరు. గుంటూరులో జన్మించారు. నాగార్జున జూనియర్ కాలేజీలో ఆంగ్ల అధ్యాపకురాలిగా 30 సంవత్సరాల అనుభవం కలదు. ఆర్ష విద్యా తరంగిణి యూట్యూబ్ ఛానల్ ద్వారా ఆన్‌లైన్‌లో అద్వైత వేదాంత బోధన చేశారు. మీరు రచించిన గ్రంథాలు 65 పైచిలుకు. వాటిలో ముఖ్యంగా మంతెన సత్యనారాయణ రాజు గారివి నాలుగు గ్రంధాలు తెలుగు నుంచి ఆంగ్లంలోనికి, జై కో పబ్లికేషన్ వారికి 20 పుస్తకాలు ఆంగ్లం నుంచి తెలుగుకు అనువదించారు. భగవద్గీత, ఉపనిషత్తులు, బ్రహ్మ సూత్రాలు, స్వామి పరమార్ధానంద జై బోధనలు ఆధారంగా ఆర్ష విద్యా తరంగిణి ప్రచురణలు 20 చేశారు. మంతెనవారిచే అనువాద సరస్వతి బిరుదును, ఆర్ష విద్యా తరంగణి వారిచే స్వర్ణకంకణ ధారణ, అజోవిభో కందాళం అమెరికా వారిచే సన్మానాన్ని అందుకున్నారు. ఇంకా ఇతర సత్కారాలను ఎన్నో పొందారు.

★★★

## 27. కుప్పా విజయశ్రీ

వయస్సు 70 సం.లు, హైదరాబాదులో పుట్టిన వీరు సంస్కృతంలో ఎం.ఏ, ఎంఫిల్ చేశారు. పీహెచ్.డి.లో గోల్డ్ మెడల్ అందుకున్నారు. 2015లో పదవి విరమణ చేశారు. మీరు 20 పుస్తకాలు ప్రచురించారు. కుంకుమ పూజ చేసుకునే స్త్రీలకు సులభంగా అర్థమయ్యేందుకు లలితా సహస్రనామాల అర్థాలను సరళ భాషలో “లలిత సహస్రనామావళి సరళ వ్యాఖ్య”గా రచించారు. ఈ గ్రంథాన్ని శృంగేరి పీఠ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విధు శేఖర భారతి గారు ఆవిష్కరించారు. మీరు రాసిన హాస్య కథకి గాను విశిష్ట మహిళా పురస్కారంతోపాటు ఎన్నో సత్కారాలు అందుకున్నారు.

★★★

## 28. అవధానుల విజయలక్ష్మి

వయస్సు 70 సం.లు, ఉస్మానియా యూనివర్సిటీలో బీఎస్సీ చదివారు. వివాహానంతరం ICWA చేసి ఉద్యోగంలో చేరి అంచలంచెలుగా ఎదిగి ఫైనాన్స్ మేనేజర్‌గా పదవీ విరమణ చేశారు. 1970లో ఆంధ్రప్రభకు రాసిన అద్దము ప్రతిబింబము కథతో మీరు రచన వ్యాసాంగం ప్రారంభమయింది. వీరి కథలు ఎక్కువగా పోటీ కథలకు బహుమతులు అందుకున్నాయి. వీరు మూడు పుస్తకాలను ప్రచురించారు వెన్నెల నీడలు కథల సంపుటి గూడు బండి బతుకులు నవల దీపిక మృదుల రెండు నవలికల సంపుటి. 51 మంది రచయితలతో కలగూరగంప అనే కథల సంకలనాన్ని వెలువరించారు.

★★★

## 29. సర్వ మంగళ గౌరి

వయస్సు 70 సం.లు, తెలుగు సాహిత్యం పై ఎంఫిల్ చేశారు. వీరు బి.ఎ, ఎం.ఎ.లలో యూనివర్సిటీ గోల్డ్ మెడలిస్ట్. **వృత్తి :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఏపీ స్టడీ సర్కిల్లోనూ, ఇప్పుడు తెలంగాణ స్టడీ సర్కిల్ అసిస్టెంట్ ప్రొఫెసర్ గాను పనిచేస్తున్నారు. హైదరాబాద్ స్టడీ సర్కిల్, ఏఐఎస్ స్టడీ సర్కిల్‌లలో విజిటింగ్ ప్రొఫెసర్‌గా కొనసాగుతున్నారు. LASIPS పోటీపరీక్షలకు 40 సంవత్సరాలుగా బోధన అందిస్తున్నారు. వీరి దగ్గర చదువుకున్న అనేక మంది విద్యార్థులు రెండు రాష్ట్రాలలో అత్యున్నత పదవులలో ఉన్నారు. ఇక రచన వ్యాసంగానికి వస్తే సంప్రదాయ సాహిత్యంలో స్త్రీ మనో విశ్లేషణ, వ్యాస కల్హారాలు, కొన్ని పద్యాలు-ఎన్నో విషయాలు, జ్యోతిలక్ష్మి సినిమా-ఒక విశ్లేషణ మిధునం సినిమా-ఒక పరిశీలన. మీరు రాసిన గల్పికలు వివిధ పత్రికల్లో ప్రచురితమయ్యాయి. **అముద్రిత రచనలు:** తొలి స్త్రీవాది మొల్ల, గరిమ (నవల), వీరు స్టార్ లెక్చరర్‌గా గుర్తింపు పొందారు. ఉత్తమ విద్యావేత్తగా పూర్వ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు గారిచే సన్మానం అందుకున్నారు. వంశీ ఇంటర్నేషనల్ వారిచే, ఉషా పత్రిక వారిచే ...ఇలా ఎన్నో అవార్డులను, సన్మానాలను, బిరుదులను అందుకున్నారు.

★★★

## 30. లలితావర్మ

వయస్సు 70 సం.లు, వీరు విశ్రాంత ఉపాధ్యాయిని. పదవీ విరమణ అనంతరం రచనా వ్యాసాంగంపై దృష్టి పెట్టారు. **ముద్రిత రచనలు:** అరుంధతి @ 70; కథా సంపుటి. హవేలీ; సాంఘిక కాల్పనిక థ్రిల్లర్ నవల, కలిసుందామా!, తరుణిమ నవలలు. గులకరాళ్లు కవిత సంపుటి. వివిధ కథా కవితా సంకలనాలలో వీరి రచనలు చోటుచేసుకున్నాయి. ప్రముఖ పత్రికలలో వీరి రచనలు ముద్రించబడ్డాయి. గిడుగు రామ్మూర్తి జాతీయ పురస్కారం, ఎన్టీఆర్ స్మారక జాతీయ పురస్కారం, అమృతలత అవార్డు వంటి అనేక అవార్డులను వీరు అందుకున్నారు.


అక్షరయాన్ (TWWF)






సీతాస్ చారిటబుల్ ట్రస్ట్, అక్షరయాన్ (TWWF), అభిజ్ఞ భారత్ ఆర్గనైజేషన్
సంయుక్త నిర్వహణలో
స్వీకర్తలు






# రవీంద్రభారతిలో మాతృవందనం




**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** రవీంద్రభారతిలో మాతృ వందనం కార్యక్రమం ఆహ్లాద వాతావరణంలో జరిగింది. సీతాస్ చారిటబుల్ ట్రస్ట్, అక్షరయాన్ అభిజ్ఞ భరత్ సంయుక్త నిర్వహణలో 70 ఏళ్ళు పైబడ్డ రచయిత్రులకు సత్కారాలు చేశారు. ముందు అమ్మ మీద పాటలు పాడారు. శ్రీవాణి, యోగినేని శ్రీనివాస్ వేదిక మీదకు అతిథుల ఆహ్వానం పలికారు. రాష్ట్ర పూర్వ ఎన్నికల కమిషనర్ సి.పార్థసారథి, పీఆర్ఆర్‌డీ డైరెక్టర్ సృజన్, ఆత్మీయ అతిథులుగా సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ, సీనియర్ జర్నలిస్ట్, రచయిత పొన్నం రవిచంద్ర, రష్మీ కాండ్లికర్ విన్నర్, మిస్టర్స్ ఇండియా తెలంగాణ, సూపర్ క్లాసిక్ కేటగిరి, డా.దుంప శ్రీదేవి వ్యవస్థాపకురాలు, అభిజ్ఞా భారత్ ఆర్గనైజేషన్ విచ్చేసారు. రాణి నల్లమోతు వ్యవస్థాపకురాలు, సీతాస్ చారిటబుల్ ట్రస్ట్ స్వాగతోపన్యాసం పలికారు. అయినంపూడి శ్రీలక్ష్మి మాతృవందనం రిపోర్ట్ చెప్పారు. అనంతరం ముఖ్యఅతిథి సి.పార్థసారథి మాట్లాడుతూ మారుతున్న పరిణామాల దృష్ట్యా పుస్తకాలను డిజిటలైజ్ చెయ్యాలని, 70 ఏళ్ళ పైబడ్డప్పటికీ ఇంకా రాయాలన్న తపనతో అక్షరాసేద్యం చేస్తుండటం అందునా బ్లాగులు, యూట్యూబులు నిర్వహించటం సంతోషదాయకం అన్నారు. న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించిన పొన్నం రవిచంద్ర, గోగు శ్యామలను సత్కరించా రు. మాతృవందనం సత్కారాలు అందచేశారు. 2025 మాతృవందన పురస్కార గ్రహీతలకు పురస్కారాలు ఇచ్చారు.



గురువారం 22-5-2025 నేటినిజం హైదరాబాద్ 3

మాతృ దినోత్సవం సందర్భంగా ఈ నెల 25న రవీంద్రభారతిలో

## షష్ఠిపూర్తి కలాలకు మాతృవందనం



4 హైదరాబాద్ నేటినిజం గురువారం 22-5-2025

మాతృ దినోత్సవం సందర్భంగా ఈ నెల 25న రవీంద్రభారతిలో

## షష్ఠిపూర్తి కలాలకు మాతృవందనం

# షష్టిపూర్తి రచయిత్రుల జీవన చిత్రం @ 2026



# మాతృవందనం
## 2026 పురస్కార గ్రహీతలు @ 36

1. ప్రేమా శివరామన్
2. మంగళ కందూరు
3. భమిడి కమలాదేవి
4. బల్ల సరస్వతి
5. తారామతి కులకర్ణి
6. చర్ల మృదుల కుమారి
7. విమల ఆర్య సోమయాజుల
8. వడ్డాది లక్ష్మి సుభద్ర
9. పేరి భార్గవి.
10. కోనేరు కల్పన
11. డా. శకుంతలా రెడ్డి
12. నిర్మలా పళని వేలు
13. చుక్కాయపల్లి జయలక్ష్మమ్మ
14. చుండూరు శేషమాంబ
15. ఆచార్య మహాసముద్రం కోదండ రెడ్డి దేవకీ
16. నడిపల్లి సుబ్బలక్ష్మి
17. కల్లేపల్లి స్వర్ణ లలిత
18. రాజా వాసిరెడ్డి మల్లీశ్వరి
19. విజయా రంగనాథం
20. రామకూరు లక్ష్మి మాణిక్యాంబ
21. రాయదుర్గం విజయలక్ష్మి
22. అనితా గంగూలీ
23. దర్భ లక్ష్మి సుహాసిని
24. రుద్రపాక సామ్రాజ్యలక్ష్మి
25. యం. అరుణకుమారి
26. నందూరి అనురాధ
27. కస్తూరి మోచర్ల
28. కోగంటి శాంతిశ్రీ
29. తాటికోలపద్మావతి
30. కొరుపోలు కళావతి
31. మద్దూరి బిందు మాధవి
32. ఎడ్ల లక్ష్మి
33. అత్తలూరి విజయలక్ష్మి
34. వల్లూరి లీలావతి
35. డాక్టర్ జి ఎల్ కె దుర్గ
36. ముద్దు వెంకటలక్ష్మి

## 1. ప్రేమా శివరామన్

1932లో జన్మించారు. డా. ప్రేమ శివరామన్ గారి జీవన ప్రయాణం సేవ, త్యాగం, మానవతా భావాలకు అద్భుతమైన నిదర్శనం. భారత సైన్యంలో లెఫ్టినెంట్ (MNS) హోదాలో 1961–62 చైనా దాడుల సమయంలో టీమ్ లీడర్గా సేవలందించారు. అనంతరం తన సేవలను విరమించి అమెరికాకు వెళ్లి, వెయ్యి పడకల ఆసుపత్రిలో ఐసీయూ విభాగాల డైరెక్టర్గా పనిచేశారు. అక్కడే వృద్ధుల సేవ కోసం 32 పడకలతో జెరియాట్రిక్ ఆసుపత్రిని స్థాపించి విజయవంతంగా నిర్వహించారు. తరువాత 2003లో భారతదేశానికి, బెంగళూరుకు తిరిగి వచ్చారు. అప్పటి నుండి పేద మరియు అనాథ బాలికల విద్యాభివృద్ధికి, వారికి వృత్తి విద్య అందించి స్వయం సమర్థులుగా నిలబడేందుకు నిరంతరం సేవ చేస్తున్నారు. అలాగే వృద్ధులు, వికలాంగుల సంక్షేమం కోసం తమ ట్రస్ట్ ద్వారా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సామాజిక సేవలకు గుర్తింపుగా రెండేళ్ల క్రితం చెన్నైలో డాక్టరేట్ గౌరవ బిరుదు అందుకున్నారు. తమిళనాడు హోసూరులోని వేదాంత ఉత్సవ్‌లో శేష జీవితాన్ని విశ్రాంతి తీసుకోకుండా నిత్యం పనిపాటులతో గడుపుతూనే ఉన్నారు.

**డా. ప్రేమ శివరామన్ గారు రచించిన ప్రేరణాత్మక గ్రంథాలు:** 1. A Journey of a Girl Child - My Autograph. 2. Golden Years (మహిళలు ఆఫ్టర్ 60 ఎలా కేర్ తీసుకోవాలో 360 డిగ్రీస్‌లో ఆలోచించి.. ఆ వయసు నుంచీ తమ జీవితాన్ని ఏ విధంగా గడపాలి, ఆహార విహార – ఆరోగ్యాల పట్ల ఏ విధమైన జాగ్రత్త వహించాలన్న విషయమై వ్రాసిన ఆలోచనాత్మక రచన). ఈ పుస్తకాల ద్వారా వచ్చే ఆదాయం మరియు విరాళాలను పేదల విద్య, వృద్ధులు మరియు వికలాంగుల సంరక్షణ కోసం వినియోగిస్తున్నారు

★★★

## 2. మంగళ కందూరు

వయసు 90 సంవత్సరాలు. మనం ఎప్పుడూ ఒక మాట వింటుంటాం కథలు కాకరకాయలు ఏం వెలగ బెడతాయి అని కానీ ఆ 'కథలు కాకరకాయలు' పుస్తకాన్ని తీసుకొచ్చి అంటే టైటిల్ అదే మంగళకందూరు ఎంతో పేరు సంపాదించేశారు 'మన తెలుగు మ్యాగజైన్స్' కి 25 సంవత్సరాలుగా 'నేను చేతి పనులు 'కాలమ్ కి ఫోటోల రచనలు చేశారు. వనితలో అవి – ఇవి అనే శీర్షికని నిర్వహించారు. ఏడు పుస్తకాలను ఇతరులతో కలిసి తీసుకొచ్చారు. తన ప్రత్యేకత ఏమిటంటే ఒక్కదాన్నే రాసి పుస్తకాలు వేసుకోవడం అనుకోకుండా అందరి రచనల్ని సేకరించి పుస్తకాలుగా తీసుకురావడం. అందులో ఇతర దేశాల రచయితలు, రచయిత్రు లు కూడా ఉన్నారు. భాషా ప్రేమికుల కథల్ని సేకరించి ఇలా ఎన్నో పుస్తకాలుగా తీసుకొచ్చి ఇంతగా భాషా సేవ చేస్తున్నారు.

★★★

## 3. భమిడి కమలాదేవి

వీరి నాన్నగారు మద్రాస్ విశ్వవిద్యాలయంలో తెలుగు శాఖకి అధ్యక్షులుగా పని చేశారు. అందుకని వీరికి సాహిత్యంతో చిన్ననాటినుండి పరిచయం ఉంది. 55 సంవత్సరాలుగా సంగీత ఉపాధ్యాయురాలిగా, 20 సంవత్సరాలు రాజసం రాజ్యలక్ష్మి సంగీత కళాశాల ప్రిన్సిపల్‌గా సంగీత సేవ చేస్తున్నారు. మీరు చేసిన గొప్ప పని ముకుంద మాల శ్లోకాలకు రాగాలు కూర్చి వ్యాఖ్యానంతో స్వయంగా పాడి రికార్డ్ చేసి యూట్యూబ్‌లో పొందుపరచటం త్యాగరాజు, అన్నమయ్య పాత్రలను స్త్రీలు పోషిస్తూ తాను రాసిన వాగ్గేయకార నాదయోగ వైభవం నాటకం దాతపుగా 20 నుంచి 30 వేదికల మీద వేయడం జరిగింది. వార్డు మెంబర్గాను దేవాలయాల ట్రస్ట్ బోర్డ్ మెంబర్‌గాను ప్రజలకి సేవ చేస్తూ ఉన్నారు. బాలా త్రిపుర సుందరి మహిళా మండలి ద్వారా కుట్టు మిషన్లను కూడా మహిళలకు అందిస్తూ మహిళల సాధికారత కోసం పని చేస్తూ ఉన్నారు. ఈ విధంగా సంగీతంలోనూ సాహిత్యలను విశిష్ట సేవలు అందిస్తున్నారు.

★★★

## 4. బల్ల సరస్వతి

లద్దునూరు గ్రామం, జనగామ జిల్లా తెలంగాణలో జన్మించారు. వయస్సు 84 సం.లు, బి.ఏ., బి.ఈడి. చేశారు. విశ్రాంత ఉపాధ్యాయురాలు ఎన్నో విషయానుభవాల విజ్ఞానగని అయిన వీరు పాటల అమ్మమ్మగా ప్రఖ్యాతిగాంచారు. ఏడు తరాల కలబోత అయిన తన ఆత్మ కథను 'కలనేత'గా తీసుకువచ్చారు. 50 కవితలతో 'శిశిర ధ్వని' అనే కవితా సంపుటి వెలువరించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉత్సవాల్లో కవి సమ్మేళనంలో పాల్గొన్నారు.

★★★

## 5. తారామతి కులకర్ణి

వీరి వయస్సు 84 ఏళ్ళు. వీరు బహుభాషా వేత్త. కన్నడ, తెలుగు, సంస్కృతం, హిందీ, ఇంగ్లీషు ఇలా అన్ని భాషల్లో కూడా వారికి అపార ప్రవేశం ఉంది. కర్ణాటక ధార్వాడ్‌లో జన్మించారు. ఐదుగురు మనవాళ్ళు మనవరాళ్లు ఉన్న వీరికి ఇద్దరు ముని మనవళ్ళు కూడా ఉన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి సంస్కృతంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. సంస్కృత కావ్యం అభి జ్ఞాన శకుంతలన్నీ కన్నడలోకి అనువాదం చేశారు. అలాగే రఘువంశ కావ్యాన్ని కూడా కన్నడ సాహితీ లోకానికి పరిచయం చేశారు. తన కవితా సంపుటి ముట్టిన తోరణని కన్నడలో వెలువరించారు. కర్ణాటక మహిళ మండలికి దాదాపుగా కొన్ని సంవత్సరాలుగా అధ్యక్షురాలిగా పనిచేశారు. గత 30 ఏళ్లుగా యోగ తాను అనుసరిస్తుండటమే కాకుండా యోగా టీచర్‌గా ఎంతో మంది చేత యోగ చేయిస్తున్నారు. ఈ వయసులో ఈ నెలలో కూడా వీరు ఆకాశవాణి శ్రోతల్ని అలరిస్తూ ప్రసంగం చేశారు. ఎన్నెన్నో పత్రికల్లో వీరి రచనలు ఇప్పటికీ వస్తూనే ఉన్నాయి.

★★★

## 6. చర్ల మృదుల కుమారి

1941లో పుట్టారు .85 ఏళ్లు. కళా ప్రపూర్ణ చర్ల గణపతి శర్మ గారి అమ్మాయి. హిందీలో ఎం.ఏ, బి.ఏ.పి. హెచ్.డి కూడా చేశారు. మృదుల భావ వీచికలు, అమృత గుళికలు, పరివర్తన పుస్తకాలు రాశారు తమ తండ్రిగారైన గణపతి శాస్త్రి గారి మీద జీవిత చరిత్రను రాసి జీవితాన్ని పరిపూర్ణం చేసుకున్నారు వీరు

★★★

## 7. విమల ఆర్య సోమయాజుల

వీరు బెంగుళూరు నివాసి. 79 సంవత్సరాలు. ప్రముఖ పద్య కవయిత్రి బి.ఏ. వరకు చదివారు రచయిత్రిగా ఎన్నో సాహిత్య సేవలు చేస్తున్నారు. అవధానాలలో పుచ్ఛకురాలిగా ఎక్కువగా వ్యవహరిస్తూ వచ్చారు. చిత్రం ఏమిటంటే మీరు 75వ యేట అవధాన ప్రక్రియ పట్ల మక్కువ పెంచుకున్నారు. అప్పటి నుండి తాను స్వతంత్రంగా 5 అవధానాలు చేశారు. వాల్మీకి రామాయణాన్ని పద్య రూపంలో రాస్తున్నారు. బాలకాండ పూర్తయింది. అయోధ్యకాండ 110 సర్గల వరకు పద్య రూపం తెచ్చారు. వాలకేశ్వర శతకం, శ్రీనివాస వినాయక శతకాలు రాశారు అనంత చందంలో 100 వృత్తాల్లో 100 పద్యాలు రాశారు. అంతేకాకుండా ప్రతి పుస్తకాన్నీ ఇప్పటికీ కూడా ఆసక్తిగా చదువుతూ పుస్తకాలు కూడా సేకరిస్తూ ఉంటారు.

## 8. వడ్డాది లక్ష్మీ సుభద్ర

80 ఏళ్లు వీరికి. అయినా ఎప్పుడూ ఉత్సాహానికి మారుపేరులా ఉంటారు. ఎం.ఏ. హిందీ లిటరేచర్, బి.ఏ, బి.ఎడ్. మాత్రమే కాక సంస్కృతంలో డిగ్రీ కూడా చేశారు. సంగీతంలోను రెండు సర్టిఫికెట్ పట్టాలు పొందారు. ప్రధానోపాధ్యాయినిగా పనిచేసే రిటైర్ అయ్యారు భావ తరంగిణి అలలు, భావతరంగాలు, తులసీదాస్ కబీర్‌లో అమృత కాశి, యోగ విజ్ఞానం, ముద్ర విజ్ఞానం లాంటివి వీరు రాశారు. అంతేకాకుండా కాకుండా జ్యోతి ప్రజ్వలన కూడా వెలువరించారు. హిందీ పరీక్షల్లో పిల్లలఫీజులు తానే కట్టించి వారికి ఉచితంగా హిందీ బోధన చేస్తూ వారు పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించేలాగా చూస్తారు. ఆంధ్రప్రదేశ్ నుండి జాతీయ ఉత్తమ ఉపాధ్యాయినీ పురస్కారాన్ని కూడా వారు అందుకున్నారు

★★★

## 9. పేరి భార్గవి.

మొదట్లో మెంటల్లి ఛాలెంజెడ్ పిల్లల పాఠశాలలో 20 సంవత్సరాలుగా వాలంటరీగా పని చేశారు. వీరు 65 సంవత్సరాలప్పుడు యోగా నేర్చుకొని ఎంతోమందికి యోగ ఉచితంగా నేర్పిస్తున్నారు. రాష్ట్ర పోటీల్లో యోగాలో పాల్గొని రెండో బహుమతిని సాధించుకున్న ఘనాపాటి వీరు 60 ఏళ్ల వయసులో మీరు కోలాటం నేర్చుకొని తిరుపతి మాడవీధుల్లో ఏడు రోజుల పాటు కోలాటాన్ని ఆడారు. 75 ఏళ్ల వయసులో 100 మంది కవులమీద 100 పద్యాలు చందస్సులో రాశారు హనుమా మకుటంతో శతకాలు రాశారు. 5,6 శతకాలలో మిగిలిన కవులతో పాటుగా పద్యాలు రాయటం జరిగింది. ఈ విధంగా వయసు దేనికి అడ్డం కాదు అదొక సంఖ్య మాత్రమే అంటూ నిరంతరం ఉత్సాహంగా సేవ చేస్తున్నారు.

## 10. కోనేరు కల్పన

1947లో విజయవాడలో పుట్టారు. M.A. Eng, చేసి వృత్తిగా B.P.d లో నియమితులయ్యారు. గైడెర్‌గా పిల్లలను పోటీలకు తీసుకెళ్ళడం, గెలవడం. పిల్లలకు, టీచర్లకు కూడ గైడింగ్‌లో శిక్షణ ఇవ్వటం. జిల్లా గైడ్స్ కమీషనర్‌గా నియామకంతో మరింత గొప్పగా సేవ చేసారు. పిల్లలతో సేవా కార్యక్రమాలు చేయించడం. మచిలీపట్నం సంస్థలో దాదాపు 10 సంవత్సరాలు ప్రధాన కార్యదర్శిగా, కోశాధి కారిగా, ఉపాధ్యక్షురాలిగా చేసారు. వాకర్స్ అసోసియేషన్‌లో మహిళా విభాగం సెక్రటరీగా, ఒక సంవత్సరం ప్రెసిడెంట్‌గా రెండు సం॥ ఉన్నారు. ఇన్నర్ వీల్ రోటరీ మహిళా విభాగం మెంబర్‌గానేకాక వివిధ సాహితీ సంస్థలలో సభ్యత్వం కూడా ఉంది. కవయిత్రిగా తొలి సన్మానం గుడివాడ వారిచే తరువాత ఉయ్యూరు లోనే కాకుండ చాలా సార్లు చాలా సంస్థలతో పొందారు. అనువాద పుస్తకానికి నాగభైరవ సాహిత్య పురస్కారం, ఒంగోలులో అందుకున్నారు. అచ్చయిన ప్రస్తకాలు-4 కథా సంపుటాలు, అందులో 2 శతకాలు, 1 అనువాద కథల పుస్తకం తీసుకొచ్చారు. అముద్రితం - వచన కవితలు.

★★★

## 11. డా. శకుంతలా రెడ్డి

ఎం.ఏ. భాషా విజ్ఞానం, ఎం.ఏ. హిందీ, పీహెచ్.డి. భాషా విజ్ఞానం. 1974 సంవత్సరం నుండి ఆగ్రాలోని కేంద్ర హిందీ సంస్థాన్లో సేవలందించారు. సంస్థాన్ యొక్క గువాహటి కేంద్రం మరియు మైసూరు కేంద్రాలలో ప్రొఫెసర్ ఇన్చార్జ్ పనిచేశారు. ప్రస్తుతం సంస్థాన్ యొక్క హైదరాబాద్ కేంద్రంలో ప్రొఫెసర్గా కొనసాగుతున్నారు. భాషా విశ్లేషణ, ప్రయోజనాత్మక హిందీ మరియు ఇతర భాషా బోధనలపై పరిశోధనాత్మక వ్యాసాలు ప్రచురితమయ్యాయి. దూర విద్యా పాఠ్యక్రమాల కోసం బోధనా సామగ్రిని సిద్ధం చేశారు. చిరునామా: విజయ విలాసం, 3-13-1/10, శ్రీనివాసపురం, రామంతపూర్, హైదరాబాద్ - 500013.

★★★

## 12. నిర్మలా పళని వేలు

77 సంవత్సరాల. వీరు యం.ఏ. తెలుగు లిటరేచర్, పిహెచ్.డి. మద్రాస్ యూనివర్సిటీ నుంచి పూర్తి చేశారు. సంస్కృతంలో డిప్లమో చేశారు. అరబిక్ లింగ్విస్టిక్స్‌లో కూడా వీరికి ప్రవేశం ఉంది. హిందీ ప్రదేశిక పరీక్షదక్షిణ భారత హిందీ ప్రచార సభ నుంచి పూర్తి చేశారు. తెలుగు తమిళ జానపద గేయాలు తులనాత్మక పరిశీలన వీరి పీహెచ్.డి. పరిశోధన. జాతీయ, అంతర్జాతీయ వేదికల మీద చాలా పత్ర సమర్పణలు వీరు చేయడం జరిగింది. భారతి మహిళా కళాశాలలో 36 సంవత్సరాలు తెలుగు శాఖల్లో విభిన్న హోదాల్లో పనిచేసి శాఖ అధ్యక్షులుగా పదవీ విరమణ పొందారు. జనని సాంఘిక సాంసృతిక సమితికి అధ్యక్షులుగా పని చేస్తున్నారు. ఏడు గ్రంథాలు ముద్రించారు. స్వర్గ స్వప్నం కథా సంపుటి అనన్య మనోజ్ఞం, ప్రణవ ప్రత్యూషం, నిర్మల నీరాజనం వ్యాస సంపుటాలు. చిన్న పురి కథలు చెన్నై రచయితల కథా సంకలనం తెచ్చారు. కవి కోకిల పద్య కావ్య పర్యాలోచన అనేదాన్ని కూడా తీసుకొచ్చారు.

★★★

## 13. చుక్కాయపల్లి జయలక్ష్మమ్మ

1949లో శ్రీరంగాపురం, వనపర్తిలో జన్మించారు. ఎం.ఏ. తెలుగు, బి.యి.డి చేసి ప్రభుత్వ ఉపాధ్యాయినిగా ఉద్యోగం చేసారు. జూనియర్ కళాశాలలో తెలుగు అధ్యాపకురాలిగా పదవీవిరమణ పొందారు కవితలు, గేయాలు, కథలు, పద్యాలు రాసారు. సప్తగిరులవాసా శతకం, జయరామాయణం 1752 ఆటవెలది పద్యాలలో రామ రఘురామ జానకీ రామరామ .. అనే మకుటంతో... పుస్తకాలూ వేశారు. రామాయణం 1752 సన్మానాలు.. 1. స్ఫూర్తి పురస్కారం, 2. పాకాల యశోదారెడ్డిగారి పురస్కారం పొందారు. ఆధ్యాత్మిక గ్రంథాల పఠనం, భగవద్గీత పారాయణం, రామకోటి వ్రాయడం, శ్లోకాలను నేర్పించడం, సామూహిక పారాయణాలను నిర్వహించడం చేస్తుంటారు.

★★★

## 14. చుండూరు శేషమాంబ

గుంటూరు నివాసి 76 సంవత్సరాల వయసు చిన్నప్పటినుండి తెలుగు భాష పట్ల మమకారంతో కవిత్వ రచన చేస్తూ ఉన్నారు. అన్ని పత్రికల్లో కూడా వీరి రచనలు ప్రచురింపబడ్డాయి. కొన్ని రూపకాలు, కథలు, కవితలు వ్యాసాలు ఆకాశవాణి ద్వారా కూడా ప్రసారం అయ్యాయి. మగువా నీ చిరునామా ఎక్కడ? అనే కవితా సంపుటిని వెలువరించారు. ఈ ఏడాది ఉగాది పురస్కారాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వీరికి అందించడం విశేషంగా చెప్పుకోవాలి. అనేక సాహితీ సభల్లో పాల్గొన్నారు. ఆన్‌లైన్‌లో పత్రికలు, జూమ్ మీటింగుల ద్వారా కూడా ఎన్నో సాహితీ సదస్సులో పాల్గొని సాహిత్య సేవ చేస్తున్నారు.

★★★

## 15. ఆచార్య మహాసముద్రం కోదండ రెడ్డి దేవకీ

చిత్తూరు జిల్లాలో జన్మించారు. ఎంఏ, పీహెచ్డ్ చేసి తమిళంలో లింగ్విస్టిక్ సర్టిఫికెట్ కోర్స్ పూర్తి చేశారు. తెలుగు బాలగేయ సాహిత్యం మీద పీహెచ్.డి. చేశారు బాల సాహిత్యం పట్ల మక్కువ ఎక్కువ. శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో విశ్రాంత ఆచార్యులుగా ఉన్నారు. తారంగం పుస్తకాన్ని బాలల అకాడమీ ప్రచురించింది తెలుగు నాట జానపద వైద్య విధానాలు, గోరుముద్దలు జానపద సాహిత్యం భిన్న వైద్య సంప్రదాయాలు లాంటి 18 పుస్తకాల్ని రాశారు. ఏడు సంపాదకీయాలు తన నేతృత్వంలో వచ్చాయి. ఇంటర్మీడియట్ బోర్డు పాఠ్య గ్రందాలతో పాటుగా పదవ తరగతి పాఠ్యగ్రంథం 12వ తరగతి పాఠ్య గ్రంథాలు ఇలా ఎనిమిది పుస్తకాలను ప్రచురించారు. సామెతల సూరమ్మత్త నవల చాలా ప్రముఖంగా ఎంతో మందిని ఆకట్టుకుంది. జానపద గిరిజన వైద్య విధానాలు తులనాత్మక పరిశీలన అంటూ దక్షిణ భారతదేశంలో ఉన్న వైద్య విధానాల మీద మీరు పరిశోధన చేశారు. వీరి సేవలకు గాను టీవీ గోల్డ్ మెడల్‌ని అందుకున్నారు. మండలి వెంకటకృష్ణారావు మెమోరియల్ పురస్కారం, బిరుదు రాజు రామరాజు గారి పురస్కారం, తంగిరాల సాహిత్య పీఠం, తెలుగు విశ్వవిద్యాలయం ఉత్తమ రచయిత్రి పురస్కారం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉగాది పురస్కారం, శంకరం ఫౌండేషన్ వారి మహిళా లెజెండరీ జాతీయ పురస్కారాన్ని కూడా పొందారు వీరి పర్యవేక్షణలో 21 ఎం.ఫిల్, 24 పీహెచీలు జరిగాయి. వీరి రచనల మీద సమీక్షలు 21 వచ్చాయి. పీహెచీలు నలుగురు చేయడం జరిగింది.

## 16. నడిపల్లి సుబ్బలక్ష్మి

74 సంవత్సరాలు, యం.ఏ. తెలుగు, హిందీ భాషా ప్రవీణ పూర్తిచేసి ఆంధ్ర విద్యాసంఘ పాఠశాల న్యూఢిల్లీలో ఉపాధ్యాయురాలిగా పనిచేశారు 2000 పైగా కవితలని రాయడం జరిగింది. నిరంతరం అన్నమయ్య సంకీర్తనలు గానం చేస్తూ ఉంటారు. కవన కదంబం పేరుతో ఒక పుస్తకాన్ని వీరు ప్రచురించడం జరిగింది. రాష్ట్రేతర తెలుగు సంఘం కార్యకర్తగా కూడా వీరు ఉన్నారు. మేడసాని మోహన్ గారి పంచ సహస్రావధానంలో కూడా మీరు పాల్గొన్నారు. ప్రపంచ తెలుగు మహాసభల్లో కూడా సింగపూర్‌లోను దుబాయిలోనూ పాల్గొన్నారు. ఢిల్లీ సాహితీ వేదిక సభ్యురాలుగా అనేక సాహితి సభలు నిర్వహించారు. ఆంధ్ర ఎడ్యుకేషన్ సొసైటీ పాఠశాల ద్వారా ఉత్తమ ఉపాధ్యాయుని పురస్కారాన్ని ఢిల్లీ వనిత మండలి వారి పురస్కారాన్ని పొందారు. తెలుగు విశ్వవిద్యాలయం వారి సౌజన్యంతో ఆంధ్ర ఎడ్యుకేషన్ సొసైటీ పాఠశాల తరఫున ఆంధ్రేతర విద్యార్థుల కోసం తెలుగు నాలుగో తరగతి పాఠ్య పుస్తకాన్ని కూడా తీసుకొచ్చారు.

★★★

## 17. కల్లేపల్లి స్వర్ణ లలిత

విశాఖపట్నం వాస్తవ్యులు యం.ఏ.డి.ఎడ్. చదివి ఉపాధ్యాయురాలిగా చేరి ప్రధానోపాధ్యాయులుగా పదవీ విరమణ పొందారు. బాల సాహిత్యం అంటే వీరికి చాలా మక్కువ పిల్లలతో వీరి అనుబంధం విడదీయరానిది. అందుకనే పిల్లల కోసం కథలు, కవితలు, వ్యాసాలు రాస్తూ ఉంటారు. ఆకాశవాణి కార్యక్రమాల్లోనూ విరివిగా పాల్గొన్నారు. స్వర్ణఖంకనం, చీమ కాశీ యాత్ర, తేనెల తేటలు లాంటి ఎనిమిది పుస్తకాలని వీరు ప్రచురింపజేశారు. జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డును అందుకున్నారు. వీరివి ఎన్నో రచనలు బాలబాట బాలల మాస పత్రికలో విరివిగా మనం చూస్తూ ఉంటాము. ఎన్నో వేదికల మీద, వాట్సాప్ గ్రూపుల లోనూ విస్తృతంగా రచనలు చేస్తూ ఉంటారు.

★★★

## 18. రాజా వాసిరెడ్డి మల్లీశ్వరి

74 ఏళ్ల వయసు. 32 సంవత్సరాలపాటు తెలుగు ఉపాధ్యాయినిగా విశిష్ట సేవలు అందించారు. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో పదవి విరమణ పొందారు. కథా, కవిత, గజల్, గేయం, నవల పట్ల అభినివేశం ఎక్కువగా ఉంది. 50 గ్రంథాలు రాశారు. భాషా సాహిత్య పరిశోధన, బొమ్మల నిఘంటు నిర్మాణం, లేఖా సాహిత్యం ఇలా చాలా ప్రక్రియలో వీరు పని చేశారు బాలసాహితీ గ్రంథాలు 9, గజల సంపుటాలు 10, పరిశోధన గ్రంథాలు 5, వచన కవితా సంపుటిలు, నవలలు ఇలా విరివిగా అందించారు. ఎన్టీఆర్ అవార్డు, యువ కళావాహిని అవార్డు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉగాది పురస్కారం అందుకున్నారు. 10 గజల్ సంపుటాల ద్వారా వరల్డ్ రికార్డ్స్ పొందారు. గజల్ క్వీన్‌గా ప్రత్యేక గుర్తింపు పొందారు. ఆకాశవాణి టీవీ కార్యక్రమాల్లో పదేళ్లపాటు విరివిగా తన సేవలు అందించారు.

★★★

## 19. విజయా రంగనాథం

కేంద్ర ప్రభుత్వం 'ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (IICT) హైదరాబాద్‌లో చేరి ముప్పై యేళ్ళ పదవీ బాధ్యతలు నిర్వహించి వాలెంటరీ రిటైర్మెంట్ తీసుకున్నారు. తరువాత ఐదు సంవత్సరాలు 'స్పింకో బయోటెక్' అనే ప్రైవేటు సంస్థలో ఉద్యోగం చేసి, రిటైర్ అయ్యాక జీవిత సహచరుడు రంగనాథాన్ని పోగుట్టుకుని విజయ అన్నయ్య విప్లవ రచయిత జ్వాలాముఖి గారి అనుబంధాన్ని, ప్రభావాన్ని "జ్ఞాపకాలు"గా గ్రంథస్తం చేసి "విజయారంగనాథం"గా మారారు. కాలపు చరిత్రలో అడుగులు చారిత్రక దృక్కోణంలో యూరప్ యాత్రలు కూడా వీరి రచనలే. జీవిత అనుభవాలను కొన్నింటిని కథలుగా మలిచి స్పోటిపై మాధ్యమంలో పోడ్ కాస్ట్ చేస్తూ "వీరవల్లి"గా పరిచయ మయ్యారు. ఆ అనుభవాలనే "అనుభవ కథనాలు" పుస్తకంగా మలచి తెలుగు తెలియని, పుస్తకం చదివే తీరికలేని మిత్రులకోసం పోడ్కాస్ట్ చేస్తున్నారు. అలాగే కాళీపట్నం రామారావు గారి కథలను కూడా వరుసగా పోడ్ కాస్ట్ చేస్తున్నారు. 'రంగనాథీయం' అనే ధారావాహికను, మహిళా మకుటం మల్లాది సుబ్బమ్మ', 'ప్రప్రథమ స్త్రీ వాద అభ్యుదయవాది బండారు అచ్చమాంబ', 'కత్తి పట్టిన కవయిత్రి గంగాదేవి', తదితర మహిళల గురించిన వ్యాసాలను, శిల్పవరికి అనే వాస్తవిక సంఘటన ఆధారంగా కథ, 'జీవితమంతా గడిపేశా' 'నువ్వెవరైనా కావొచ్చు' లాంటి రచనలను అంతర్జాల పత్రికలోనూ.. దాంట్లోనే తన యూరోప్ ప్రయాణ ప్రహసనాలను ధారావాహికగా రాస్తున్నారు.

★★★

## 20. రామకూరు లక్ష్మీ మాణిక్యాంబ

75 సంవత్సరాలు. దాదాపుగా 37 ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేశారు. వీరు ఆంగ్లంలో యం.ఏ, ఎం ఫిల్ చేశారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందారు. దూరదర్శన్లో పిల్లల పాఠాలకి స్క్రిప్టులు కూడా రాశారు. ఆకాశవాణిలో ఎన్నో కార్యక్రమాలు చేశారు. ఎన్నో కార్యక్రమాలకు రూపకల్పన కూడా చేశారు. డ్రామా ఆర్టిస్ట్‌గా వీరి గళం ఎందరికో చిరపరచితం. స్వరపరిచితం .వీరు ఆరు పుస్తకాలను ముద్రించారు. తన సేవకు గాను జీవన సాఫల్య పురస్కారాన్ని అందుకున్నారు. ఇరువు పొరుగు, విదేశీ యాత్రల ముచ్చట్లు, లక్ష్మీ మణికథలు అందరికీ పరిచితమే వాట్సప్ గ్రూపులోను చాలా పత్రికల్లోనూ వీరి కథలను మనం చూస్తూ ఉంటాం.

★★★

## 21. రాయదుర్గం విజయలక్ష్మి

72 ఏళ్ళ వయసు. చెన్నైలో స్థిరపడ్డారు కానీ ఖమ్మంలో తెలుగు లెక్చరర్‌గా పనిచేశారు. ఆధునికాంధ్ర కవిత్వంలో బౌద్ధమత ప్రభావం అనే సిద్ధాంత గ్రంథాన్ని మద్రాస్ విశ్వ విద్యాలయం నుండి వెలువరించారు. చిత్రం ఏంటంటే దీని ఆంగ్లం వాదం 30 సంవత్సరాల తర్వాత వచ్చింది. అంటే ఈ సిద్ధాంత గ్రంథం ఎంతగా నిలదొక్కుతుందో మనం అర్థం చేసుకోవచ్చు. 'పొరుగు తెలుగు బ్రతుకులు 'రేడియో ప్రసంగాల పుస్తకం తీసుకొచ్చారు. మహా బోధి బౌద్ధ కథా సంకలనం కూడా వేశారు. మదరాసు బతుకులు గ్రంథానికి సహసంపాదకులుగా కూడా వీరు వ్యవహరించారు. అంతేకాకుండా తమిళ సంఘ కాలానికి చెందిన వారిని వదినేన్ కీల్ కనక్కులో 9 గ్రంథాలు రాశారు. కంబ రామాయణంలోని అయోధ్యకాండని క్లాసికల్ తమిళ ఇనిస్టిట్యూట్ ద్వారా అనువాదం చేశారు. వందల సాహిత్య వ్యాసాలు ఆకాశవాణిలో ప్రసరమై పత్రికల్లోనూ ప్రచురింపబడ్డాయి. సుప్రసిద్ధ తమిళ్ రచయిత జయ మోహన్ కథల్ని ప్రస్తుతం అనువాదం చేస్తున్నారు. మలేషియా మాసపత్రికలో తెలుగు మహనీయులు శీర్షిక నిర్వహిస్తూ మన తెలుగు వారందరిని కూడా మలేషియా వాసులకు పరిచయం చేస్తున్నారు.

## 22. అనితా గంగూలీ

72 ఏళ్ళ వయసు, కలకత్తాలో జన్మించారు. ఎం.ఏ. (సంస్కృతం), ఎం.ఏ. (హిందీ), భాషా విజ్ఞానం (డిప్లొమా), పి.హెచ్. (హిందీ మరియు బెంగాలీ భాషల్లోని క్రియా రూపాలు, ఆగ్రా విశ్వవిద్యాలయం నుండి) చేసి కేంద్రీయ హిందీ సంస్థాన్‌లో ప్రిన్సిపాల్‌గా చేసి హైదరాబాద్లో స్థిరపడ్డారు. హిందీ భాషా శిక్షణ సామగ్రి తయారీలో పది సంవత్సరాలు సేవలందించారు. దేశంలోని విభిన్న ప్రాంతాల్లోని సంస్థల్లో హిందీ పాఠ్య పుస్తక రచనలో పాలు పంచుకున్నారు. ఉరావ్ ప్రాంతానికి చెందిన ఆదివాసీల "కుడుఖ్" భాషకు సంబంధించిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కుడుఖ్ భాషలో ప్రథమ, ద్వితీయ, తృతీయ తరగతుల పాఠ్య పుస్తక రచనలో భాగస్వామిగా ఉన్నారు. మేఘాలయ, మణిపూర్, నాగాలాండ్ రాష్ట్రాల్లో పరిశోధన కార్యక్రమాలు కూడా నిర్వహించారు. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, కేరళ, మహారాష్ట్ర గోవా, పాండిచ్చేరి, అండమాన్-నికోబార్ వంటి హిందీ భాషేతర ప్రాంతాల్లోని హిందీ ఉపాధ్యాయులకు హిందీ బోధన కార్యక్రమాలనెన్నింటినో నిర్వహించారు. హిందీ బోధన కార్యక్రమాల నిమిత్తమై డా॥ అనితా గంగూలీ గారిని భారత ప్రభుత్వం ఫిన్లాండ్ దేశానికి పంపించింది. అక్కడ ఆమె 1994 నుంచి 1997 వరకు మూడు సంవత్సరాల పాటు హెల్సింకీ విశ్వవిద్యాలయంలోని విద్యార్థులకు హిందీ, బెంగాలీ, కుడుఖ్ భాషలను బోధించారు. హిందీ భాషకు సంబంధించిన సమాచార సేకరణ కొరకు ఆమె స్వీడన్, నార్వే, డెన్మార్క్ రష్యా, పోలెండ్, ఇటలీ దేశాలను సందర్శించారు. 2015వ సంవత్సరంలో హిందీ బోధన నిమిత్తం శ్రీలంక రాజధాని కొలంబో సందర్శించి వచ్చారు. 1983వ సంవత్సరంలో మూడవ ప్రపంచ హిందీ మహాసభల్లోనూ, 1996వ సంవత్సరంలో ఐదవ ప్రపంచ హిందీ మహాసభల్లోనూ, 2015వ సంవత్సరంలో భారతదేశంలోని భోపాల్ నగరంలో నిర్వహించబడిన పదవ ప్రపంచ హిందీ మహాసభల్లోనూ గౌరవ అతిథిగా పాల్గొన్నారు. ఇంకా వీరు, తెలంగాణ రాష్ట్ర పాఠ్య పుస్తక రచనకు సంపాదకురాలిగా పనిచేసారు. డా! బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం పాఠ్యక్రమ నిర్ణాయక కమిటీ విషయ నిపుణురాలిగా, రచయిత్రిగా వ్యవహరించారు. డా॥ అనితా గంగూలీ రచించిన 'బరసాత్ కీ ఏక్ శామ్" (వర్షాకాలపు ఒక సాయంత్రం) అనే యాత్రా వృత్తాంతాన్ని కర్ణాటక విశ్వవిద్యాలయం 2017వ సంవత్సరం నుండి డిగ్రీ చదువుల పాఠ్యక్రమంలో తప్పనిసరి పాఠ్యాంశంగా చేర్చింది. హిందీ మరియు బెంగాలీ భాషలలోని సహాయక క్రియల తులనాత్మక అధ్యయనం, హిందీ - ఫినిష్ భాషల పదకోశం, సరళ హిందీ వ్యాకరణం (సహ రచయిత్రిగా), "ఫిన్లాండ్, జైసా మైనే దేఖా" (యాత్రా వృత్తాంతం) (ఈ పుస్తకం "నేను చూసిన ఫిన్ లేండ్" పేరుతో తెలుగులోకి అనువదించబడింది.) వీరి "బరసాత్ కీ ఏక్ శామ్" (వర్షాకాలపు ఒక సాయంత్రం" (యాత్రా వృత్తాంతం) - కేంద్రీయ హిందీ డైరెక్టరేట్ పురస్కారం పొందిన రచన.

★★★

## 23. దర్భ లక్ష్మీ సుహాసిని

జానపద స్త్రీల వ్యక్తిత్వ రీతులు డిలీట్ పరిశోధన చేశారు. నెల్లూరు వాసి తొలి రచన గులాబీ విరిసింది. ఐదు పుస్తకాలు రాశారు. దామా దెచ్చియాలో పాటల సంపుటి, సాహిత్యంలో అరుణతార, నెల్లూరు జిల్లా మహిళా రచయిత్రుల భాషా సాహిత్య సేవలు ఇలా పుస్తకాలు వేశారు. మరో 10 పుస్తకాలు ఇంకా పబ్లిష్ చేయాల్సి ఉంది. అయితే వీరి విశిష్టత ఏంటంటే పత్రకళ మీద వీరికి ఉన్న మక్కువ అంతా ఇంతా కాదు. ఎన్నో పుస్తకాలు వ్యాసాలు పరిశోధనలు ఈ పత్రకళ మీద చేస్తూ ఉంటారు. ఆర్టిస్ట్‌గా ఆకులు పువ్వులను అమరుస్తూ మనకి ఎంతో అవగాహన కలిగిస్తూ ఉంటారు. వీరి పుస్తకం రెక్కల పొదిగిన చూపుకి దువ్వూరి రామిరెడ్డి జాతీయ పురస్కారం వచ్చింది. పత్రకళ అనుసృజనకి జాతీయ పురస్కారం అందుకున్నారు. 56 ప్రపంచ రికార్డ్స్ పొందారు. పత్ర చిత్రకారినిగా మీరు ప్రత్యేక గుర్తింపు పొందారు. ఇందిరాగాంధీ గోల్డ్ మెడల్, కస్తూరిబా, సావిత్రిబాయి పూలే లాంటి విశిష్ట పురస్కారాలు అందుకున్నారు. తర్వాత వంశపారంపర్య దీప్తులు సత్కారాన్ని అక్షరయాన్ నుండి అందుకున్నారు.

★★★

## 24. రుద్రపాక సామ్రాజ్యలక్ష్మి

చిన్న తుమ్మిడి అగ్రహారంలో వీరు జన్మించారు. 1972లో డిగ్రీ డిస్ కంటిన్యూ చేసినా సాహితీ సేద్యాన్ని మాత్రం ఆగిపోనివ్వలేదు. ముందు సాహితీ పఠనంతో ప్రారంభించి సాహితీ సేద్యం వరకు వచ్చారు. బాలల నీతి పద్య సుమాలు, శ్రీరామ శతకం, కనక లింగేశ్వర శతకాన్ని ప్రచురింపచేశారు. రాముడు మీద పుస్తకాలు రాస్తున్నారు ఎందరో తాను మాత్రం తేటగీతి పద్యాలతో రాములవారిని అర్పించింది. అలవోకగా పద్యాలు రాయటం తన ప్రత్యేకత . కథలు, కవితలు, వ్యాసాలు కూడా వివిధ పత్రికల్లో వాట్సప్ గ్రూపుల్లోనూ పచార్లు చేస్తుంటాయి .కలగూరగంప, కాదేది కవితకు అనర్హం అనే పుస్తకాలను వీరి మిత్రులందరు కలిసి ప్రచురింప చేశారు.

★★★

## 25. యం. అరుణకుమారి

71 సంవత్సరాలు. నెల్లూరు వాసి అయినప్పటికీ హైదరాబాద్‌లోనే స్తిరపడ్డారు. ఎక్కువగా నార్త్ ఇండియాలోనూ సౌదీలోనే తన జీవితాన్ని గడిపారు. నిర్మాతగా, నటిగా, కవయిత్రిగా వీరు ఎంతోమందికి పరిచితులు. దూరదర్శన్‌కి కొన్ని ఎపిసోడ్స్ ... డాక్యుమెంటరీలు వీరు అందించడం జరిగింది. తన యూట్యూబ్ ఛానల్ అరుణ కిరణాలు క్రియేషన్స్ ద్వారా ఎన్నో ఇంటర్వ్యూలు, పాటలు రిలీజ్ చేస్తుంటారు. ఇంకా ఒక వెబ్ సిరీస్ ఇప్పుడు రిలీజ్ కానుంది. నాలుగు పుస్తకాలు ప్రచురింపబడ్డాయి. ఇంకొక్క మూడు పుస్తకాలు ప్రస్తుతం ప్రచురణలో ఉన్నాయి. 25 ఏళ్ళు ఉపాధ్యాయురాలిగా వీరు ఉన్నారు. రాగ సప్త స్వర సంస్థకి 25 ఏళ్లు ఉపాధ్యక్షురాలుగా ఉన్నారు. ఉడాన్ సంస్థ ద్వారా సామాజిక సేవ చేస్తుంటారు. వీరి అమ్మాయి హార్వార్డు యూనివర్సిటీలో న్యూరాలజీ చదివి డాక్టర్గా అమెరికా పౌరురాలిగా అక్కడే స్థిరపడ్డారు. ఎంతోమందికి డాక్యుమెంటరీ లోను తర్వాత ఎపిసోడ్స్ రాయడంలోనూ వీరు సాయం చేస్తూ కూడా ఉంటారు.

## 26. నందూరి అనురాధ

71 ఏళ్ల వయసుగల వీరు ఏం.ఏ తెలుగు, యం.ఫీల్, యం.ఏ. పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ కూడా పూర్తి చేశారు. ఉపాధ్యాయునిగా పనిచేశారు. ఇప్పుడు విశ్రాంతి జీవితాన్ని గడుపుతున్నా సాహిత్యాన్ని విస్మరించలేదు. కవిత్రయం, గిరిజా శతకం, శ్రీ సత్య సాయి శతకం, వీరభద్ర ఉదాహరణ శతకం ఇలా 15కు పైగా కావ్య సంకలన గ్రంధాలు తీసుకొచ్చారు. వీరు కూడా రాసిన పద్యం రాయకుండా 100 వృత్తాలలో 100 పద్యాలు రాసి రికార్డు క్రియేట్ చేశారు. వీరి గురువు గారు తోపెల్ల బాలసుబ్రహ్మణ్యశర్మ గారి పర్యవేక్షణలో ఎంతో మంది చందస్సులు నేర్చుకున్నారు. రచనలు చేశారు. వీరు అనంతచ్చంద సౌరభం గ్రంథాలు వంద ఛందాలలో వ్రాశారు. ఎం.ఫిల్. పోతన చరిత్ర సిద్ధాంత గ్రంథానికి ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుంచి 50 ఏళ్ళ వయస్సులో బంగారు పతనాన్ని అందుకున్నారు.

★★★

## 27. కస్తూరి మోచర్ల

వీరు గాన కళాకారిణి మ్యూజిక్ చేసిన మ్యాజిక్ వీరు. ఎంఏ తెలుగు మ్యూజిక్ పూర్తి చేసి, లలిత సంగీతంలో డిప్లమో కూడా చేశారు చందోబద్ధ పద్య రచనతోపాటు గానం పట్ల ఇష్టంతో ఎన్నో కార్యక్రమాలు ఇచ్చారు. తోపల్లి బాలసుబ్రమణ్యం గారి గురుత్వంలో పద్య రచనల్లో శిక్షణ పొంది 15కి పైగా పద్య కావ్య సంకలనన గ్రంధాలు మీరు తీసుకురావడం జరిగింది. వంద వృత్తాల్లో రాసిన వృత్తం రాయకుండా అనంత చ్ఛంద సౌరభంలో రాసిన వ్యక్తి వీరు. వాల్మీకి రామాయణం ప్రచురింపబడాల్సి వుంది.

★★★

## 28. కోగంటి శాంతిశ్రీ

బి.ఏ. చేసి పీజీ డిప్లమా ఇన్ కోపరేషన్ మరియు రూరల్ స్టడీస్ మీద అవగాహనతో దాదాపుగా ఏజీ ఆఫీస్ కోపరేటివ్ బ్యాంకులో 38 సంవత్సరాలు వివిధ హోదాల్లో పనిచేసి మేనేజర్‌గా రిటైర్ అయ్యారు. వీరు మంచి నటి నంది నాటకాల్లో సైతం పాల్గోని పలు పాత్రల్లో విభిన్న అంశాలతో వారు నటించి ఉత్తమ నటి పురస్కారాలు పొందారు. 1500కి పైగా కవితలు రాశారు బాల పంచపదులు, పంచపదులు అంటూ 500కి పైగా రాయడం జరిగింది. మీరు 15 కథలు రాశారు. నిశ్శబ్ద శాంతి గీతం కవిత సంకనాన్ని ప్రచురించారు. మీరు అక్కయ్య కోగంటితో కలిసి సాహితీ కార్యక్రమాలలో పాల్గొంటూ కోగంటి సాహితీ సిస్టర్స్‌గా ఎప్పుడు పిలవబడుతున్నారు.

★★★

## 29. తాటికోలపద్మావతి

1985 నుండి సాహితీ సేద్యం చే స్తున్నారు. 500 కథలు, 500కి పైగా కవితలు రాశారు. కవిత సంపుటాలు మూడు, నాలుగు కథల సంపుటాలు వెలువరించారు ఒక నవల కూడా వీరు రాయడం జరిగింది. ఆకాశవాణిలో కథానికలు ఎక్కువగా వినిపిస్తుంటారు. ఆన్‌లైన్‌లో పత్రికల్లోనూ, తర్వాత వాట్స్ అప్ గ్రూపుల్లోను వీరి రచనలు ఎక్కువగా చక్కర్లు కొడుతుంటాయి. సోమేపల్లి, నిహారిక ఫౌండేషన్, ముట్టూరి కమలమ్మ ఫౌండేషన్ ద్వారా పురస్కారాలు పొందారు. అనేక సాహితీ కార్యక్రమాల్లో మీరు తమ గళాన్ని వినిపిస్తుంటారు. కవితా సుమాలు. కవితా సంపుటి, అనురాగధార కవితా సంపుటి, గులాబీ రేకులు కథల సంపుటి, అంతర్ముఖం కథల సంపుటి, కథా పద్మాలు కథల సంపుటి, వర్షం సాక్షిగా నవల.

## 30. కొరుపోలు కళావతి

విజయనగరం జిల్లా వాసి తండ్రి స్ఫూర్తితో రచన వ్యాసంగం వైపు వచ్చారు. చికాగో తెలుగులో తెలుగు వెలుగు శీర్షిక న స్వామి వివేకానందని మీద వ్యాసం ఎంతో మందిని ఆకర్షించింది. అమెరికాలో అందాలు గంధాలు నవలను రాశారు. భారత్‌లో బాసిల్లిన విజయనగర సౌధం, పసి వాడని వసంతం, జాతర జావలి, గడ్డి గులాబీలు, జీవన స్రవంతి, అవనిలో ఆంధ్రావని వంటి రచనలు చేశారు. ప్రజల్ని విశేషంగా ఆకట్టుకున్న వివే. కళగా ముగిసిన జీవిత కథ, మన్యంలో మధుర కోయిల ఇంకా ప్రచురింపబడాలి. జార్ఖండ్‌లో వృత్తిరీత్యా స్థిరపడ్డారు. వాస్తవ జీవితాలు చెప్పే నీతి సూత్రం కంటే పాండిత్యం చెప్పగలిగిన న్యాయ సూత్రం పెద్దదేమీ కాదన్నది తాను నమ్మిన సిద్ధాంతం. దానికోసం జీవితాంతం కూడా శ్రమిస్తూ ఉన్నారు.

★★★

## 31. మద్దూరి బిందు మాధవి

సాహిత్యం పట్ల మక్కువతో బ్యాంకు మేనేజర్‌గా పనిచే స్తున్నప్పటికీ ఎంతో భాషా సేవ చేస్తున్నారు. సామెతలు, శతక పద్యాల ద్వారా 400 కథలు వీరు రాశారు. ఏడు పుస్తకాలను వీరు ప్రచురించారు. విష్ణు సహస్రనామాలు ఆధారంగా "వినరండర్రా విష్ణు కథలు" అని యాభై కదలని పుస్తకంగా కూడా వీరు తీసుకొచ్చారు. ఆధ్యాత్మికతని ప్రచారం చేస్తూ ఉన్నారు.

★★★

## 32. ఎడ్ల లక్ష్మి

వీరు సిద్దిపేట వాసి బాల సాహిత్యం పట్ల వీరికి మక్కువ ఎక్కువ. వీరు రాసిన సిద్దిపేట సిరిమల్లెలు కథలతో చాలా ఫేమస్ అయ్యారు. బాలలు పాడుకునే లా రాసిన పాటలతో ఎన్నో పుస్తకాలు తీసుకొచ్చారు. కనుపాప, బంగారు బంగారం, చిలకలబండి, కొమ్మల్లో కోకిల, అక్షరమాల, చలాకీ పిల్లలు ఇలాంటి పుస్తకాలు బాగా పేరు తీసుకొచ్చాయి. కథ, కవితలు, గేయాలు వ్యాసం, మణిపూసలు ఇలా ఎన్నో సాహితీ ప్రక్రియలలోనూ వీరి కలం పదును తేలి ఉంది. అంతేకాకుండా చాలా సమూహాల్లో చాలా చక్కగా ఆక్టివ్‌గా పాల్గొంటూ ఉంటారు. ఎన్నో వాట్సాప్ సమూహాల్లో సాహితీ ప్రసంగాలు అందిస్తూ ఉంటారు.

★★★

## 33. అత్తలూరి విజయలక్ష్మి

రచయిత్రి, కవయి త్రి, నటి, దర్శకురాలు, లేఖిని అధ్యక్షురాలు, వాయిస్ ఓవర్ ఆర్టిస్టు ఇలా ఎన్ని చెప్పుకున్నా తక్కువే అవుతుంది. 1974 లోనే మొట్టమొదటి కథానిక 'శకునాల'ని ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం ద్వారా ప్రసారం చేశారు చాలా కథల్ని వివిధ పత్రికల్లోనూ ఆకాశవాణిలోనూ చదివి వినిపిస్తూ ఉంటారు. ఆకాశవానికి అనేక నాటకాలు, రంగస్థలం మీద నాటకాలు కూడా అందించారు రేడియో నాటకానికి కేంద్ర ప్రభుత్వ ఉత్తమ నాటకల బహుమతిని అందుకున్నారు. టీవీ సీరియల్‌కి యూనిసెఫ్ పురస్కారాన్ని పొందారు. సిరికోన, కోడూరి సాహితీ పురస్కారం, తెలుగు విశ్వవిద్యాలయం కీర్తి పురస్కారం, అపురూప పురస్కారాలు కూడా అందుకున్నారు. జొన్నవిత్తుల రామకృష్ణ శర్మ గారి జీవన సాఫల్య పురస్కారాన్ని కూడా పొందారు. తానావారి స్వర్ణోత్సవ సాహితీ పురస్కారాన్ని ఈ మధ్యనే అందుకున్నారు ఒక హృదయం అనే కవిత సంపుటిని ఈమధ్య తీసుకొచ్చారు. వీరి రచనలు అనేక భాషల్లోకి కూడా అనువదింపబడ్డాయి.

## 34. వల్లూరి లీలావతి

కూతురు తీర్చిన సాహితీ మూర్తి వీరు అమ్మలు అందరూ పిల్లలకి అక్షరాలు నేర్పిస్తారు. కానీ తల్లి అభిరుచిని గమనించి మా హారిక (అక్షరయాన్ మొట్టమొదటి జనరల్ సెక్రటరీ) తన అక్షర సేద్యాన్ని ఎంతో ప్రోత్సహించింది. దాదాపుగా 50 ఏళ్లుగా ఉపాధ్యాయ నిర్వహణలోనే ఉన్న వారు లీలావతి వీరు బహుభాషా వేత్త .మరాఠీ, హిందీ తెలుగు తర్వాత సంస్కృతం .. ఇలా బహు భాషల్లో కూడా వీరు పని చేశారు. నాలుగో తరగతి వరకు మరాఠీలో చదివి బాపట్లలో ఆంగ్ల విద్యాభ్యాసం చేస్తూ భరతనాట్యం కూడా నేర్చుకున్నారు. 52వ ఏట సంస్కృతపట్టా కూడా పొందడం జరిగింది తిరుపతి సంస్కృత విద్యాపీటం నుండి తెలుగు హిందీ భాషల్లో 900 పంచపదులు రాశారు. కూతురు హారిక ఉద్యోగరీత్యా అండమాన్‌లో ఉండగా రాసిన ఎగిరే ఏనుగు పుస్తకం తమిళమూలం అయితే ఆంగ్లం నుండి తెలుగులోకి వీరు అనువదించడం జరిగింది. తెలుగు సామెతలు తీసుకురావడం జరిగింది. ఆకాశవాణిలో హిందీ పాఠాలు చెప్పటం ద్వారా అనే అర్థాలు పుస్తకాన్ని కూడా అందరికీ చాలా చిరపరిచితం. స్వర పరిచితం కూడా. ఆకాశవాణిలో విరివిగా కార్యక్రమాలు, వేదికమీద సాహిత్య కార్యక్రమాలు చేస్తుంటారు.

★★★

## 35. డాక్టర్ జి ఎల్ కె దుర్గ

35 సంవత్సరాలుగా బోధనలో చేసి రిటైర్డ్ ప్రిన్సిపాల్‌గా పదవీ విరమణ పొందారు. 20 సంవత్సరాలు మోటివేషనల్ స్పీకర్గా ఎన్నో కుటుంబాలలో వెలుగులు పంచారు. బీకాం టెక్స్ట్ బుక్స్ రాయడమే కాకుండా పర్సనాలిటీ డెవలప్‌మెంట్ బుక్స్ కూడా వీరు అందించారు. అయితే వీరి కృషికి మెచ్చుకోదగ్గ అంశం ఏమిటంటే అందరూ రామాయణాన్ని రాశారు. కానీ ఒక మహిళగా తాను మాత్రం సీత పరంగా రామాయణమంతా సీతా యనమే అంటూ మరొక కొత్త కోణాన్ని తీసుకొస్తూ సీత చాలీసా రాశారు. వివిధ దేశాలలో కూడా వీరు పత్ర సమర్పణలు అందించడం జరిగింది. ముఖ్యంగా అమెరికాలో చాలాసార్లు రీసెర్చ్ పేపర్‌లు అందించారు. యూజీసీ గ్రాంట్స్ ద్వారానే చీనాలో పత్ర సమర్పణ చేసారు. టెస్ట్ కామర్స్ ఫ్యాకల్టీగాను గుర్తింపు పొందారు. యన్.ఎస్.ఎస్. అవార్డు, టీవీ చానల్స్‌లో రీసెర్చ్ పర్సన్‌గా ఎన్నో సార్లు పాల్గొన్నారు. సాఫ్ట్ స్కిల్స్ మీద 100 వీడియోలని వీరు యూట్యూబ్‌లో పొందుపరచడం జరిగింది. ఎన్నో వేదికల మీద వ్యాఖ్యానాలు ఆంగ్లంలోనూ తెలుగులోనూ చేశారు.

★★★

## 36. ముద్దు వెంకటలక్ష్మి

యం.ఏ. తెలుగు, యం.ఏ. ఆంగ్లం చేసి ఎంఈడి పూర్తి చేశారు. సంస్కృత పరీక్షలో కూడా ఉత్తీర్ణత సాధించారు. అధ్యాపకు రాలీగా ఢిల్లీలో పనిచేశారు. వీరు అనువాదకురాలు, రచయిత్రి, వ్యాఖ్యాత్రి, నటి కూడా. ఆకాశవాణీలో పలుమార్లు కవిత గానం చేశారు ఢిల్లీ ఆకాశవాణిలో విదేశీయులకు తెలుగు కార్యక్రమాలుగా కథలు వినిపించడం చేశారు కవన సవ్వడులు కవితా సంపుటితో మొదలెట్టి గౌతమి తరంగిణి వరకు నాలుగు కవితా సంపుటులు తీసుకొచ్చారు. భాగవత కుసుమాలు పేరుతో ప్రసంగాలు వినిపించారు. టోరీ రేడియోలో ఒక ఏడాదిపాటు పద్యపఠనం చేస్తూ వ్యాఖ్యానంతో జనరంజక కార్యక్రమాలు అందించారు. ఆది లీలా ఫౌండేషన్, ఆంధ్ర ఎడ్యుకేషన్ సొసైటీ పాఠశాల ఢిల్లీ వారి నుండి ఉత్తమ ఉపాధ్యాయిని అవార్డుని పొందారు. ఆంధ్రప్రదేశ్ వారి నుండి ఆంధ్ర అసోసియేషన్ నుండి కూడా పురస్కారాలు పొందారు. ప్రస్తుతం బెంగళూరులోని కర్ణాటక తెలుగు రచయితల సమాఖ్య సంయుక్త కార్యదర్శిగా సేవలు andistunnaru.

## కార్యక్రమాల్లోని కొన్ని మధుర స్మృతులు







సీతాస్ ఛారిటబుల్ ట్రస్ట్

అక్షరయాన్ (తెలుగు ఉమెన్ రైటర్స్ ఫౌండేషన్)

అభిజ్ఞ భారత్ ఆర్గనైజేషన్

# మాతృవందనం పురస్కార పత్రం

గత 5 దశాబ్దాలుగా అవిరామంగా సాహితీ కృషి చేస్తూ తమ సృజనాత్మక రచనలతో
తెలుగు భాషను సుసంపన్నం చేస్తూ, తెలుగు జాతిని జాగృతం చేస్తున్న ప్రముఖ రచయిత్రి

శ్రీమతి ........................................................................................ గారికి
అంతర్జాతీయ మాతృదినోత్సవం సందర్భంగా తేదీ: 30-05-2026 నాడు
ఈ మాతృవందనం పురస్కారాన్ని సగౌరవంగా ప్రదానం చేస్తున్నాం.

సీతాస్ ఛారిటబుల్ ట్రస్ట్
రాణి నల్లమోతు

అక్షరయాన్ (తెలుగు ఉమెన్ రైటర్స్ ఫౌండేషన్)
అయినంపూడి శ్రీలక్ష్మి

అభిజ్ఞ భారత్ ఆర్గనైజేషన్
డా. దుంపా శ్రీదేవి

**సభకు రాలేని వారికి వారి గృహాలలోనే మాతృవందన సత్కారం చేస్తున్న అక్షరయాన్ ప్రతినిధులు**






కే.కె. తాయారమ్మ (రామతీర్థం)




పిలక శాంతమ్మ గారు (శ్రీకాకుళం)



లక్ష్మి మ్యూజిక్ టీచర్ (శ్రీకాకుళం)




డా॥ చాగంటి తులసి గారు (విజయనగరం)





వారణాసి సూర్య కుమారి (మచిలీపట్నం)



సింహాద్రివాణి (విజయవాడ)



జె. భాగ్యలక్ష్మి (మదనపల్లె)



భమిడి కమలాదేవి (పశ్చిమ గోదావరి)



కూచిభోట్ల వెంకటలక్ష్మి




పోవుల విజయశ్రీ (గుంటూరు)



పసుమర్తి పద్మబావాణి (కాకినాడ)



ముదిగొండ సీతారామమ్మ



తురగా జయశ్యామల




డా॥ ముక్తేవి భారతి గారు



డా॥ బల్లూరి ఉమాదేవి



చలసాని వసుమతి (విజయవాడ)



100 సంవత్సరాల తెన్నేటి మానిక్యాంబ



తెన్నేటి మానిక్యాంబ గారి కూతురు శోభరావు గారితో వారింట్లో...





పురస్కార గ్రహీతలను స్వాగతిస్తూ...



పురస్కార గ్రహీతల కోసం రిసెప్షన్ టీం ఎదురు చూపులు...



పురస్కార గ్రహీతలు స్వాగతాలు...





మాతృవందనం కార్యక్రమ సంబురాల్లో...



సభకు హాజరైన సాహిత్యాభిమానులు... రచయిత్రులు...

## 1. Dr. SRIDEVI DUMPA (Abhigna Bharath Organisation)



Idistinguished legal professional, humanitarian leader, and womenís rights advocate with over two decades of impactful service. “Holding degrees in B.A., LL.B., LL.M., and a Ph.D. in Law, she has built a remarkable journey rooted in justice, compassion, and social transformation. “As the Founder and Chairperson of Abhigna Bharat Organization, she has empowered women and uplifted communities through legal awareness, health care activities and humanitarian initiatives. “Dr. Sridevi has represented and advised prestigious institutions including Punjab National Bank, Canara Bank, National Housing Bank, and Agility Logistics. “She also served as Standing Counsel Member for Tirumala Tirupati Devasthanam, reflecting her commitment to public service and ethical governance. “Her contributions extend into academia as a Member of the Board of Studies in Law at Andhra Kesari Tanguturi Prakasam University. “Her dedication to human rights and legal literacy has earned her several recognitions, including the Indian Icon Top-50 Award and the Dr. A.P.J. Abdul Kalam Humanitarian Excellence Award. “She was also honored with the Powerful Women Award for her outstanding advocacy and leadership in womenís empowerment. “Her professional philosophy is centered on fairness, equality, and sustainable social impact. “Beyond courtrooms and legal forums, she continues to inspire communities through philanthropy, healthcare advocacy, and public speaking. “She believes education and awareness are the strongest tools for social change and empowerment. “Through her legal expertise and humanitarian vision, she continues to bridge the gap between law and society. “Her mission is to create systems that protect dignity, ensure equality, and empower future generations.

★★★

## 2. అయినంపూడి శ్రీలక్ష్మి (Aksharayan)



తెలుగు సాహిత్యంలో పరిచయం అవసరం లేని పేరు .. వీరు కవయిత్రి, అనువాదకురాలు .రచయిత్రి..వ్యాఖ్యాత్రి ఫిల్మ్ మేకర్...సోషల్ ఆక్టివిస్ట్..

గత 4 దశాబ్దాలుగా సాహితీ సేవ చేస్తున్నారు..19 పుస్తకాలు రాశారు..50 పైగా పుస్తకాలకి ఎడిటర్‌గా ఉన్నారు.మాజీ రాష్ట్ర గవర్నర్ డా. తమిళిసై సౌందర్యరాజన్ గారు 2020లో రాజ్యభవన్‌లో అవిష్కరించిన వీరి కొత్త ప్రేమలేఖలు పుస్తకం విశేష ఆదరణ పొందింది.. కవిత్వమే ఓ గెలాక్సీ వీరి కవితానుభవ దర్శిని.. తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ గారు కూడా మెచ్చుకున్న కవిత తనది..

2 నంది జూరీ అవార్డ్స్. యంగ్ ఫిల్మ్ మేకర్స్ బతుకమ్మ ఫెస్టివల్, గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్ 2025 జ్యూరీలో కూడా పనిచేసారు.

ఉత్తమ సాహిత్య కారిణిగా రాష్ట్ర పురస్కారం, తెలుగు యూనివర్సిటీ కీర్తి,ప్రతిభ పురస్కారాలు.. ప్రైడ్ ఆఫ్ తెలంగాణ.. Hi biz TV పురస్కారం, నాయని కృష్ణ కుమారి పురస్కారం..పరిమళ సోమేశ్వర్, జోత్స్నా కళాపీఠం, ఆరాధన గళకారిని, రంగస్థల పురస్కారాలు, అక్షజ్ఞ ఉగాది పురస్కారం రంజని కుందుర్తి జాతీయ పురస్కారం.. పాకాల యశోదరెడ్డి పురస్కారం..కపిసో జాతీయ పురస్కారం.. ఇలా ఎన్నో అవార్డ్స్ అందుకున్నారు.

జాతీయ సర్వ భాషా కవిసమ్మేళనంలో 5 సార్లు అనువాదకురాలిగా సేవ లందించారు. ఈ మధ్యనే 1100 ఏళ్ళ తర్వాత తెలుగు భాషలోకి తీసుకొచ్చిన పంప భారతం వీరి ఆధ్వర్యంలోనే తెలుగు సాహిత్యాన్ని పరిపూర్ణం చేసింది. అలాంటి విశేష కార్యక్రమాలు వీరు మాత్రమే చెయ్యగలరు. శ్రీలక్ష్మి గారు ఆకాశవాణిలో 35 ఏళ్లుగా పనిచేస్తున్న కళాకారిణి. వారి పలుకులు చెవులొగ్గి వినాలి అనిపించే గళాకారిణి కూడా.

అక్షరయాన్ సంస్థ అధ్యక్షురాలిగా1700మందికి పైగా తెలుగు రచయిత్రులను ఒక్క తాటిపై తెచ్చి జాతీయ రికార్డ్ నెలకొల్పిన వ్యక్తి వీరు. 5 ఏళ్లుగా మాతృవందనం పేరిట 70 ఏళ్ళు పైబడ్డ సాహిత్య బతుకమ్మలని సత్కరించటం .. 4 ఏళ్లుగా 132 మందిని చేసారు. అక్షరయాన్ పేరుతో అచ్చమాంబ, కుప్పంబిక, రంగాజమ్మ, కోడూరి లీలావతి, యువ, బాల బాలిక పురస్కారాలను 5,116

నగదుతో అందించటం ... వంశ పారంపర్య దీప్తులు పేరుతో కళాకారులను సత్కరించటం, స్వర్ణ కంకణం తొడిగి పంప పురస్కారాన్ని అందించటం చేస్తుంది అక్షరయాన్. ప్రచారాలు, ఆర్భాటాలు లేకుండా ఎంతో నిబద్దతతో ఈ కార్యక్రమాలు చేస్తుంటారు. గత 2 ఇయర్స్‌గా సీతాస్ చారిటబుల్ ట్రస్ట్, అభిజ్ఞ భారత్ ఆర్గనైజషన్‌లు వీరితో కలిసి విలువైన సేవలు అందిస్తున్నాయి. ముఖ్యంగా నల్లమోతు రాణి, డా॥ దుంపా శ్రీదేవి, మాతృవందనం కార్యక్రమాన్ని ఒంటిచేత్తో నిర్వహిస్తూ ఉండటం అక్షరయాన్‌కి చేయూతని అందించింది.

మానవీయ వ్యక్తిత్వం .. అక్షరయాన్ సంస్థద్వారా అందిస్తున్న మహిళోన్నత అస్తిత్వం.. సామాజిక విశిష్ట సేవా తత్వం వెరసి ఆమే.. ఆమే ... మన అయినంపూడి శ్రీలక్ష్మి అక్షరం ఆకృతిగా కలం యోధులకి అండగా నిల్చిన అక్షరయాన్ శ్రీలక్ష్మి.

★★★

# Various programs undertaken and organized by AKSHARAYAN - Telugu Women Writers Foundation:

**AKSHARAYAN - Details of work done in Culture field for the last five years:**

**About Aksharayan:**

Aksharayan is a foundation for Telugu Women Writers, founded in the year 2019, by Smt. Inampudi Shreelaxmi, a renowned Telugu poet and writer.

The foundation is first of its kind to be established by the women writers in the history of literary circles. Within no time it reached more than 500 memberships and now the Foundation consists of more than 1500 members in and across the globe.

The main objective of Aksharayan is to provide a facilitative atmosphere for women writers with creative, intellectual and constructive inputs to bring about a progressional growth in the society. The foundation helps to enrich knowledge and experience of members, inviting renowned writers and reformers in foundation's meetings. It also guides and promotes members for getting their literary work printed in standard literary magazines and newspapers. The foundation is functional to create awareness in women about their rights, their expression and other important issues.

**The incredible journey of Aksharayan:**

**2019:**

Established in the year 2019, Aksharayan-Telugu Women Writers Foundation has organized its first convention with 40 members in Moinabad.

08-08-2019 - Aksharayan took part in the programme 'Face to Face', an open discussion on the famous book 'Selfie Of Success' written by the IAS officer, Sri Burra Venkatesham. On the same day, as Aksharayan felt responsible to pay tributes to the renowned writer Smt. K.B. Lakshmi, on her sudden demise, arranged a condolence meeting and paid tributes.

17-10-2019 Aksharayan convened a meeting in Telangana State Police Women Wing. Bharosa, a safety wing for women and girls organized the awareness programme.

Addl. CP Smt. Swathi Lakra, ACP Smt. Dara Kavitha, DGP Sri Ramana explained the work done by SHETEAMS, on protecting women from atrocities.

30-10-2019, Aksharayan arranged a grand 'Kavi Sammelanam' of Bathukamma with 316 poets, a largest number of women poets is titled 'Poola

Singidi' was published. On the same day, in the evening 100 members of Aksharayan took part in the Bathukamma event organised in Raj Bhavan. Aksharayan writers participated in week long TV programs in Vanitha TV on Bathukamma.

Aksharayan arranged a book launch ceremony of book titled, 'HitaiShe' under the aegis of DCP Smt. Sumathi.

On 21-12-19, Aksharayan conducted a symposium on the significance of seed in the field of agriculture in collaboration with the Telangana Government's Seed Development Department. 300 women writers attended the symposium.

The Aksharayan women writers utilized this symposium and produced thoughtful writings on the significance of 'seed', and books "Beeja Swaralu", "Vittanam Cheppina Kathalu" have been published afterwards.

26-12-2019 - Aksharayan opened a Stall for their writings in Book Exhibition at NTR stadium and conducted a group discussion on the dais of Nomula Satyanarayana.

Another milestone in the history of 'Aksharayan' was launching of its website. The website was launched by Smt. Kalvakuntla Kavitha.

Aksharayan conducted International Mother Language day on 21st February 2021, in the presence of Former Governor Sri Ch. Vidyasagar Rao, Dr Ramanachary and Sri J.D. Lakshminarayana. In the same program 15 books were released written by Aksharayan writers.

**2020:**

Through Zoom meetings Poetry Recitations were conducted. 700 + Videos are uploaded to You Tube.

**2021:**

21-22, Jul 2021 - Aksharayan conducted a two day literary programme on the occasion of the birthday of Telangana eminent poet, Sri Dasharadhi.

26Jul-01Aug, 2021 - A week- long literary programme, 'Sahithee Sapthaham' on the multi- faceted writer Late Sri C. Narayanreddy, on the occasion of his birthday, is organized.

Keeping in view of the significance and the greatness of our Mother tongue 'Telugu', to improve the zeal and skills of Children 'Aksharayan Children's Wing' was launched. This Wing was launched by Smt. Swathi Lakra,

IG. Aksharayan encouraged the Children to write a chain novel, named 'Mayalokam'.

Aksharayan took up a unique programme named 'Maathru Vandanam' in which senior poets of Telangana and Andhra Pradesh have been selected and felicitated in a grand manner.

Aksharayan is to gift up to record the recitation of Patriotic Poetry of 75 poets in the form of videos uploaded in view of the completion of 75 years of Independence of our country.

24-09-2021,– "Sataka Shodasi" inaugurated by Sri Niranjana Reddy, Minister, Agriculture, 17-10-2021 – "Anubandhaala Poodota" is a Mini Poetic Verses book was inaugurated. Both are an unique innovative creation by Sri Burra Venkatesam, IAS, written by Aksharayan writers.

**2022:**

21-02-2022 – International Mother Tongue Day. Pampakavi Puraskram is awarded to Sri K. Srinivas, Senior Editor, Andhra Jyothi. 14 books are inaugurated on that day.

26-11-2022 – "Salam Sainika" a book of Param Vir Chakra awardees is inaugurated.

**2023:**

21-02-2023 - International Mother Tongue Day. Pampakavi Puraskram is awarded to Sri Suddala Ashok Teja, renowned Writer, Poet, Lyricist.

05-03-2023 – Kavisammelanam is organized on International Women's Day 28-03-2023 – Felicitation to Academy Award winner Sri Chandrabose

11-05-2023 – Matruvandanam-2 – "Shashtipoorti Kalaalaku Vandanam" 28-08-2023 – 'Akshara Yatra' to Indur Bharati, Basara, Nizamabad

23-09-2023 – Aksharayan Awards conducted at Potti Sreeramulu Telugu University

15-10-2023 – Batukamma Samburalu at Raj Bhavan

18-10-2023 – Batukamma Samburalu at Rashtrapati Nilayam, Bollarum

**2004:**

29-01-2024 – A collection of biographies of 50 Women Industrialists written by 50 Aksharayan women writers – Program Meet My Book 'Udyamika' was organized by WEHUB.

21-02-2024 - International Mother Tongue Day. Pampakavi Puraskram is awarded to Sri Andesri, Prominent Poet, Lyricist.

05-03-2024 – ‘Kavi Sammelanam’ at Ravindra Bharathi at International Womens Day

10-03-2024 – More than 300 Aksharayan Poets conducted and participated in Poetry Recitation on eve of International Womens Day, at Rashatrapati Nilayam, Bollarum.

18-04-2024 – Preview of ‘Sarapanjaram’ Movie on Jogini System, is organized exclusively for Aksharayan Poetes.

02-06-2024 – Ahmadiyya Muslim Community Ladies Wing Chapter has organized an awareness program, and Aksharayan team was participated in it.

06-10-2024 – “Okkesi Puvvesi Chandamama” Book Inagurated.

26-10-2024 – Aksharayan Team participated AI work shop, organized at Ravindra Bharathi, by DLC, Telangana.

11-11-2024 – Aksharayan team had a get together with Param Vir Chakra awardee Sri Yogindra Sing Yadav.

**2025:**

10-01-2025 - Get together meeting with Minister of Culture, Telangana

12-01-2025 - Aksharayan Writers have attended the Book Inauguration of ‘UNIKA’ written by Dr. Ch. Vidyasagar Rao, former Governor of Maharashtra.

01-03-2025 Varasathva Deeptulu - Puraskaralu presented to the children of yester year’s women writers.

01,02-03-2025 - International Women’s Day Celebrations - 84 Paper Presentations on the Women Writers of yester years, by contemporary writers, organized at Ravindra Bharathi, Hyderabad.

02-03-2025 - Aksharayan Literary Awards - Tarigonda Vengamaba, Bandaru Achamamaba, Kuppambika, Rangajamma, Kodoori Leelavathi, Kodoori Padmaja, Balika, Balura, Yuva puraskarams presented to eminent personalities.

02-03-2025 - “My name is Sitalu” a Telugu Drama was staged by Lalitha Kalavahini, Delhi.

02-03-2025 - Aksharayan Literary Puraskarams conferred to 5 eminent male writers.

31-03-2025 - Ugadi Kavi Sammelanam was organized at Ravindra Bharati, Hyderabad.

25-05-2025 – 'Matruvandanam' - honoring the Women Poetess'/Writers of yester years was conducted at Ravindra Bharati, Hyderabad.

07-07-2025 - 'Mahalakshmi' - Anthology of Poetry on the Scheme 'Mahalakshmi Pathakam' Free bus to Women in Telangana, written by Aksharayan Members was published by Ministry of Public Transport, Telangana and inaugurated at Prajabhavan, Hyderabad.

Dec 2025:'Abhijna' - Reflections from a Women's Heart – a poetry book was published jointly by Aksharayan-TWWF and Abhigna Bharath Organization.

**2026:**

13-02-2026 - Intenational Mather Tongue Day Celebrations conducted at BPR Vithal Auditorium, CESS, Somjiguda, Hyderabad.

07-03-2026 - Intenational Womens Day 2026 Celebrations organized at City Convention, Nirmal, Nirmal Dist, Telanagana, by Aksharayan TWWF, Nirmal Division.

22-03-2026 - Book Inaguration of K. Praveena Reddy, at State Art Gallery, Kavuri Hills, Hyderabad, by Aksharayan TWWF.

30-05-2026 – Matruvanadanam – 2026 honoring the Women Poetess'/Writers of yester years – Program at Telangana Media Academy Auditorium, Nampally, Hyderabad.

★ ★ ★



అయినంపూడి శ్రీలక్ష్మి



డా॥ దుంపా శ్రీదేవి



**అక్షరయాన్ తెలుగు విమెన్ రైటర్స్ ఫౌండేషన్,**
**అభిజ్ఞ భారత్ ఆర్గనైజేషన్** సంయుక్త నిర్వహణలో

ప్లాట్ నెం. 1002, రాయల్ పెవిలియన్, ఆర్.బి.ఐ. క్వార్టర్స్ ప్రక్కన, అమీర్‌పేట్, హైదరాబాద్ - 500016, తెలంగాణ సెల్ : 9989928562, 9550183143

aksharayan.org aksharayantwwf aksharayan@twwf @aksharayan aksharayan.org